www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 ఆదివారం

# వెలుతురు

రంగారెడ్డి। 14, ఏప్రిల్ 2024 తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 325, పేజీలు: 12, వెల: రూ.5/-


## తెలంగాణ బహుజన సంక్షేమ సంఘం అంకురార్పణ

**తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పొనగంటి విజయ్ గౌడ్**



హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 13: తెలంగాణ బహుజన సంక్షేమ సంఘం నేడు అంకురార్పణ తెలంగాణ బహుజన సంక్షేమ సంఘం(టీబిఎస్ఎస్) ఆధ్వర్యంలో తెలంగాణ వెనుకబడిన విద్యార్థి యువతి యువకులు సారథ్యంలో సాగే తెలంగాణ బహుజన సంక్షేమ సంఘం డాక్టర్ భీమ్ రామ్ అంబేద్కర్ జన్మదినోత్సవం సందర్భంగా పురుడోసుకొని బహుజన రాజ్యాధికార సాధన కోసం తెలంగాణ బహుజన సంక్షేమ సంఘం ఉద్యమ కార్య దీక్షను ప్రకటించబోతుందని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పొనగంటి విజయ్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అయితే మోడీ.. తప్పితే ఈడీ



**పదేళ్లలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టారు**

**పెట్రో, డీజిల్ ధరలు పెంచారు**

**పార్టీలో చేరకుంటే కేసులతో బెదరింపులు**

**ప్రజాస్వామ్యాన్ని పాతరేసిన బిజెపి**

**తొలిసారి ఘాటు విమర్శలకు దిగిన కెసిఆర్**

చేవెళ్ల,ఏప్రిల్13(వెలుతురు): కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిప్పులు చెరిగారు. ఈ పదేండ్లలో ప్రజల్లో భావోద్వేగాలు పెంచడం తప్ప ఒక్క మంచి పని కూడా చేయలేదన్నారు. అయితే మోడీ.. తప్పితే ఈడీ.. ఇదేనా బీజేపీ రాజకీయం..? అని కేసీఆర్ నిలదీశారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఈ దేశంలో బీజేపీ పదేండ్ల నుంచి అధికారంలో ఉంది. భావోద్వేగాలు పెండచం తప్ప, మతపిచ్చి లేపడం తప్ప, ఏదన్న మంచి పని జరిగిందా..? పెట్రోల్ ధర ఏంది.. డిజీల్ ధర ఏంది..? దేశంలో ఏం జరుగుతంది. మా పార్టీలో జాయిన్ అవుతావా లేదా జైలుకు పోతావా..? అయితే మోడీ.. తప్పిడే ఈడీ.. ఇదేనా బీజేపీ రాజకీయం..? ఇదేనా దేశాన్ని ముందకు తీసుకుపోయే పద్ధతి..? ఇదేనా ప్రజాస్వామ్యాన్ని ఎక్కడికక్కడ పాతరేసే పద్ధతి..? అంటూ కేసీఆర్ బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీశారు. గుడ్డిగా ఓటు వేయొద్దు. చాలా ఇబ్బందులు వస్తాయని ఆయన ప్రజలను హెచ్చరించారు. బీజేపీ చరిత్ర మీరు చూడలేదా..? ఒక్క మాట ఆలోచించాలి. ఈ బీజేపీ ప్రభుత్వం గత పదేండ్లలో దేశ వ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు మంజూరు చేసింది. మెడికల్ కాలేజీలు తెలంగాణకు మంజూరు చేయాలని నేను 100 ఉత్తరాలు రాశాను. ఒక్క కాలేజీ ఇవ్వలేదు. అలాంటి బీజేపీకి ఒక్క ఓటు ఎందుకు వేయాలి. కేంద్రంలో ఉన్న చట్టం ప్రకారం ఒక రాష్ట్రంలో ఎన్ని జిల్లాలు ఉంటే అన్ని జిల్లాలకు ఒకటి చొప్పున నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేయాలి. అలా మనకు 23 కొత్త నవోదయ పాఠశాలలు రావాలి. మిగతా.. 2లో

## దళితబంధు ఇవ్వకుంటే సచివాలయం ముందు ధర్నా

**లబ్దిదారులతో కలసి తానే ఆందోళనకు దిగుతా**

**ఇచ్చిన హామీలపై ప్రజలు కాంగ్రెస్‌ను నిలదీయాలి**

**మళ్లీ కాంగ్రెస్‌కు ఓటేస్తే ..మోసం చేస్తారు జాగ్రత్త**

**ప్రజల పక్షాన పోరాడాలంటే బిఆర్ఎస్ గెలవాలి**

**చేవెళ్ల ఎన్నికల ప్రచారంలో కెసిఆర్ పిలుపు**

చేవెళ్ల,ఏప్రిల్13(వెలుతురు): మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. తాము ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన దళిత బంధును ఇవ్వకుంటే లబ్ధిదారులను తీసుకొచ్చి, సెక్రటేరియట్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర దీక్ష చేపడతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేసీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి ఆ మిగతా.. 2లో




# నేడు బిజెపి మేనిఫెస్టో విడుదల

**కాంగ్రెస్ హామీలకు ధీటుగా రూపకల్పన**

**సంకల్ప పత్ర్ పేరుతో రూపొందించిన రాజ్‌నాథ్**

**మోడీ,అమిత్‌షాల సమక్షంలో విడుదలకు సిద్ధం**

న్యూఢిల్లీ,ఏప్రిల్13(వెలుతురు): సంకల్ప పత్ర్ పేరుతో భారతీయ జనతా పార్టీ లోక్ సభ ఎన్నికల కోసం మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేయనుంది. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ ఆధ్వర్యంలో మేనిఫెస్టోను సిద్ధం చేశారు. ప్రజల అభిప్రాయాలు సేకరించిన తర్వాత మేనిఫెస్టో తయారు చేసింది ఆ కమిటీ. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తదితరులు ఈ సంకల్ప పత్రాన్ని ఆవిష్కరించనున్నారు. మోడీ గ్యారెంటీ, వికసిత భారత్ థీమ్‌తో మేనిఫెస్టోను రూపొందించినట్లు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. అభివృద్ధి, దేశ శ్రేయస్సు, యువత, మహిళలు, పేదలు, రైతులే ప్రధాన అజెండాగా దీన్ని తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. సంకల్ప పత్రం కోసం దాదాపు 15 లక్షల సూచనలు రాగా.. ఇందులో 4 లక్షలకు పైగా అభిప్రాయాలను ప్రజలు నమో యాప్ ద్వారా తెలియజేశారు. మేనిఫెస్టో కోసం 15 లక్షల సూచనలు బీజేపీకి వచ్చాయి. వాటిలో 4 లక్షల సూచనలు నమో యాప్ ద్వారా, 11 లక్షల సలహాలు వీడియోల రూపంలో వచ్చాయి. 27 మందితో కూడిన బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా మిగతా.. 2లో

# బిఆర్ఎస్‌కు ఓటేస్తే మూసీలో వేసినట్లే..

**ప్రచారంలో కిషన్ రెడ్డి విమర్శలు**

హైదరాబాద్,ఏప్రిల్13(వెలుతురు): బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే, అది మూసీ నదిలో



వేసినట్టేనని కేంద్రమంత్రి, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ అవినీతికి కేంద్రంగా మారడంతో ప్రజలు తిప్పికొట్టారని అన్నారు. కుటుంబ పాలనకు బిజెపి వ్యతిరేకమని అన్నారు.

శనివారం గుడిమల్కాపూర్ నుంచి మెహిదీపట్నం, పద్మనాభనగర్‌లో బైక్‌ర్యాలీ రోడ్‌షోను నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మూడోసారి నరేంద్రమోదీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. దేశ ప్రజల కోసం అహర్నిషలు కష్టపడుతున్న మహోన్నతమైన వ్యక్తి నరేంద్రమోదీ అని ఆయన కొనియాడారు. నాంపల్లి నియోజకవర్గంలో ఓట్లు చీలకుండా మనమంతా ఐక్యంగా ఉండి బీజేపీని గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.


ఆయన వెంట బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్, జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి అన్నపురం రమేశ్‌కుమార్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రాహుల్ చంద్ర, డివిజన్ అధ్యక్షులు ముఖేశ్, జనార్ధన్‌రావు, విజయ్, బీజేపీ నాయకులు దేవర శ్రీనివాస్, దేవర తదితరులు ఉన్నారు.

## ప్రణాళికా బద్దంగా తాగునీటి సరఫరా

**ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు**

**ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా**

హైదరాబాద్,ఏప్రిల్13(వెలుతురు): తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికా బద్దంగా చర్యలు తీసుకుంటున్నట్లు పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా తెలిపారు.శనివారం వికారాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా తాండూరు సమీపంలోని కాగ్నా నది నుండి త్రాగు నీరు అందించే పంప్ హౌస్‌ను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, మిషన్ భగీరథ ఉన్నతాధికారులతో కలిసి ప్రిన్సిపల్ సెక్రటరీ పరిశీలించారు.



ఈ సందర్భంగా పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరా అంశం అత్యంత కీలకమైనదని, మిగతా.. 2లో

## ఉగ్రవాదులకు వారి భాషలోనే సమాధానం

**ఇందులో ఎలాంటి నియమాలకు తావు లేదు**

**పొరుగుదేశాలతో దౌత్య సంబంధాలు మెరుగుకు కృషి**

**విదేశాంగ మంత్రి జై శంకర్ స్పష్టీకరణ**



పుణె,ఏప్రిల్13(వెలుతురు): గత పదేళ్లలో దేశ విదేశాంగ విధానంలో గణనీయమైన మార్పు వచ్చిందని, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు ఈ మార్పేసరైన విధానమని కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. ముష్కరులకు ఎలాంటి నియమాలు ఉండనప్పుడు, దాడులకు ప్రతి స్పందన కూడా అలాగే ఉంటుందన్నారు. మహారాష్ట్ర లోని పుణెలో జరిగిన ఓ కార్యక్రమంలో జైశంకర్ పాల్గొన్నారు.

ఉగ్రవాద ముప్పు, దేశ దౌత్య సంబంధాల వంటి అంశాలపై యువత అడిగిన ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు. ఏయే దేశాలతో సంబంధాలు కొనసాగించడం కష్టంగా ఉందని అడగ్గా, పొరుగున ఉన్న పాకిస్థాన్ అని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించేది లేదని దాయాదిని ఉద్దేశిస్తూ మరోసారి తేల్చి చెప్పారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని తమ ప్రయోజనాలకు ఉపయోగిస్తోందని మనం మొదట్నుంచీ స్పష్టంగా ఉంటే మిగతా.. 2లో



GeneralNEWS

# ప్రణాళికా బద్ధంగా తాగునీటి సరఫరా

మొదటిపేజీ తరువాయి..

దీనిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్య తనిస్తూ అనునిత్యం అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తితే వెంటనే యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలతో అధికారులు పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. చేతి పంపులు, బోరు మోటార్లు, పైప్ లైన్ల మరమ్మతులు వంటివి సకాలంలో చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించడం జరుగుతుందని ఆయన అన్నారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో పశువుల కోసం నీటి తొట్టిలను ఏర్పాటు చేసేందుకు పశు సంవర్ధక శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. కాగ్న నది ఇంటెక్ వెల్ నుండి కొడంగల్, యాలాల మండలంలోని గ్రామాలకు మంచి నీరు 2.5 ఎంఎల్డి సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. నీటి స్వచ్ఛతను తెలుసుకోవడానికి వీలుగా ప్రతి గ్రామ పంచాయతీకి క్లోరోస్కోప్ కిట్లను పంపిణీ చేసినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 కోట్ల నిధులతో 19,605 చేతిపంపులు, 14708 సింగల్ ఫేస్, 5 హెచ్పి పంపుసెట్లు, 605 మంచినీటి బావులు, 662 కిలోమీటర్ల ఇంట్రా పైప్ లైన్ మరమ్మతులు స్పెషల్ డ్రైవ్ కింద చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు.

ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లాకు 3.54 కోట్ల నిధులను మంజూరు చేయగా ఈ నిధులతో 1044 పంపు సెట్లు 495 చేతిపంపులకు మరమ్మత్తులు చేయించామని పేర్కొన్నారు.

# ధాన్యం సేకరణలో శ్రద్ధలేని సిఎం రేవంత్

## తెలంగాణలో రూ. 1450 కోట్ల వడ్ల కుంభకోణం

## బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్13(వెలుతురు): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన సేకరణ మీద ఉన్నంత ధ్యాస.. ధాన్యం సేకరణ మీద లేదు అని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విమర్శించారు. రూ. 1450 కోట్ల వడ్ల కుంభకోణం జరిగిందని ఆయన ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఐఎన్‌సీ అంటే ఇండియన్ నేషనల్ కరప్షన్ పార్టీ అని జీవన్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డిది స్కీమ్‌ల పాలన కాదు అని స్కామ్‌ల పాలన అని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ 7,429 కొనుగోలు కేంద్రాలు పెడితే.. ఇప్పుడు రేవంత్ రెడ్డి 5 వేల దాకా మాత్రమే పెట్టారు. దీంతో రైతులు ఆగమై పోతున్నారు. ధన సేకరణ మీద పెట్టిన దృష్టి ధాన్యం సేకరణ మీద కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టడం లేదు. కాంగ్రెస్ అంటేనే కరప్షన్ పార్టీ. ఫాదర్ ఆఫ్ ద కరప్షన్ పార్టీ ఏదంటే అది కాంగ్రెస్ పార్టీనే అని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి 420 స్కీములు డిసెంబర్ 9 కే ఇస్తామని చెప్పి డైవర్ట్ చేస్తున్నాడు. ఇప్పుడు ఇంకో 25 పథకాలు ఇస్తామని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ పథకాలు మరిచిపోయేలా రేవంత్ చేష్టలు ఉన్నాయి. రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి పేరిట ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో 1450 కోట్ల వడ్ల కుంభకోణం జరిగింది. 35 లక్షల మెట్రిక్ టన్నులు అమ్ముకున్నారు. రూ. 2183 మద్దతు ధర ఉంటే రూ. 1900 కే అమ్మారు. ఎమ్మెస్పీ కంటే తక్కువ ధరకు అమ్మారు. ఈ గ్లోబల్ టెండర్లు ఆంధ్రవాళ్లకు వచ్చినయి. ఈ గ్లోబల్ టెండర్లలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల వాటా ఎంతో చెప్పాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ వడ్ల స్కామ్ మీద సీబీఐ, ఈడీ



సుమోటోగా కేసు నమోదు చేసి ఎంక్వయిరీ వేయాలన్నారు జీవన్ రెడ్డి. దీని మీద మేం కూడా సీబీఐ ,ఈడీకి లెటర్ రాస్తామన్నారు. బీజేపీ కూడా దీని మీద నోరు మెదపడం లేదు బీజేపీ వాళ్ళ వాటా కూడా ఎంతో చెప్పాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రతి ఊరిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వడ్లు కొన్నాం. కానీ రేవంత్ రెడ్డి రౌడీయిజం చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో, దేశంలో అప్రకటిత ఎమ్జ్జగ÷న్సీ కొనసాగుతోంది. హస్తం అంటే అవినీతి నేస్తం అని జీవన్ రెడ్డి మండిపడ్డారు. చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విరుచుకుపడ్డారు. రంజిత్ రెడ్డి చప్రాసీ ఉద్యోగానికి కూడా పనికిరాడు అని తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ భవన్‌లో జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రంజిత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ ఏం తక్కువ చేసింది. కోళ్లు, గుడ్లు అమ్ముకునే రంజిత్ రెడ్డిని తీసుకొచ్చి ఎంపీని చేశారు కేసీఆర్. ఆయన జీవితంలో చప్రాసీ కూడా కాలేడు. ఆ ఉద్యోగానికి కూడా పనికిరాడు. నువ్వే నా గురువు, నువ్వే నా ఫాదర్ అని రోజు కేసీఆర్‌కు చెప్పేవాడు. నా కన్న తండ్రి కంటే కేసీఆరే గొప్ప అని చెప్పాడు. అక్రమాస్తులను కాపాడుకునేందుకే రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు. విశ్వాస ఘాతకుడు రంజిత్ రెడ్డి. ఈయన డాక్టర్ రంజిత్ రెడ్డి కాదు.. కోళ్లకు సూదులిచ్చే డాక్టర్ రంజిత్ రెడ్డి. కోళ్ల దాణా అమ్మి.. 300 ఎకరాల భూములు గుంజుకున్నాడు. చాలా మందిని మోసం చేసిండు.. ఆ జాబితా కూడా త్వరలోనే బయటపెడుతాను. చేవేళ్ల ఆయన ఊరు కాదు. కరీంనగర్‌లో పుట్టిండు.. వరంగల్‌లో బతికిండు. హైదరాబాద్‌లో కోళ్ల దుకాణం పెట్టాడు. ఆయనకున్న ఆస్తులను అఫిడవిట్‌లో పొందుపరచలేదు. కేసులు పెడుతారని భయపడి కాంగ్రెస్‌లోకి వెళ్లారు. ఇవాళ ఎలాగైతే కేసీఆర్‌ను మోసం చేసిండో.. రేపు రేవంత్‌ను కూడా అలాగే మోసం చేస్తాడు అని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు.

# ఇజ్రాయెల్‌పై లెబనాన్ దాడి..

## గగనతలంలో డ్రోన్లు, రాకెట్ల ధ్వంసం

## ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పెరుగుతోన్న ఉద్రిక్తత

## ఇజ్రాయిల్ నౌకను సీజ్ చేసిన ఇరాన్‌మధ్యప్రాచ్యంలో గందరగోళ పరిస్థితులు

## ఇజ్రాయిల్ కి చెందిన కంటైనర్ షిప్‌న స్వాధీనం

## ఇజ్రాయిల్ నౌకలో 17 మంది భారతీయ సిబ్బంది

## ముందస్తు విడుదల కోసం ప్రయత్నిస్తున్న భారత్

లెబనీస్,ఏప్రిల్13(వెలుతురు): ఓ వైపు హమాస్ తో పోరాడుతున్న ఇజ్రాయెల్ ఇప్పుడు ఇరాన్ తో కూడా పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. రోజు రోజుకీ ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తత పెరుగుతోంది. దీంతో వ్యవహారం యుద్ధం దాకా చేరింది. ఇరాన్ త్వరలో ఇజ్రాయెల్ పై దాడి చేసే అవకాశం ఉందని అమెరికా ఇప్పటికే హెచ్చరించింది. కాగా, ఇజ్రాయెల్ పై లెబనాన్ దాడి చేసిందనే వెలువడ్డాయి. లెబనాన్ నుంచి ఉత్తర ఇజ్రాయెల్ వైపు డజన్ల కొద్దీ రాకెట్లు ప్రయోగించబడ్డాయి. ఇందుకు సంబంధించిన వీడియో కూడా బయటకు వచ్చింది. అయితే ఇజ్రాయెల్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ఈ రాకెట్లను గగనతలంలో ధ్వంసం చేసింది. దాడి గురించి ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ( మాట్లాడుతూ.. రాకెట్ దాడికి కొద్దిసేపటి ముందు ఉత్తర ఇజ్రాయెల్‌లో హెచ్చరిక సైరన్‌లు మ్రోగించినట్లు పేర్కొన్నారు. ఆ తర్వాతే ఈ దాడి జరిగింది. లెబనీస్ భూభాగం నుంచి వస్తున్న సుమారు 40 లాంచీలను గుర్తించామని వాటిలో చాలా వరకు అడ్డుకున్నామని IDF తెలిపింది. కొన్ని రాకెట్లు బహిరంగ ప్రదేశాల్లో పడిపోయాయి. ఇప్పటి వరకు ఎటువంటి ప్రాణనష్టం లేదా గాయపడినట్లు నివేదికలు అందలేదని వెల్లడించింది. ఇంతకుముందు కూడా లెబనాన్ నుంచి ఇజ్రాయెల్ భూభాగంలోకి ప్రవేశించిన రెండు హిజ్బుల్లా పేలుడు UAV IDF వైమానిక రక్షణ శ్రేణి విజయవంతంగా అడ్డగించిందని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ తెలిపింది. ఇంటర్‌సెప్టర్ నుంచి ష్రాప్నెల్ పడిపోయే ప్రమాదం కారణంగా రామోట్ నఫ్తాలీలో సైరన్లు మోగించారు.లెబనీస్ భూభాగం నుంచి రామోట్ నఫ్తాలీ వైపు రాకెట్ దాడులు జరిగినట్లు ముందుగా గుర్తించామని ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు. ముప్పును తొలగించడానికి IDF దక్షిణ లెబనాన్‌లోని అనేక ప్రదేశాలపై దాడి చేసింది. క్షిపణులు మాత్రమే కాకుండా, లెబనాన్ నుంచి ఇజ్రాయెల్ గగనతలంలోకి ప్రవేశించిన రెండు డ్రోన్‌లను కూడా %×ణఖీ% నిలిపివేసిందని ఆయన పేర్కొన్నారు. రెండు




డ్రోన్‌లు హిజ్బుల్లాకు చెందిన పేలుడు డ్రోన్‌లని IDF తెలిపింది. మరోవైపు, లెబనాన్‌లో రాకెట్ దాడుల తర్వాత అమెరికా మరింత అప్రమత్తమైంది. ఇరాన్ దాడి భయంతో మధ్యప్రాచ్యంలో అమెరికా అదనపు బలగాలను పంపుతున్నట్లు అమెరికా అధికారి ఒకరు తెలిపారు. అయితే అమెరికాకు గల్ఫ్ దేశాలు కొత్త సమస్యను సృష్టించాయి. ఇరాన్‌పై దాడి చేసేందుకు తమ భూభాగంలోని సైనిక స్థావరాలను ఏర్పాటు చేసుకోవడానికి అనుమతినివ్వమని కువైట్, ఖతార్‌లు అమెరికాకు స్పష్టం చేశాయి. గల్ఫ్ దేశంలో అమెరికాకు భారీ సైనిక స్థావరం ఉంది. ఇక్కడ సుమారు 40 వేల మంది సైనికులు మోహరించినట్లు తెలుస్తోంది.

అయితే, ఈ కార్గో నౌకలో ఉన్న మొత్తం 25 మంది సిబ్బందిలో 17 మంది భారతీయులు ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో భారతీయులు ఉన్నారని మాకు తెలుసు. మేము ఇరాన్‌తో భారత్ దౌత్యమార్గాల ద్వారా టచ్‌లో ఉందని భారతీయ పౌరుల భద్రత, సంక్షేమం, ముందస్తు విడుదల కోసం ప్రయత్నిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఓడ కంపెనీ ఇటాలియన్-స్విస్ గ్రూప్ ఎంఎస్‌సీ దీనిపై స్పందించింది. అందులో 25 మంది సిబ్బంది ఉన్నట్లు తెలిపింది. వారి శ్రేయస్సు కోసం ఓడను సురక్షితంగా తిరిగి వచ్చేలా చూసుకుంటున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పరిణామాలపై ఇజ్రాయిల్ మండిపడుతోంది. ఇరాన్ ప్రపంచంలోనే అతిపెద్ద టెర్రర్ స్పాన్సర్ అని, దాని నెట్వర్క్ కేవలం ఇజ్రాయిల్, గాజా, లెబనాన్, సిరియా ప్రజలను బెదిరించదని ఇజ్రాయిల్ చెప్పింది. ఇరాన్ పాలకులు ఉక్రెయిన్, వెలుపల యుద్ధాలకు ఆజ్యం పోస్తుందని, ఇరాన్ దురాక్రమణ నుంచి రక్షించుకోవడానికి మేము సంసిద్ధతతో ఉన్నామని ప్రకటించింది. పరిస్థితిని తీవ్రతరం చేయడానికి ఇరాన్ ఇలాంటి మార్గాలను ఎంచుకుందని, దీని పర్యవసానాలు భరించాల్సి ఉంటుందని ఇజ్రాయిల్ సైనిక ప్రతినిధి డేనియల్ హగారి అన్నారు.

# మోడీ లేకుంటే "రామమందిరం" నిర్మితమయ్యేదే కాదు

## ఎంఎన్ఎస్ అధ్యక్షుడు రాజ్ ఠాక్రే

మహారాష్ట్ర,ఏప్రిల్13(వెలుతురు): ప్రధాని నరేంద్రమోడీ లేకుంటే సుప్రీంకోర్టు ఆదేశించినా కూడా అయోధ్యంలో రామమందిర నిర్మాణం జరగకపోయేదని మహారాష్ట్ర నవనిర్మాణ సేన(ఎంఎన్ఎస్) అధ్యక్షుడు రాజ్ ఠాక్రే శనివారం అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రధాని మోడీకి, బీజేపీకి బేషరతుగా మద్దతు తెలుపుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఎన్నికల సమన్వయం కోసం మహాయుతి కూటమి(శివసేన-బీజేపీ-ఎన్సీపీ)తో సంప్రదింపులు జరిపే నాయకుల జాబితాను ఎంఎన్ఎస్ సిద్ధం చేస్తుందని ఆయన చెప్పారు. ఎంఎన్ఎస్ నాయకులు కూటమి మద్దతు ఉన్న అభ్యర్థుల కోసం ప్రచారంలో పాల్గొంటారని, వారి తరుపున ప్రచారం చేస్తారని ఆయన చెప్పారు.48 మంది ఎంపీలు ఉన్న మహారాష్ట్రలో ఏప్రిల్ 19 నుంచి మే 20 మధ్య ఐదు దశల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. నరేంద్రమోడీ లేకుంటే సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత కూడా రామమందిరం నిర్మించబడేది కాదని, ఇది పెండింగ్ సమస్యగా మిగిలిపోయేదని థాకరే అన్నారు. 1992లో బాబ్రీ మసీదు కూల్చివేసిన తర్వాత రామమందిర నిర్మాణం పెండింగ్‌లో ఉందని ఠాక్రే చెప్పుకొచ్చారు. "కొన్ని విషయాలను ప్రశంసించాల్సిన అవసరం ఉంది. ఒకవైపు అసమర్థ నాయకత్వం, మరోవైపు బలమైన నాయకత్వం ఉంది. కాబట్టి మేము నరేంద్రమోడీకి మద్దతు ఇవ్వాలని భావించాము" అని రాజ్ ఠాక్రే అన్నారు. బీజేపీకి మద్దతు ఇవ్వడంపై ఉద్ధవ్ ఠాక్రే శివసేన విమర్శించడంపై రాజ్ ఠాక్రే స్పందిస్తూ.. వారికి కామెర్లు ఉన్నాయని అన్నారు. మహారాష్ట్రలో తమకు కొన్ని డిమాండ్లు ఉన్నాయని, మరాఠీకి శాస్త్రీయ భాషా హోదా కల్పించడంతో పాటు రాష్ట్రంలో కోటల్ని పునరుద్ధరించాలని కోరారు. ప్రధాని మోడీ గుజరాత్ నుంచి వచ్చినందుకు ఆయనకు ఆ రాష్ట్రం అంటే ఇష్టమని, అదే విధంగా ఇతర రాష్ట్రాలపై కూడా దృష్టిసారించాలని రాజ్ ఠాక్రే కోరారు.

# ఇండియా కూటమితో బిజెపిలో భయం

## నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూక్ అబ్దుల్లా

శ్రీనగర్,ఏప్రిల్13(వెలుతురు): 'ఇండియా' కూటమిని, కూటమి అభ్యర్థులను చూసి బీజేపీ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూక్ అబ్దుల్లా అన్నారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని ప్రధానమంత్రి ఇప్పుడెందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఇండియా కూటమి ఇక్కడి 6 సీట్లూ గెలుచుకుంటుంది. కుటుంబపాలన ఏముంది? మేము ఎన్నికల్లో పోటీ చేసి గెలిచాం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్టీలో వారసత్వపాలన లేదా? నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీల్లోనే ఉన్నాయా? ఒక పారిశ్రామికవేత్త తన పిల్లలను పారిశ్రామికవేత్తలను చేయాలనుకుంటాడు. వాళ్లేమైనా ఓట్లు తీసుకుంటారా? కానీ మేము ఓట్లు అడుగుతాం. ప్రజల ముందుకు వెళ్తాం. వారికోసం పని చేస్తాం. నచ్చకపోతే ప్రజలే మమ్మల్ని తిరస్కరిస్తారు' అని ఫరూక్ అబ్దుల్లా శనివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఇండియా కూటమిని చూసి, కూటమి అభ్యర్థులను చూసి బీజేపీకి భయం పట్టుకుందని ఫరూక్ అబ్దుల్లా అన్నారు. వాళ్లకు ఏమి చేయాలో తెలియదు. తెలిసిందల్లా తప్పుడు ప్రచారం చేయడమే. ప్రధానమంత్రి ఇప్పుడెందుకు జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్రి కల్పించలేదు? దేనికోసం వేచిచూస్తున్నారు? ఉదంపూర్ వచ్చారు. అప్పుడు ఎందుకు ప్రకటన చేయలేదని ప్రశ్నించారు. ప్రధానమంత్రి ఇటీవల ఉదంపూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ, జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఎంతో దూరంలో లేవని, జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా లభిస్తుందని అన్నారు. ప్రజలు తమ కలలను



ఎమ్మెల్యేలు, మంత్రులతో పంచుకోవచ్చన్నారు. దశాబ్దాల తర్వాత ఉగ్రవాద భయాలు, సరిహద్దు కాల్పులకు తావులేని వాతావరణంలో త్వరలో ఎన్నికలు జరుగుతాయని భరోసా ఇచ్చారు.

# నేడు బిజెపి మేనిఫెస్టో విడుదల

మొదటిపేజీ తరువాయి..

సీతారామన్ కో-ఆర్డినేటర్‌గా, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కో-కోఆర్డినేటర్‌గా ఉన్నారు.వాటన్నంటిని పరిశీలించిన కమిటీ మేనిఫెస్టోను రూపొందించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అన్ని రాష్ట్రాలకు చెందిన కీలక హామీలు మేనిఫెస్టోలో ఉండే అవకాశం ఉంది. అభివృద్ధి భారతం లక్ష్యంగా మహిళలు, యువత, పేదలు, రైతుల అభ్యున్నతికి మేనిఫెస్టో భరోసా ఇవ్వనుంది. సాధించగలిగిన హామీలను మాత్రమే ఇవ్వడం, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం మేనిఫెస్టో ప్రధాన ఉద్దేశంగా చెప్పనుంది. కల్చరల్ నేషనలిజంపై దృష్టిసారిస్తూ 2047 నాటికి అభివృద్ధి భారతం సాధిస్తామనేది మోదీ ప్రధాన గ్యారెంటీగా ఉండనుంది. 'సబ్ కా సాథ్ సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్ సబ్‌కా ప్రయాస్' అనే మంత్రంతో సంకల్ప్ పత్ర ఉటుందని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ న్యాయ పత్రం పేరుతో మేనిఫెస్టోను విడుదల చేసింది. పంచ న్యాయాలు, 25 గ్యారంటీలను అందులో ప్రకటించింది. ఇక దేశ వ్యాప్తంగా ఏడు విడతల్లో పోలింగ్ జరగనుంది. తొలి విడత ఏప్రిల్ 19న ప్రారంభం కాగా.. ఏప్రిల్ 26న రెండో విడత, మే 7, 13, 20, 25, జూన్ 1న పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఎన్నికల ఫలితాలు రిలీజ్ కానున్నాయి. ఈసారి 400కు పైగా సీట్లు సాధిస్తామని బీజేపీ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇక ప్రతిపక్షాల ఇండియా కూటమి కూడా విజయకేతన ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తోంది. మరోవైపు దేశంలో లోక్‌సభ ఎన్నికల హడావుడి ఊపందుకుంది. ప్రధాన పార్టీలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. ఓటర్లను ఆకర్షించేందుకు రకరకాల హామీలు ఇస్తున్నాయి. ఇక ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ మూడోసారి కేంద్రంలో అధికారం చేపట్టి హ్యాట్రిక్ కొట్టాలని భావిస్తోంది. ఇందులో భాగంగానే తన ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ప్రధాని మోదీ దేశవ్యాప్తంగా రోడ్‌షోలు, సభలు నిర్వహిస్తున్నారు. ఈ పదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఇక ఇప్పుడు కమలం పార్టీ లోక్‌సభ ఎన్నికలకు మేనిఫెస్టో రిలీజ్ చేసేందుకు సిద్ధమైంది. ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ ఇప్పటికే లోక్‌సభ ఎన్నికలకు 'న్యాయ పత్ర' పేరుతో మేనిఫెస్టో రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. దీనికి ధీటుగా బీజేపీ మేనిఫెస్టోను విడుదల చేయనుంది.

# అయితే మోడీ.. తప్పితే ఈడీ

మొదటిపేజీ తరువాయి..

వీటి కోసం వంద యాభై ఉత్తరాలు రాశాను. స్వయంగా అడిగాను. కానీ ఇవ్వలేదు. చట్టాన్ని ఉల్లంఘించిన బీజేపీకి ఎందుకు ఓటు వేయాలి..? దేని కోసం ఓటు వేయాలి..? అని కేసీఆర్ ప్రశ్నించారు. నా మెడ మీద కత్తి పెట్టి రాష్ట్రానికి నిధులు బంద్ చేస్తా.. సంవత్సరానికి రూ. 5 వేల కోట్లు గుంజుకుంటా.. రైతుల మోటార్లకు మీటర్లు పెట్టాలన్నాడు మోడీ. నా ప్రాణం పోయినా మీటర్లు పెట్టను అని చెప్పాను. నేను మీటర్లు పెట్టలేదు. ఆనాడు ఏడాదికి రూ. 5 వేల కోట్లు కోసిండు మోడీ. అలా రూ. 30 వేల కోట్ల నష్టం వచ్చింది. రైతాంగాన్ని కాపాడుకోవాలని, వారి బాధలు తెలుసు కాబట్టి, కరెంట్ అవసరం కాబట్టి వాళ్ల మీద భారం పడొద్దని మీటర్లు పెట్టలేదు. ఇప్పుడు బీజేపీకి ఓటేస్తే మాకు ఓటేసింద్రు మీటర్లు పెట్టండి అంటరు. మీటర్లు రావొద్దు అంటే ఓటు వేయొద్దు.. బీజేపీని నేలకేసి గుద్దాలి. అప్పుడే మనకు సరైన తెలివి ఉన్నట్టు.. రాజకీయ పరిజ్ఞానం ఉన్నట్టు అని అన్నారు. దయచేసి ఆలోచించండి. వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఎక్కడికక్కడ కొనుగోలు కేంద్రాలు పెట్టి ధాన్యం కొన్నాం. మీ బ్యాంకుల్లో డబ్బులు వేశాం. దళారీల బాధ లేకుండా మద్దతు ధర ఇచ్చాం. ధాన్యం ఎక్కువ పండింది కొనాలని ఢిల్లీలో ధర్నా చేశాం. నూకలు తినమని చెప్పినందుకు బీజేపీకి ఓట్లు వేయాల్నా..? మన ఏడు మండలాలు తీసుకుని ఆంధ్రాకు అప్పగించింది. ఏడాదికి 300 మెగావాట్ల కరెంట్ అందించే సీలేరు ప్రాజెక్టులను ఆంధ్రాకు అప్పగించింది. ఐటీఐఆర్‌ను రద్దు చేసింది. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ పెట్టలేదు. ఏ వర్గానికి న్యాయం జరగలేదు. మత్తులో, మతంలో పడి.. పిచ్చిలో పడి ఓట్లు వేస్తే మనం పిచ్చి లేసి పోతాం తప్ప మన అవసరాలు తీరవు. ఉద్యోగాలు రావు. దేశంలో 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. మొండి బీజేపీ ప్రభుత్వం దాన్ని నింపడం లేదు. గుడ్డి కన్ను మూసిన ఒక్కటే తెరిచిన ఒక్కటే. బీజేపీ ఓటు వేసిన ఒక్కటే వేయకున్న ఒక్కటే అని కేసీఆర్ పేర్కొన్నారు.

# దళితబంధు ఇవ్వకుంటే సచివాలయం ముందు ధర్నా

మొదటిపేజీ తరువాయి..

నిధులు విడుదల చేపిస్తా అన్నారు. చేవెళ్లలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సభలో పాల్గొన్న కేసీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను ఐక్యరాజ్యసమితి కొనియాడిందన్నారు. ఇతర రాష్ట్రాలు సైతం తాము తీసుకొచ్చిన పథకాలను వారి రాష్ట్రాల్లో అమలు చేయాలని, ఇక్కడికి వచ్చి పరిశీలించి అభినందించాయని కేసీఆర్ పేర్కొన్నారు.




కాంగ్రెస్ పార్టీ దళితులకు 12 లక్షలు ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి, ఒక్కరికి కూడా ఇవ్వడం లేదన్నారు. ఇప్పుడు కనీసం 10 లక్షలు కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల్ని మోసం చేసిందంటూ కేసీఆర్ మండిపడ్డారు. వారికి దళితబంధు నగదు ఇవ్వకపోతే లబ్ధిదారులను తీసుకువచ్చి అంబేద్కర్ విగ్రహం దగ్గర దీక్షకు దిగుతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేసీఆర్ హెచ్చరించారు. ఉచిత కరెంట్, రైతు బంధు ఇవ్వకున్నా, రైతులకు బోనస్ ఇవ్వకున్నా మాకే ఓటేస్తారు అని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. ఓటు వేసే ముందు ఆత్మవిమర్శ చేసుకోవాలి. లేకపోతే ఏం చేయకున్నా మమ్మల్ని ఎవరు ఏం అనరు అనే అభిప్రాయం కాంగ్రెస్ పార్టీకి వస్తుంది. తెలంగాణ ప్రజలు తస్మాత్ జాగ్రత్త. ప్రభుత్వం మీకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేరాలంటే బలమైన ప్రతిపక్షం ఉండాలి, అందుకే మీరు ఓటు వేసే ముందు ఆలోచించండి, ఆత్మవిమర్శ చేసుకోవాలి. మీకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. అందుకు బీఆర్ఎస్‌ను గెలిపిస్తే ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు. బీసీలకు దమ్మొంటే, బీసీలకు పౌరుషం ఉంటే కాసాని జ్ఞానేశ్వర్‌ని గెలిపించండని కాంగ్రెస్ నేత అన్నారు. అందుకే ఇక్కడున్న బలహీనవర్గాల మేధావులకు, విద్యార్థులకు, ఉద్యోగులకు కాసానిని గెలిపించాలని కేసీఆర్ కోరారు. గెలుపు, బీసీల అభివృద్ధికి మలుపు కాబట్టి కాసానిని గెలిపించి చూపించాలన్నారు. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం.. తెలంగాణ ప్రయోజనాల కోసం అని, ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నాం పోరాటాలు తమకు కొత్త కాదన్నారు. తాను బతికి ఉన్నన్ని రోజులు తెలంగాణ ప్రజల కోసం పోరాడతామన్నారు. 10 ఏళ్లు అధికారం ఇస్తే అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకొని కాపాడుకున్నాం, కానీ నేడు అన్నీ నా కళ్ల ముందే పోతుంటే చూడలేక చాలా బాధ కలుగుతుందని కేసీఆర్ పేర్కొన్నారు. ఉద్యమంలో మీ దీవెనతో విజృంభించి తెలంగాణ సాధించినం, అవసరమైతే మరో పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కాసానిని గెలిపిస్తే ఎంపీగా చేవెళ్ల ప్రజల పక్షాన పోరాడి నిధులు తెస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# ఉగ్రవాదులకు వారి భాషలోనే సమాధానం

మొదటిపేజీ తరువాయి..

అప్పుడు భారత విదేశాంగ విధానం భిన్నంగా ఉండేది. అయితే 2014 నుంచి మన విదేశీ విధానంలో 50 శాతం మార్పు వచ్చింది. అది కూడా ఉగ్రవాదంపై మనం స్పందించే తీరుల్లోనే? ముంబై దాడుల తరువాత ఉగ్రవాదంపై భారత్ స్పందించాలని అందరూ అనుకున్నారు. ఆ సమయంలో పాకిస్థాన్‌పై దాడి చేయడం కంటే చేయకపోవడం వల్లే ఎక్కువ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. ఒకవేళ 26/11 ముంబై పేలుళ్ల వంటి ఘటన ఇప్పుడు జరిగితే దానికి మనం ప్రతీకారం తీర్చుకోకపోతే, తర్వాతి దాడులను మనం ఎలా నిరోధించగలం? అని జైశంకర్ అన్నారు. సరిహద్దులకు ఆవల మనం ఉన్నాం కదా? మనల్ని ఎవరూ టచ్ చేస్తారని ముష్కరులు అనుకుంటున్నారు. అది నిజం కాదని మనం రుజువు చేయాలి. ఉగ్రవాదులు ఎలాంటి రూల్స్ పెట్టుకుని దాడులు చేయరు. అలాంటప్పుడు వారి చర్యలకు ప్రతిచర్యలు కూడా ఎలాంటి నియమాలకు లోబడి ఉండాల్సిన అవసరం లేదని కేంద్ర మంత్రి అభిప్రాయపడ్డారు.



## మండల్ సిఫార్సులను
# అమలు చేయాల్సిందే

**లేదంటే ఎన్నికల్లో బీసీల ఆగ్రానికి గురికాక తప్పదు**

**మండల్ వర్ధంతి సభలో జాజుల శ్రీనివాస్ గౌడ్**

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 13:
బీసీల సమస్త సమగ్ర అభివృద్ధి కోసం తీసుకువచ్చిన మండల సిఫార్సులను గత 32 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అమలు చేయకుండా తొక్కి పెట్టిందని, ఇకనైనా అమలు చేయకుంటే ప్రస్తుతం జరిగే లోక్సభ ఎన్నికల్లో బీసీల ఆగ్రహానికి కేంద్ర ప్రభుత్వం రాజకీయంగా బారి మూల్యం చెల్లించక తప్పదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు
శనివారం రోజున హైదరాబాదులోని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో, బీసీ రిజర్వేషన్లకు ఆధ్యులు, బీసీలకు ఆరాధ్యులు... అయినటువంటి బిందేశ్వర ప్రసాద్ మండల్ 42వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు

ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల ప్రదాత బీహార్ మాజీ ముఖ్యమంత్రి బీపీ మండల్ తన జీవితాంతం బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగు నింపడం కోసం కృషి చేశారని, బిపి మండల్ త్యాగం బీసీ సమాజం ఎప్పటికీ మరువబోదని ఆయన అన్నారు

బీసీల సామాజిక స్థితిగతులపై బీపీ మండల్ నేతృత్వంలోని మండల్ కమిషన్ దేశమంతా పర్యటించి సకల బీసీల సమస్యలను మండల్ ఒక నివేదిక తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి అందజేసినప్పటికీ నేటికీ అవి నెరవేర్చకపోవడం చాలా అన్యాయం అన్నారు

బీసీల విద్యా ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో జనాభా దామషా ప్రకారం రాజ్యాంగబద్ధమైన వాటా దక్కాలని దేశంలో వచ్చినటువంటి మండల్ కమిషన్ సిఫార్సులను గత 32 సంవత్సరాలుగా అమలు చేయకుండా తొక్కి పెట్టారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బీసీలకు విద్య ఉద్యోగాల్లో ఆర్థిక రాజకీయ సామాజిక రంగాల్లో బీసీల వాటా అమలు చేయడానికి తక్షణమే మండల కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మండల్ కమిషన్ సిఫార్సు అమలు చేస్తామని జాతీయ పార్టీలు,అలాగే ప్రాంతీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో స్పష్టంగా పేర్కొనాలని లేకుంటే ఈ లోక్సభ ఎన్నికల్లో బీసీల అగ్రహానికి, రాజకీయ పార్టీలు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. బీసీ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ మాట్లాడుతూ బీపీ మండల్ కు భారతరత్న అవార్డు ప్రకటించాలని వారి విగ్రహాన్ని పార్లమెంట్లో నెలకొల్పాలని జాతీయ ప్రాజెక్టులకు మండల పేరు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మాదేశి రాజేందర్ మహేష్ మీరు మల్లికార్జున గౌడ్ భాస్కర్ వెంకటేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ బూత్ విజయ సంకల్ప
# అభియాన్ గ్రాండ్ సక్సెస్....

**7 వేల 500 మంది పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల హాజరు**

**ఒక్కో ఇంటికి 5 సార్లు వెళ్లి ఓట్లు ద అభ్యర్ధించాలని కోరిన శివప్రకాశ్ జీ**

**కాంగ్రెస్ కు అభ్యర్థులే కరువయ్యారని బండి సంజయ్ ఎద్దేవా**

**పోలింగ్ బూత్ నాయకులే బీజేపీ హీరోలని అభివర్ణించిన సంజయ్**

**బండి సంజయ్ గెలిచి కేంద్ర మంత్రి కాబోతున్నారని చెప్పిన దుగ్యాల ప్రదీప్ కుమార్**

వెలుతురు కరీంనగర్ ఏప్రిల్ 13:
కరీంనగర్ లోని రాజశ్రీ గార్డెన్ లో శనివారం రోజున జరిగిన 'బూత్ విజయ సంకల్ప అభియాన్' సమావేశం గ్రాండ్ సక్సెస్ అయ్యింది. పోలింగ్ బూత్ స్థాయి నాయకులు హాజరైన ఈ సమావేశానికి 7 వేల 500 మంది వచ్చారు. వీరి రాకతో రాజశ్రీ గార్డెన్ కిటకిటలాడింది. గార్డెన్ కాన్ఫరెన్స్ హాలుతోపాటు బయట కూడా వేలాది కుర్చీలు వేసి ప్రత్యేకంగా తెరను ఏర్పాటు చేసి వక్తల ప్రసంగాలను తిలకించేలా ఏర్పాట్లు చేశారు... ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జాతీయ సంస్థాగత సహ ప్రధాన కార్యదర్శి శివ ప్రకాశ్ జీ ఎన్నికల్లో పోలింగ్ బూత్ స్థాయిలో చేయాల్సిన కార్యక్రమాలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలు జరిగే నాటికి ఒక్కో ఇంటికి 5 సార్లు వెళ్లి ఓట్లు అభ్యర్ధించేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. వీటితోపాటు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను



ఇంటింటికీ వెళ్లి వివరించాలని కోరారు. సమావేశానికి హాజరైన కార్యకర్తల జోష్ ను చూసిన బండి సంజయ్ "కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులే దొరకడం లేదు... కానీ బీజేపీని చూడండి.. ఇక్కడికి వచ్చిన 7 వేల 500 మంది పోలింగ్ బూత్ నాయకులంతా ఎంపీ అభ్యర్థులే.... రేపు జరగబోయే ఎన్నికల్లో ఇగ మీ దమ్ము చూపండి" అని పేర్కొన్నారు. అంతకుముందు మాట్లాడిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ 'ఈసారి బండి సంజయ్ గెలిచి కేంద్ర మంత్రి కావడం కాబోతున్నారు'అని చెప్పారు. కరీంనగర్ లో బీజేపీ గెలుపు ఎప్పుడో ఖాయమైందని చెప్పిన దుగ్యాల.. ఈసారి బండి సంజయ్ కు పోలైన ఓట్లలో 51 శాతం ఓట్లు వచ్చేలా కార్యకర్తలు క్రుషి చేయాలని, తద్వారా బంపర్ మెజారిటీతో బీజేపీని గెలిపించాలని కోరారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మహాలక్ష్మి రామన్ గౌడ్ దంపతులు

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 13:
మహాలక్ష్మి రామన్ గౌడ్, హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మరియు గడ్డం రామన్ గౌడ్ శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ రేవంత్ రెడ్డి గారు మరియు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి శ్రీమతి దీపా దాస్ మున్షీ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరటం జరిగింది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి గారు రామన్ గౌడ్ గారితో ముచ్చటించి, హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందిస్తూ, పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, మేయర్ విజయ లక్ష్మి, మరియు ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ.రోహన్ రెడ్డి పాల్గొనడం జరిగింది. రామన్ గౌడ్ గారితో పాటు మహేష్ కుమార్ జాకీ హుస్సేన్, సీతారాం రెడ్డి, పూర్ణ చందర్,బి ఎం కె నాయుడు, ప్రియరాజ్ జైస్వాల్, అక్షత్ జైస్వాల్, బొంగోని శ్రీనివాస్ గౌడ్, సాయి కుమార్, శేఖర్, జగదీష్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

## బిందేశ్వర్ ప్రసాద్ ఆశయాలను
# బీసీలు సాధించాలి

**- డాక్టర్ తోట నరసింహ చారి**

మునుగోడు వెలుతురు ఏప్రిల్ 13:
భారతదేశ బీసీల ఆశాజ్యోతి బీపీ మండల్ అని డాక్టర్ తోట నరసింహాచారి కొనియాడారు శనివారం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో బిందేశ్వర్ ప్రసాద్ మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు బిందేశ్వర్ ప్రసాద్ ఆశయాలను బీసీలు సాధించాలని అన్నారు ఈ సందర్భంగా తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నల్లగొండ జిల్లా బాధ్యులు డాక్టర్ తోట నరసింహచారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరేటి మల్లేష్ యాదవులు మాట్లాడుతూ బి,పి మండల్ వెనుకబడిన



వర్గాలలో చదువుకున్న వ్యక్తి తన వచ్చిన సమాజం కోసం అభివృద్ధి చెందే విధంగా నిస్వార్థంతో నిబద్ధతతో బీపీ మండల్ తన 23వ ఏటా జిల్లా కౌన్సిల్ ఎన్నికయ్యారు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్గా కూడా పనిచేయడం జరిగింది. బిందేశ్వర్ ప్రసాద్ మండల్ తన రాజకీయ జీవితంలో జాతీయ కాంగ్రెస్ తో మొదలై 1952లో మొట్టమొదట అసెంబ్లీకి ఎన్నికయ్యాడు కొద్ది కాలంలోనే కాంగ్రెస్ లో విభేదాలు వచ్చి సోషలిస్ట్ పార్టీలో చేరి 1968లో బీహార్ ముఖ్యమంత్రి అయ్యి బీసీల కోసం తను అహర్నిశలు సేవలు అందించారు అతి కొద్ది కాలంలోనే అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో 30 రోజులే మండల తన పదవికి రాజీనామా చేయడం జరిగింది 1977లో జనతా పార్టీలో చేరి లోక్సభకు ఎన్నికయ్యాడు పార్లమెంటులో మండల సిఫారసులను అమలు చేయడం కోసం తాను ఎనలేని బీసీల రాజ్యాధికారం కోసం పోరాటం చేసిన దాంట్లో ఈ దేశంలో మొట్టమొదటి వ్యక్తిగా ఆయన నిలుచున్నారని ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బొడ్డు నరసింహ గౌడ్ మాజీ సర్పంచ్ జె సైదుల్ యాదవ్, పర్యావరణ ఉద్యమ నాయకులు జీడిమెట్ల రవీందర్ ,కంభంపాటి అరుణ్ కుమార్, నకరికంటి మురళీకృష్ణ , వెంకట కృష్ణ చారి, ఈర్ల లింగస్వామి, రామ లింగయ్య, దండు శంకర్ పందుల స్వామి తదితరులు పాల్గొన్నారు.




తుళ్ళ వసంత నర్సింహా గౌడ్ - తుర్కయంజాల్ మున్సిపాలిటి, బిజెపి అధ్యక్షులు
రంగారెడ్డి జిల్లా బిజెపి మహిళ మోర్చ ఉప అధ్యక్షురాలు

# సంపాదకీయం..

## ఓట్ల కోసం అంబేడ్కర్ జపం!

దళిత జనోద్ధరణలో అన్ని పార్టీలది ఒకటే విధానంగా ఉంది. నేటికీ దళితుల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు లేవు. వారిని ఓటుబ్యాంక్‌గా చూస్తున్నారు తప్ప తమలో ఒకరిగా చూడడం లేదు. దీనికితోడు దళితుల్లో ఉపకులాల ద్వారా వారి ఐక్యతను దెబ్బతీస్తున్నారు. అలాగే మాల, మాదిగ అంటూ దళితులే రోడ్డెక్కేలా చేస్తున్నారు. దీని ఆధారంగా ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నాల్లో ఉన్న ఆయా పార్టీల పన్నాగాలను దళితులు గుర్తించడం లేదు. ఏటా అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహాలకు దండలేయడం...కొత్తగా విగ్రహాలు పెట్టడం వరకే ప్రభుత్వాలు బాధ్యత వహిస్తున్నాయి. భారీ విగ్రహాలను పెట్టి దళితజనోద్ధరణ అంటూ కాలం గడిపేస్తున్నారు. నేతలు కూడా అంబేడ్కర్ విగ్రహాలను పెట్టాలన్న డిమాండ్ తీసుకుని వచ్చి వారిని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ రకంగా వారిని ఎప్పటికప్పుడు మోసం చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుం టున్నారే తప్ప వారిని తోటి మానవులుగా రాజకీయ నాయకులు భావించడం లేదు. వారికి సమాజంలో గౌరవం దక్కేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదు. గ్రామాల్లో ప్రజలమధ్య వైషమ్యాలు లేకున్నా నాయకుల ఆలోచనలో అవి ఉన్నాయనడానికి మన నాయకుల తీరే నిదర్శనం. అంబేడ్కర్ ఆశయాలను పాటించడం.. ఆయన ప్రవచించిన సిద్ధాంతాలను అమలు చేయడం అన్నది పైకి కనిపిస్తున్న ముసుగు మాత్రమే. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్య కాలంలో మన నాయకులంతా సమాజాన్ని విచ్ఛిన్నం చేసే దిశగా కులాల కుంపట్లు రగిలిస్తున్నారు. ఇప్పుడు రాజకీయ పార్టీలకు, నాయకులకు ఆయన పేరును జపించడం నిత్యకృత్యం కావడం వెనక ఓటుబ్యాంక్ రాజకీయం తప్ప మరోటి లేదు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందాన అంబేడ్కర్ పేరు చెప్పుకుని అణగారిన వర్గాలను బుట్టలో వేసుకోవడం అన్న కళలో మన నాయకులు ఆరితేరారు. ఆయనకు భారీ విగ్రహాలు పెట్టి దండలు వేసి చేతులు దులుపు కుంటున్నారు. ఆయన ఆశయాలను తుంగలో తొక్కామన్న భావన రాకుండా నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్నారు. ఎంతో జాగ్రత్తగా అన్ని రాజకీయ పార్టీలు అణగారిన వర్గాల ఓట్లకోసం అంబేడ్కర్ పేరును వాడుకుంటున్నారు. ప్రతి ఎన్నికల్లో అది బాగా కనిపిస్తోంది. ప్రధాని మోడీ అయితే అంబేడ్కర్ పేరు ఉచ్చరించకుండా ఉండలేకపోతున్నారు. ఆయనకు మేమిచ్చిన గౌరవం మరెవరూ ఇవ్వలేదంటున్నారు. కానీ ఈనాడు నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్న వారంతా ఉన్నత కులాలు వారే. వారు ఏనాడు దళితులను ఉన్నతికి తీసకుని వచ్చేందుకు ప్రయత్నించడం లేదు. రాష్ట్రపతిని చేయడం దళిత ఉద్ధరణ అనుకుంటారు. పాలనా పగ్గాలు వారి చేతుల్లో లేకుండా ఉత్సవ విగ్రహాలుగానే వారిని చూస్తున్నారు. దేశంలో పరిస్థితులు చూస్తుంటే అంబేడ్కర్, పూలేలు ఎదుర్కొన్న వర్ణవివక్ష, కులవివక్ష జాడ్యాలు ఇంకా సమిసి పోయాయని చెప్పగలమా ? అంటే చెప్పలేం. ఇంతగా విద్య అందుబాటులోకి వచ్చినా ఇంకా వారు అణగారిన వర్గాలు గానే మిగిలిపోతున్నారు. ఒకటి రెండు పదవులు వారి మొహాన పడేసి దళితజన ఉద్ధరణ జరిగిందన్న ప్రచారం చేసుకుంటే మనల్ని మనం మోసం చేసుకోవడమే అవుతుంది. దళితబందు, పెన్షన్లు వంటివి ఇచ్చి ఆహా..ఓహో అంటూ కాలం గడుపుతున్నారు. దళిత ఉద్ధరణ గురించి గొప్పగా చెప్పుకునే కాంగ్రెస్ జగ్జీవన్ రామ్‌కు ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చినా అడ్డుకున్న చరిత్రను మరచిపోలేం.. అందుకే దళితనేతను పాలనకు దగ్గరగా చేసిన చరిత్రను చూడడం లేదు. దళితులను సిఎం చేస్తానన్న కెసిఆర్ సైతం వారిని ఓటుబ్యాంక్ కోసం మభ్యపెట్టారు. తొలి దళిత ముఖ్యమంత్రి అంటూ ఊదరగొట్టి తెలంగాణ సమాజాన్ని మోసం చేసి, పదేళ్ల పాటు ఆయనే సిఎంగా కొనసాగారు. దళితబంధు పేరుతో అక్రమాలకు తెరతీసారు.

నిజంగానే మనం అంబేడ్కర్ మహాను భావుడి ఆశయాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామా లేదా అన్నది నేతలతో పాటు దళితులు కూడా ఆలోచన చేయాలి. ఎన్ని దళిత వాడలను పురుద్ధరించారో.. ఎందరికి చదువు, ఉద్యోగాలు కల్పించారో ఆత్మవిమర్శ చేసుకోవాలి. అంబేడ్కర్ ఆశించిన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లడంలో రాజకీయ పార్టీలు చేస్తున్న మోసాలు గుర్తించాలి. దళితులంతా ఒక్కటే అన్న పట్టుదలతో సాగితే రాజకీయాల్లో పట్టు సాధించగలమని దళితులు గుర్తించాలి. అంతరాలు లేని సమాజం నిర్మించేందుకు ప్రయత్నించిన దాఖలాలు లేవు. రాజకీయ నాయకులే కులాల కుంపట్లు సృష్టించి దేశంలో అసమనాతలను పెంచి పోషిస్తున్నారు. దీంతో కులవ్యవస్థ మరింత బలంగా వేళ్లూనుకుని సమాజాన్ని అతలాకుతలం చేస్తోంది. రాజకీయ నాయకులు ఎలాగూ మంచి చేయరు. కనీసం ప్రజలుగా మనమంతా ఆ మహనీయుడికి నివాళి అర్పించేందుకు ఆయన చూపిన మార్గంలో నడిచే ప్రయత్నం చేయాలి. అంటరాని కులాలు ఆర్థికంగా బలపడనిదే, రాజకీయాధికారం పొందనిదే వారి సమస్యకు సమగ్రమైన పరిష్కారం దొరకదని అంబేడ్కర్ ఆనాడే ప్రకటించారు. వారికి రాజ్యాధికారం వస్తే తప్ప ఈ అంటరానితనం, చిన్నచూపు చూడడం వేరుగా చూడడం వంటి సమస్యలు సమిసిపోతాయని భావించాడు. భారత జాతీయ కాంగ్రెస్ నడిపే జాతీయోద్యమంలో అంటరానితన నిర్మూలన కోసం గాంధీ కృషి చేస్తూ ఉంటే ఆ కృషికి కాంగ్రెస్ సభ్యులనుండి పూర్తిస్థాయిలో మద్దతు లభించనేలేదు. గాంధీజి వర్ణ వ్యవస్థను భారత సమాజం ప్రత్యేక లక్షణమని, ఎవరి కుల వృత్తిని వారు అనుసరించడం వల్ల ఎటువంటి పోటీలేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉన్నదని సమర్థించాడు. ఆనాడే అంబేడ్కర్‌ను ప్రధాని చేయాలన్న ఆలోచనకూడా గాంధీజీకి రాలేదు. ఇప్పటికైనా దళితులు ఐక్యత ప్రదర్శించాలి. అంబేడ్కర్ పేరుతో చేసే రాజకీయాలను దునుమాడాలి. ఎన్నికల్లో ఐక్యత చాటాలి. తమను రాజకీయంగా వాడుకుంటున్న నేతల నిజస్వారూపాలను గుర్తించాలి. అప్పుడే అంబేడ్కర్ మహాశయుడి ఆశయాలను సాధించగలం.

# విగ్రహాలు కాదు, సమున్నత అభివృద్ధి కావాలి

### ఏప్రిల్ 14 - డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా

ఎంతోమంది గొప్ప మహానుభావుల త్యాగ ఫలితమే ఈ స్వతంత్ర భారతం అన్నది. 77 సంవత్సరాల స్వతంత్ర భారతంలో మనం ఎంత దూరం ప్రయాణించాం, ఎంత అభివృద్ధి చేసుకున్నాం, మన అభివృద్ధికి మూల కారణం ఎవరు అన్నది ఒక్కసారి ఆలోచిస్తే....

ఆంగ్లేయులకు కబంధహస్తాల నుండి విముక్తి పొందిన భరత జాతిని ఒక సరైన మార్గంలో నడిపించడానికి భారత రాజ్యాంగం అవసరమైనది. ఈ విషయాన్ని గుర్తించిన మన నాయకులు రాజ్యాంగ పరిషత్తును ఏర్పరచడం దీనికి అధ్యక్షుడిగా రాజేంద్రప్రసాద్ గారిని, డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్గా డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ గారిని నియమించడం జరిగింది. ఈ విధంగా నిర్మించబడిన రాజ్యాంగం జనవరి 26,1950 నుండి అమల్లోకి వచ్చి భారతదేశానికి దిక్సూచిగా నిలిచినది.



ఇలా భారత రాజ్యాంగ నిర్మాతగా గుర్తింపు పొందిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ మనకు ఓటు యొక్క విలువను గుర్తించండి అని, ఓటే ఒక వజ్రాయుధమని దీనిని సరైన మార్గంలో ఉపయోగించుకుంటే భారత దేశ భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందని భారత ప్రజలందరికీ ఓటు హక్కును ప్రసాదించారు. ఇలాంటి ఓట్ల వల్ల ప్రజాస్వామ్య విధానంలో ఏర్పడిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పనితీరు అంబేడ్కర్ గారు చూపిన బాటలో ఎంత మేర నడుస్తున్నవి అన్నది ఒక జీవితకాల ప్రశ్నే.

అంబేడ్కర్ భారతదేశంలోని ఏ ఒక్కరికో ప్రతినిధిగా కాకుండా దేశ ప్రజలందరి దిక్సూచిగా నిలిచాడు కానీ ఈ ప్రభుత్వాలు ఆయనని కేవలం ఒక దళితుల ప్రతినిధిగా మాత్రమే ప్రచారం చేసినవి. దళిత, బహుజన, వెనకబడిన వర్గాల ఓటు బ్యాంకు కోసం అంబేడ్కర్ బొమ్మను ఉపయోగించుకుంటూ వస్తున్నాయి. నిజమయిన అంబేడ్కర్ ఆశయాలను పక్కనపెట్టి కేవలం దళితుల ఓట్ల కోసం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అంబేడ్కర్ విగ్రహాలని పెట్టడం ఎంతవరకు సమంజసం.

గుజరాత్ లోని సర్దార్ సరోవర్ డ్యాంకు అనుకొని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని స్టాచ్యూ ఆఫ్ యూనిటీగా బిజెపి ప్రభుత్వం ఆవిష్కరించింది. ఈ విగ్రహం ప్రతిష్టించడానికి సుమారు మూడు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయబడింది. ఇందులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వాటా కొంత అయితే మరికొంత చందాలుగా స్వీకరించబడింది. ఇన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఒక విగ్రహాన్ని పెట్టడం అవసరమా? అదే డబ్బును ఉపయోగించి ఏదైనా కంపెనీని ప్రారంభించినట్లయితే ఎన్నో వేల మందికి ఉపాధి లభించి ఆర్థిక సమతుల్యత చేకూరేది. ఎన్నో తరాలకు ఉపాధి కల్పించే ఒక ఆర్థిక వనరును నిర్మించినట్లు ఉండేది, కొన్ని వేల కుటుంబాలు దారిద్ర్యరేఖకు దిగువన స్థాయి నుండి బయటకు వచ్చేవి.

ఇదిలా ఉంటే గుజరాత్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం పెట్టగానే తెలుగు ప్రభుత్వాలు తమ రాష్ట్రాలలో దళిత ఓటు బ్యాంకు కోసం అంబేడ్కర్ విగ్రహాలను ప్రతిష్టించడానికి ప్రతిపాదించారు. తోటోడు తొడ కోసుకుంటే మనం మెడ కోసుకున్నట్టు ఉంది మన తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాల తీరు. అసలే ఈ రాష్ట్రాలు అప్పుల ఊబిలో ఊగిసలాడుతున్న ఈ తరుణంలో అప్పుచేసి పప్పుకూడు మాదిరిగా ప్రభుత్వాల తీరు కొనసాగితే ఎలా? తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుమారు 150 కోట్ల రూపాయల ఖర్చుతో హైదరాబాదులో అంబేడ్కర్ విగ్రహాన్ని నిర్మిస్తే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సుమారు 405 కోట్ల రూపాయల ఖర్చుతో విజయవాడలో నిర్మించింది. ఆ సొమ్ముతో తెలంగాణలోని ఎన్ని దళిత వాడలలో మోరీలను నిర్మించవచ్చు, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్లో ఎన్ని దళితవాడలలో రోడ్లు నిర్మించవచ్చు. దళితుల అభివృద్ధిని విస్మరించి కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకే ఈ ప్రభుత్వాలు ముందుంటున్నాయి అనడంలో అతిశయోక్తి లేదు.

### ఎవరు అడిగారు నిన్ను విగ్రహం పెట్టించండని?

ఎవరు నిన్ను ప్రశ్నించారు ఈరోజు వరకు ఎందుకు నిర్మించలేదని?

అయినా ఆనాడే అంబేడ్కర్ గారు చెప్పినారు "ప్రజల, ప్రభుత్వాల ఆలోచన మందిరాలు, విగ్రహాలు, దేవుళ్ల నుండి విద్యా- విజ్ఞానం వైపు ఏ రోజైతే మరలుతుందో, ఆ రోజే దేశం అభివృద్ధి ప్రథంలో నడుస్తుంది"

ఇకనైనా ఈ ప్రభుత్వాలు దళితులను, వెనుకబడిన వర్గాలను, బహుజనులను ఓటు బ్యాంకుగా చూడకుండా అంబేడ్కర్ గారు ఆశించినట్లుగా వారి సమున్నత సమ్మిళిత అభివృద్ధికి కృషి చేయాలని ఆశిద్దాం. అంబేడ్కర్ గారి ఆశయాలను సాధిద్దాం. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయనను స్మరిస్తూ, ఆయన ఆశయాలను సాధించడమే ఆయనకు మన మిచ్చే ఘన నివాళులు.



- రాజ్ కుమార్ పాక
ఐఎన్టీయూసీ జిల్లా జనరల్ సెక్రెటరీ
వరంగల్
9553333838

# ప్రజాస్వామ్య తత్వవేత్త.. డా బీఆర్ అంబేడ్కర్

దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది అని ప్రజాస్వామిక వాదులు, మేధావులు, ప్రతిపక్ష రాజకీయ పార్టీలు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ప్రజాస్వామ్యం మీద అపార విశ్వాసం కలిగి ప్రజాస్వామిక భావనను రాజ్యాంగంలో పొందుపరిచిన రాజ్యాంగ నిర్మాత అయిన డా.బీ.ఆర్. అంబేడ్కర్ 134వ జయంతినీ ఏప్రిల్ 14నాడు దేశ వ్యాప్తంగా



జరుపుకుంటున్న సందర్భంలో ప్రజాస్వామ్యం విజయవంతం కావడానికి అంబేడ్కర్ పేర్కొన్న సూచనల గురించి ప్రస్తుత పరిస్థితులలో తెలుసుకోని చర్చించుకోవల్సిన అవసరం ఉంది. డా.బీ, ఆర్ అంబేడ్కర్ ఏప్రిల్ 14,1891వ సంవత్సరంలో రాంజీ మాలోజ్ సాక్పల్, భీమబాయి దంపతులకు ఇప్పటి మధ్యప్రదేశ్ లోనిమావ్ అనే గ్రామంలో మహర్ అనే దళిత కులంలో జన్మించారు. బాల్యం నుండి ఎన్నో అవమానాలు ఎదుర్కొంటూ ఉన్నత విద్యాభ్యాసం చేసి భారత దేశానికి రాజ్యాంగం రాసే స్థాయికీ ఎదిగిన అంబేడ్కర్ జీవిత ప్రస్థానం ప్రతిఒక్కరికి ఆదర్శప్రాయం.

### అంబేడ్కర్ దృష్టిలో ప్రజాస్వామ్యం

అంబేడ్కర్ ప్రజాస్వామ్యాన్ని రక్తపాత రహితంగా ప్రజల ఆర్థికసామజిక జీవితాలలో విప్లవాత్మాక మార్పు తెచ్చే ప్రభుత్వ వ్యవస్థ" అని నిర్వచించడం జరిగింది. సాంఘిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యం ఉండదని అంబేడ్కర్ భావించాడు. ప్రజాస్వామ్యం పార్లమెంటులోనే ప్రభుత్వంలోనే ఉండదని, సమాజంలో ఉంటుందని చెప్పాడు. మైనారిటీల మీద పెత్తనం చెలాయించే ధోరణి ప్రజాస్వామ్యంలో ఉండకూడదు అన్నారు.


### కుల వ్యవస్థ పెద్ద అవరోధం

కులవ్యవస్థ ప్రజాస్వామ్యానికి పెద్ద అవరోదంగా అంబేడ్కర్ భావించాడు. అంబేడ్కర్ భావనలో కులవ్యవస్థ ఉన్నంత కాలం ప్రజాస్వామ్యం విజయవంతం కాదు అన్నాడు. కుల వ్యవస్థ సిద్ధాంతాలు ప్రజాస్వామ్య భావాలకు వ్యతిరేకమైనవని తెలిపారు అంబేడ్కర్ ఏకులం పుట్టిన వ్యక్తి ఆ కుల వృత్తి చెయ్యాలని చెప్పడం ప్రజాస్వామ్య భావన కాదన్నాడు. కుల వ్యవస్థ ఉన్నంత కాలం ప్రజాస్వామ్యం భారత దేశంలో విజయవంతం కాదు అన్నాడు. నేడు మన దేశంలో రోజు రోజుకు కుల వ్యవస్థ, వివిక్ష పెరుగుతుందే కానీ తగ్గడం లేదు అని తెలిసిన విషయమే. కావున దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉండటానికి కుల వ్యవస్థ ప్రధాన కారణంగా చెప్పవచ్చు.

### నైతిక విలువలు చాలా అవసరం

ప్రజాస్వామ్యం విజయవంతం కావడానికి రాజకీయ నాయకులకు, పాలకులకు నైతిక విలువలు ఉండడం చాలా ముఖ్యం అన్నారు. రాజకీయ రంగంలో నైతిక విలువలు పాటించకపోతె చాలా దుష్పరిణామాలు సంభవిస్తాయి అన్నారు. చివరికి ప్రజాస్వామ్యం పతనవస్థకు చేరుకుంటుంది అన్నారు. నేడు ప్రజల చేత ఎన్నికైన మన ప్రజాప్రతి

నిధులు ఎలాంటి నైతిక విలువలు పాటించకుండా ఒక పార్టీ నుండి గెలిచి మరో పార్టీలోకి మారడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. అంతే కాకుండా సాధారణ స్థాయి ప్రజాప్రతినిధి నుండి ముఖ్యమంత్రులు, మంత్రులు స్థాయి ప్రజా ప్రతినిధులు అవినీతి కేసులలో అరెస్ట్ కావడం చూస్తూ కూడా దేశంలో ప్రజాస్వామ్యం విజయవంతం గురించి మాట్లాడుకోవడం అత్యాశే అవుతుంది. వ్యక్తి ఆరాధన చాలా ప్రమాదం.. ప్రజాస్వామ్యానికి వ్యక్తి ఆరాధన చాలా ప్రమాదం అని అంబేడ్కర్ అన్నాడు. అంబేడ్కర్ వ్యక్తి ఆరాధన ప్రజాస్వామ్యా స్ఫూర్తిని దెబ్బతిస్తుందని, చివరకు విలువలు పతనమౌతాయని హెచ్చరించాడు. కానీ నేడు దేశంలో రాజకీయ పార్టీలు తమ సిద్ధాంతాలను, తాము చేసిన అభివృద్ధి చూసి కాకుండా కేవలం తమ నాయకుడిని చూసి ఓటు వెయ్యాలని ప్రజలకు చెప్పడం చూస్తూనే ఉన్నాము. వ్యక్తి ఆరాధన చివరికి నియంతృత్వానికి దారి తీస్తుంది. ఇది ప్రజాస్వామ్య మనుగడకు చాలా ప్రమాదం. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమా దంలో పడటానికి అసలైన కారణాలను గుర్తించకుండా ప్రజా స్వామ్య పరిరక్షణ పేరుతో ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విద్యావంతులు చేసే ప్రయత్నాలు విజవంతం కావు,



-వెంపటి సైదులు
ప్రెసిడెంట్ బహుజన స్టూడెంట్స్ సంఘం
తెలంగాణ, హైదరాబాద్
సెల్: 6281309365

# అంబేడ్కర్‌పై పుస్తకాలు నేటికీ ప్రామాణికం

రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా, మంత్రివర్గ సభ్యుడిగా అంబేడ్కర్ చేసిన కృషి అనన్య సామాన్యమైనది. ఆయన రాజ్యాంగ భారాన్నంతా ఒక్కడే తన భుజస్కంధాలపై మోసాడు. రాజ్యాంగ పరిషత్తు సభ్యుడుగా అంబేడ్కర్ విశేషంగా శ్రమించి రాజ్యాంగం రచించటం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టం. నాటి కేంద్రమంత్రి టి.టి కృష్ణమాచారి ఒకమారు రాజ్యాంగ పరి షత్తులో మాట్లాడుతూ 'రాజ్యాంగ రచనా సంఘంలో నియ మితులైన ఏడుగురిలో ఒకరు రాజీనామా చేశారు. మరొకరు మరణించారు. వేరొకరు అమెరికాలో వుండి పోయారు. ఇంకొకరు రాష్ట్ర రాజకీయాలలో నిమగ్నులయ్యారు. ఉన్న ఒక్కరిద్దరు ఢిల్లీకి దూరంగా ఉన్నారు. అందువల్ల భారత రాజ్యాంగ రచనా భారమంతా డా.అంబేద్కర్ మోయవలసి వచ్చింది. రాజ్యాంగ రచన అత్యంత ప్రామాణికంగా వుంటుం దనటంలో ఏలాంటి సందేహం లేదన్నాడు. కేంద్ర మంత్రి మండలిలో న్యాయశాఖ మంత్రిగా వుండి 1951 అక్టోబరులో మంత్రి పదవికి రాజీనామా చేశాడు. ముఖ్యంగా సాంఘిక సంస్కరణలకు శ్రీకారం చుడుతూ అంబేడ్కర్ పెక్కు గ్రంథాలు వ్రాశాడు. 'ది ప్రాబ్లం ఆఫ్ ది రూపీ', 'ప్రొవిన్షియల్ డీ సెంట్ర లైజేషన్ ఆఫ్ ఇంపీరియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటీష్ ఇండియా', 'ది బుద్ధా అండ్ కార్ల్ మార్క్స్', 'ది బుద్ధా అండ్ హిజ్ ధర్మ' ప్రధానమైనవి. ప్రసిద్ధ రచయిత బెవెర్లి నికొలస్ డాక్టర్ అంబేడ్కర్ భారతదేశపు ఆరుగురు మేధావులలో ఒకరు అని ప్రశంసించాడు. మహామేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా, కీర్తిగాం చిన డాక్టర్ భీమారావ్ అంబేద్కర్ 1956 డిసెంబర్ 6 న కన్ను మూశాడు. భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్ష కునిగా, సంఘసంస్కర్తగా, మహామేధావిగా విఖ్యాతుడిగా పేరొం దారు. అంబేడ్కర్ స్మృతికి నివాళులర్పిస్తూ, ఆ మహనీయునికి 'భారతరత్న ' అవార్డును భారత ప్రభుత్వం ప్రకటించింది.

## బ్రిటిష్ సామ్రాజ్యంలోనే అంబేడ్కర్ పట్టు

భారతదేశంలో1919 మాంటేగ్ చేమ్స్ ఫర్డ్ సంస్కరణలు ఎలా పనిచేస్తు న్నాయో అధ్యయనం చేయడానికి, నూతన రాజ్యంగ సంస్కరణల కోసం సూచించేందుకు ఏర్పాటు చేసిన సైమన్ కమిషన్ భారతదేశాన్ని 1928లో పర్యటించింది. ఆ పర్యటన అనంతరం ఆ కమిటీ బ్రిటిష్ ప్రభుత్వానికి అందించిన నివేదికను చర్చించడానికి బ్రిటిష్ ప్రభుత్వం మూడు రౌండ్ టేబుల్ సమావేశాలను ఏర్పరచింది. ఈ సమావేశాలు 1930, 1931, 1932 లలో జరిగాయి. ఈ మూడు సమావేశాలకు అంబేద్కర్ హాజరు కాగా రెండవ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ తరపున గాంధీ హాజరు అయ్యారు. ఈ సమావేశాంలోనే గాంధీకి అంబేద్కర్‌కు మధ్య భేదాభిప్రాయాలు ఏర్పడ్డాయి. అంబేద్కర్ దళితులకు ప్రత్యేక నియోజక వర్గాలు ఇవ్వాలని పట్టుబట్టగా, అలా ఇస్తే హిందూ సమాజం విచ్ఛిన్నమవుతుందని



అందుకు గాంధి ఒప్పుకోలేదు. ఏకాభిప్రాయం కుదరక పోవడంతో రెండవ రౌండ్ టేబుల్ సమావేశం నుండి గాంధీ బయటకు వచ్చేసారు. 1932 లో రామ్సే మెక్ డోనాల్డ్ 'కమ్యూనల్ అవార్డు'ను ప్రకటించడం జరిగింది. దీని ప్రకారం దళితులకు ప్రత్యేక నియోజక వర్గాలు ప్రతిపాదించారు. ఈ ప్రకటన వెలువడే నాటికి గాంధి శాసనోల్లంఘన ఉద్యమంలో భాగంగా అరెస్ట్ అయి ఎరవాడ జైలులో ఉన్నారు. ఈ ప్రకటన గూర్చి తెలుసుకొని గాంధీ నిరాహారదీక్ష చేపట్టారు. అంబేద్కర్ పై నైతిక ఒత్తిడి పెరిగింది. చివరికి గాంధీకి అంబేద్కర్‌కు మధ్య పూనా ఒప్పందం కుదిరి కమ్యూనల్ అవార్డ్ కన్నా ఎక్కువ స్థానాలు ఉమ్మడి నియోజక వర్గాలలో ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. దీని తర్వాత గాంధి 'హరిజన్ సేవక్ సమాజ్' ఏర్పరచి అస్పృస్యత నివారణకు కృషి చేసాడు. అంబేద్కర్ ను కూడా ఇందులో భాగస్వామిని చేసాడు.. కాని అంటరానితన నిర్మూలనలో గాంధీకున్న చిత్తశుద్ధి మిగిలిన కాంగ్రెస్ నాయకులకు లేదు. దీనితో అంబేద్కర్ గాంధి ఉద్యమం నుండి బయటకు వచ్చి ప్రత్యేకంగా దళిత సమస్య పరిష్కారానికి ఆలిండియా డిప్రేస్సేడ్ క్లాస్ కాంగ్రెస్, ఆలిండియా షెడ్యూల్ కాస్ట్ ఫెడరేషన్ వంటి అనేక రాజకీయ పార్టీలను ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా దళితులను సమీకరించే ప్రయత్నం చేసారు. ఈ సందర్భంలో క్విట్ ఇండియా ఉద్యమం, ఆ తరువాత దేశ విభజనతో కూడిన స్వాతంత్య్రం రావడం జరిగాయి.



## చేవెళ్ల సభకు తరలివెళ్లిన కూకట్‌పల్లి బిఆర్ఎస్ నేతలు..

**కూకట్‌పల్లి, వెలుతురు:** కూకట్‌పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నేతలు శనివారం చేవెళ్ల లో తలపెట్టిన సభకు భారీగా తరలి వెళ్లారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేవెళ్ల నుంచి పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చేవెళ్లలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్య అతిథిగా ఏర్పాటు చేసిన సమావేశానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పిలుపు మేరకు కార్పొరేటర్ జూపల్లి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఏ.లక్ష్మీనారాయణ, పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతలు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మొగుళ్ల కనకా రెడ్డి, కొండూరు యాదగిరి, రాజు రెడ్డి, శోభా రెడ్డి ,టీ. పద్మ, కె.పద్మ తదితరులు భారీగా తరలి వెళ్లారు.

## ఖమ్మం 18వ డివిజన్లో ఆత్మీయ సమ్మేళనం

### మంత్రి తుమ్మలతో పాటు పాల్గొన్న ప్రతిభా రెడ్డి

**ఖమ్మం, వెలుతురు న్యూస్:**
ఖమ్మం టౌన్ లోని స్థానిక 18వ డివిజన్ లోని తుపాకుల శ్రీను గృహములో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఖమ్మం అభివృద్ధి ప్రదాత వ్యవసాయ మరియు చేనేత జౌళి పరిశ్రమల శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు వారితో పాటు పాల్గొన్న చల్లా ప్రతిభా






రెడ్డి వీరితో పాటు కూరపాటి ఉదయ్,చిలుకూరి ఉపేందర్, కృష్ణ, కృష్ణా రెడ్డి,శరత్,సలీమ్, చరణ్,మురళి,బాణోత్ శ్రీను,లక్ష్మణ్, మరియు పాల్గొన్న ముఖ్య నాయకులు..

## చేవెళ్ల అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

### - రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్..


**శేర్లింగంపల్లి, వెలుతురు:**
చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులు, 2వ రోజు హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని గంగారాం గ్రామం,సుబాష్ నగర్ మరియు ఇంజనీర్స్ ఎనక్లేవ్ నందు ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శేరిలింగంపల్లి అబజర్వర్,టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,



నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, ఎం.బి.సి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్, హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్, ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి సోదరి మరియు వారి తనయుడు జి.రాజ్ ఆర్యన్ రెడ్డి ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు హాఫీజ్ పెట్ డివిజన్ నాయకులు, అధ్యక్షులు, యువకులు, మహిళలతో కలిసి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలపాలని ప్రజలకు కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు. తెలంగాణ రాష్ట్రం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్దే ప్రధాన ఏజెండా గా ముందుకు సాగుతున్నారని, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు.

## ఏఎన్ఎం ఎండి ఆసియా ఆకస్మిక మృతిపై ఆర్ బి ఎస్ కే సంతాపం..

**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 13:**
ఆర్ బి ఎస్ కే దేవరకొండలో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న ఎండి. ఆసియా బేగం బ్రెయిన్ స్ట్రోక్ తో ఆకస్మిక మరణం పై తెలంగాణ ఆర్బీఎస్కే మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వలబోజు మోహన్ రావు అధ్యక్షుడు డాక్టర్ గుండా రవీందర్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కుమార్ కోశాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి సంతాపాన్ని ప్రకటించారు.. . మృతురాలు ఆసియా బేగం కుటుంబానికి ప్రభుత్వం తరపున పది లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఆర్బిఎస్కే లో పనిచేసే ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని గత ఎనిమిదేళ్ల నుండి కోరుచున్నా, గత ప్రభుత్వంస్పందించలేదన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వమైన ఆర్.బి.ఎస్.కె ప్రధాన సమస్యలను పరిష్కరించాలన్నారు.



# నిస్వార్థ ప్రజా సేవకుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్

**శేర్లింగంపల్లి, వెలుతురు:**
నిస్వార్థ ప్రజా సేవకుడు చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల సేవ కోసం నిరంతరం శ్రమించే నాయకుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శనివారం నియోజకవర్గ పరిధిలోని హైదర్ నగర్ డివిజన్ భాగ్యనగర్, హెచ్ఎంటి శాతవాహన నగర్, హెచ్ఎంటి హిల్స్, నాగార్జున హెూమ్స్, నిజాంపేట్ రోడ్, అల్లాపూర్ సొసైటీ కాలనీలలో స్థానిక నాయకులతో కలిసి ఆయన పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రజాసేవకై కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చారని మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు మాటలకు కాలం చెల్లిందన్నారు. తెలంగాణ ప్రజలను ఆ పార్టీ గ్యారెంటీ ల పేరు చెప్పి మోసం చేసిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నోటికొచ్చిన వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీకి ఈసారి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీ చేస్తానని చెప్పి ఇప్పుడు రేవంత్ రెడ్డి ఎందుకు మాట తప్పారని ఆయన నిలదీశారు. ఇక గత ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్ర ప్రభుత్వం నిధులతో గ్రామాల్లో పనులు చేపట్టి తానే నిధులు ఇచ్చినట్టుగా తప్పుడు ప్రచారం చేసుకున్నారని ఆరోపించారు. గ్రామాల్లోని రైతు వేదికలు, వైకుంఠధామాలు, అంతర్గత రోడ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి దన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిధులు పంపిస్తేనే కెసిఆర్ ఆ పనులన్నీ చేయగలిగారని అన్నారు. నరేంద్ర మోడీ నిబద్ధత కలిగిన నాయకుడని మరోసారి ఆయనను ప్రధానమంత్రిని చేయడానికి ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కుమార్ యాదవ్ కోరారు. 500 సంవత్సరాలుగా సాధ్యం కానీ అయోధ్య ఆలయాన్ని నిర్మించిన ఘనత నరేంద్ర మోడీ కి మాత్రమే దక్కుతుందన్నారు. నరేంద్ర మోడీ దేశ రక్షకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్యవర్గ సభ్యులు రవీందర్రావు, నరేష్, నవీన్ గౌడ్, వెలగల శ్రీనివాస్, కృష్ణంరాజు, శేషయ్య, అరుణ్, వేణుగోపాల్ యాదవ్, కేశవ్ సీతారామరాజు, వీరాచారి, ఎం.కె దేవ్, సునీల్ రెడ్డి, వీరు యాదవ్, నాగరాజు కృష్ణ, బాలాజీ, నర్సింగ్, సైదమ్మ , జ్యోతి, దుర్గ రాజేశ్వరి, డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర ,జిల్లా పద అధికారులు, బీజేవైఎం, మహిళా మోర్చా నాయకురాలు, తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు.



# కిశోర బాలికల శిక్షణ కార్యక్రమం

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 13 (వెలుతురు):** కిషోర బాలికల శిక్షణ కార్యక్రమం శంకర్పల్లి మండలంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎమ్ వి ఎఫ్ స్టేట్ కో ఆర్డినేటర్ భాస్కర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లలకు ఆంక్షలు అడ్డంకులు వారిని చిన్నచూపు చూసి విధానం ఉంది. తరతరాల నుండి ఆడపిల్లల పట్ల చిన్నచూపు మరియు వారితో ఏమి కాదని భావన వారు అలాగే ఉండాలి చెప్పు చేతుల్లో ఉండాలి అనే ఆచారం వారిని అనగా తొక్కే ప్రయత్నం జరుగుతున్నది కాబట్టి ఆడపిల్లను బాగా చదువుకొని దురాచారాలను ఈ వ్యత్యాసాలను దూరం చేసి ముందుకు వెళ్లాలని తెలిపారు. అదేవిధంగా కిషోర బాలికలు ఇంటర్ డిగ్రీ విద్యార్థులు ప్రతినెల గ్రామాలలో సమావేశం ఏర్పాటు చేసుకుని చర్చించాలి. వారు సంఘముగా ఏర్పడి జండా కార్యక్రమాలు మిగతా కార్యక్రమాలు నిర్వహించాలి. ఐదు గ్రామాల కిషోర్ బాలికలతో మండల స్థాయి కమిటీ తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమైక్య (టి ఎ ఎస్ ఎస్ ) గ్రామానికి ఇద్దరి పిల్లలతో మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. మౌనిక గోపులారం సుష్మ , కాకర గుట్ట తాండ మానస, పొద్దుటూరు భాను, మహారాజ్పేట్ గౌతమి, పావని, భవ్య, పర్వేద లావణ్య, సంజన, ఎల్వర్తి కీర్తి, స్వాతి జన్వాడ రజిత పిల్లిగుండ్ల అలవేలు, మానస దంతాన్ పల్లి, కమిటీగా ఎన్నుకోవడం జరిగింది.








# భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా బండ మధుకర్ రెడ్డి

**వెలుతురు న్యూస్, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన బండ మధుకర్ రెడ్డి. యాదాద్రి జిల్లా రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన బండ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధిస్తుందని మళ్లీ మోడీ ప్రధాని అవుతాడు కాబట్టి భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గెలుపు కోసం సాయి శక్తుల కృషి చేస్తానని పార్టీని బలోపేతానికి అంచలంచెలుగా ముందుకి తీసుకెళ్తానని తెలియజేస్తున్నాను. నాపై నమ్మకంతో నియమించిన జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ కి ప్రత్యేక ధన్యవాదాలు. నా నియామకానికి సహకరించిన దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ, మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య, వనం అంజయ్య, దావనూరు వెంకటేశం, ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

## చాయ్ పే చర్చ నిర్వహించిన జహీరాబాద్ బీజేపీ సోషల్ మీడియా టీం

**జహీరాబాద్, 13 ఏప్రిల్, వెలుతురు :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో జహీరాబాద్ బిజెపి సోషల్ మీడియా టీం, సోషల్ మీడియా నాయకులు పట్టణ బిజెపి పార్టీ నాయకులు పి. హరీష్ సంగారెడ్డి జిల్లా బిజెపి ఐటీ సోషల్ మీడియా కో కన్వీనర్ ఆధ్వరంలో చాయ్ పై చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ, బలోపేతానికి ప్రతి బిజెపి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో బి బి పాటిల్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో



సంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి అల్లాడి బక్కయ్య గుప్త, బీజేపీ మాజీ జనరల్ సెక్రటరీ రాఘవేంద్ర నాయక్ జహీరాబాద్ బీజేపీ అసెంబ్లీ బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ పురుషోత్తం, జహీరాబాద్ అసెంబ్లీ బిజెపి సోషల్ మీడియా కో కన్వీనర్, సతీష్ ,జహీరాబాద్ అసెంబ్లీ సోషల్ మీడియా –కో –కన్వీనర్ , జగన్ , జహీరాబాద్ టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ సంతోష్, జర సంఘం మండల్ సోషల్ మీడియా కన్వీనర్ రమేష్, మొడంపల్లి మండల్ ప్రకాష్, నెలకల్ మండల్, రమేష్, సచిన్, నవీన్, కార్తీక్, భాగ్యరం, రమేష్ వివిధ పార్టీ నాయకులు మరియు నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగింది.

## అమ్మవార్ల దీవెన అందరం సల్లగుండాలి

**- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**మహంకాళి పోచమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట రూరల్, వెలుతురు ఏప్రిల్13:** సిద్దిపేట నియోజకవర్గం లోని నంగునూర్ మండలం తిమ్మాయ్ పల్లి గ్రామం లో మహంకాళి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట బాషాయ్ గూడెం లో ని పోచమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం లో మాజి



మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా అమ్మవార్ల దయ తో అందరం చల్లగా ఉండాలని మనం చేసే ప్రతి కార్యం లో మంచి జరగాలని కోరుకున్నారు ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గ్రామ ప్రజలు హరీష్ రావుని సన్మానించారు.



# కాంగ్రెస్ వి అమలు కానీ హామీలు...

## కూకట్‌పల్లిలోని బోయిన్పల్లి రోడ్ షోలో ఈటల రాజేందర్ ...

**కూకట్‌పల్లి, వెలుతురు:** అమలుకు వీలుకాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తుందంటూ కాంగ్రెస్ పార్టీపై మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బోయిన్పల్లిలోని జీవీస్టీ కార్యాలయం నుండి దుబాయ్ గేట్ వరకు బిజెపి నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ తనది కాకపోతే ఢిల్లీ దాకా దేక మన్నట్టు కాంగ్రెస్ హామీలు ఇచ్చిందన్నారు. మహిళలకు 2500 రూపాయలు ఇస్తానని 2 వేలు ఉన్న పెన్షన్ 4 వేలు చేస్తానని కళ్యాణలక్ష్మికి లక్ష రూపాయలతో పాటుగా తులం బంగారం ఇస్తానని చెప్పి ఇలా సాధ్యం కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి హామీలు ఇస్తున్నప్పుడు ఖజానా చూసుకొని ఇవ్వాలని అన్నారు. ఇప్పుడు వచ్చి లంకెబిందెలు ఉన్నాయి



అనుకుంటే కెసిఆర్ చిప్ప చేతికి ఇచ్చాడు అని హామీలు అమలు చేయకుండా తప్పించుకోవాలని చూస్తున్నారని ప్రభుత్వం పై మండిపడ్డారు. రాష్ట్రంలోనే హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ దేశం వ్యాప్తంగా ఎన్నికల వేళ ఇస్తున్న హామీలను ఏ విధంగా నెరవేరుస్తుందని ఈటల రాజేందర్ ప్రశ్నించారు. మోదీకి నాలుగు వందల సీట్లు వస్తాయని ప్రజలే చెబుతున్నారని అన్నారు. 40 సీట్లు వచ్చే కాంగ్రెస్ ఎలా అధికారంలోకి వస్తుందని ప్రశ్నించారు.

రేవంత్ మాయ మాటలు నమ్మొద్దని ప్రజలకు సూచించారు. ఈసారి బీజేపీ 12 ఎంపీ సీట్లు గెలుస్తున్నామని అన్నారు. ఎన్నికలకు ఇంకా 30 రోజుల సమయం మాత్రమే ఉందని మోదీ ప్రధాని కావాలని మద్దతు తెలుపుతూ రాజీ పడకుండా పనిచేస్తున్న ప్రతి ఒక్క బిజెపి కార్యకర్తకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. సుభిక్ష సుస్థిర ప్రశాంతమైన దేశం కోసం మోదిని గెలిపించాలని కోరారు. ప్రధాని మోడీతో మాట్లాడి మల్కాజ్గిరి నీ అభివృద్ధి చేస్తానని అందుకు ఓటు వేసి తనని గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్‌లో మెగా వెహికల్


# తనిఖీలు నిర్వహించిన పోలుసులు




**సరిఅయినా పత్రాలు లేని 130 వాహనాలు పట్టుకొన్న పోలీసులు**

**జహీరాబాద్, 13 ఏప్రిల్, వెలుతురు :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో జిల్లా ఎస్పీ ఆదేశాను సారం డిఎస్పి ఆధ్వర్యంలో పట్టణ సీఐ ఆర్. రవి తమ సిబ్బందితో కలిసి ద్విచక్ర వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాల తనఖీలో భాగంగా సరి అయిన పత్రాలు లేని 130 ద్విచక్ర వాహనలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా మైనర్లకు మోటార్ వాహనాలను ఇవ్వరాదని, ఇచ్చిన ఏడల తలిదండ్రులపై చట్టరీత్యా కఠినమైన చర్య తీసుకొనబడునని హెచ్చరించారు. పట్టుబడ్డ 130 వాహనాలకు సంభందించి సరిఅయినా పత్రాలు సమర్పించిన వారి యొక్క వాహనాలను వదిలివేయడం జరుగుతుందన్నారు , సరిఅయిన పత్రాలు లేని వాహనాలను ఫైన్ వేయడం జరుగుతుందని వెల్లడించారు.





# ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో
# ఉచిత కోచింగ్ ఏర్పాటు చేయాలి

## - ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్

**కరీంనగర్, వెలుతురు, ఏప్రిల్ 12:**
అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 20వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ ఎప్ సెట్ – నీట్ పరీక్షను నిర్వహిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ తెలిపారు శనివారం నాడు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో మోడల్ ఎప్ సెట్ – నీట్ పరీక్షల పోస్టర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ రాష్ట్ర కార్యాలయంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాల నుంచి మోడల్ ఇంజనీరింగ్, నీట్ ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నామని ఈ మోడల్ పరీక్షలు విద్యార్థులకు పరీక్షల పట్ల అవగాహన తెలియజేస్తూ.. భయాన్ని పోగొడుతుంది. ప్రభుత్వం ఎప్ సెట్ నీట్ ప్రవేశ పరీక్షల కోసం ప్రభుత్వ కళాశాలల్లో ఉచిత క్లాసులు నిర్వహించాలని రెండు సంవత్సరాల నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎప్ సెట్ – నీట్ ప్రవేశ పరీక్ష కోచింగ్ ఎత్తివేశారని దీంతో విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో కోచింగ్ తీసుకునే పరిస్థితి వచ్చిందని, వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కూడా ఉచిత కోచింగ్ ఏర్పాటు చేసి పేద మధ్య తరగతి విద్యార్థులకు ఎప్ సెట్ ,నీట్ కోచింగ్ అందుబాటులో తీసుకురాగలనీ ,ప్రైవేట్ ,కార్పొరేట్




జూనియర్ కళాశాలలు , ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల వారు ఎప్ సెట్– నీట్ కోచింగ్ పేరుతో విద్యార్థుల వద్దనుండి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని, కనీసం ఎక్కడ కూడా సరిపడ వసతి సౌకర్యం కల్పించడం లేదని, అనుమతి లేకుండా అనేక ప్రైవేట్ కళాశాలల్లో, కోచింగ్ సెంటర్లను నిర్వహిస్తున్న అధికారులు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని , ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 20వ తేదిన నిర్వహించే మోడల్ ఎప్ సెట్ మరియు నీట్ పరీక్ష విజయవంతానికి విద్యార్థులు కృషి చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉచిత కోచింగ్ ఇవ్వాలని మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ గ్యార క్రాంతి, గ్యార నరేష్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు చైతన్య యాదవ్ పాల్గొన్నారు.





# భువనగిరి గడ్డపై
# కాంగ్రెస్ జెండా ఎగురవేసి తీరుతాం

### కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంటు ఇన్చార్జి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
### చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం
### ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**వెలుతురు, యాదగిరిగుట్ట:**
భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసి తీరుతామని భువనగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలు అన్నారు. యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో
శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఫంక్షన్ హాల్లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకొరకై ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి,మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ,భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి,డిసిసి అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇన్చార్జి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య లు మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అప్పుల ఊబిలో ముంచిన బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు కాకతప్పదని అన్నారు. తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాకారాన్ని నెరవేర్చిన సోనియమ్మ కు మనమంతా ఋణపడి ఉండాలని సూచించారు.నూతన ప్రభుత్వం లో ఇప్పటికే ఐదు గ్యారెంటీలను అమలు చేసుకున్నామని త్వరలో మిగిలిన ఒక్క గ్యారెంటీని కూడా అమలు చేస్తామన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని రాబోయే పార్లమెంటు ఎన్నికలలో భువనగిరి ఎంపిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. భువనగిరిలో అత్యధిక మెజార్టీతో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయమని అన్నారు .కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. బిఆర్ఎస్ కనుమరుగు కాక తప్పదని అన్నారు. బిజెపి మాయమాటలు చెప్పి ప్రజలను సమస్యల పాలు చేస్తుందని అన్నారు.

బిజెపి మాయమాటలు నమ్మవద్దని కోరారు. బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని అన్నారు భువనగిరి నుంచి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలిస్తేనే ఢిల్లీలో పోరాడి భువనగిరి ప్రాంతానికి కావాల్సిన నిధులను సాధించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆలేరు నియోజక వర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరువుకు కాంగ్రెస్ కారణం కాదు..

## రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టింది బీఆర్ఎస్ పార్టీనే.....

### టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి గాడిపల్లీ శ్రీనివాస్ రెడ్డి

**సిద్దిపేట టౌన్, వెలుతురు ఏప్రిల్13:**
ప్రకృతిని అడ్డుపెట్టుకొని బిఆర్ఎస్ పార్టీ కరువు రాజకీయం చేస్తుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి గాడిపల్లి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరువు రావడానికి కాంగ్రెస్ పార్టీ కారణమని బిఆర్ఎస్ నేతలు విమర్శించడం దారుణం అన్నారు. కరువును కూడా రాజకీయం చేయడం సిగ్గుచేటు అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు వాస్తవాలకు విరుద్ధంగా మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే గ్యారెంటీలను అమలు చేస్తున్నామన్నారు గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు జమ చేయడానికి ఇంత సమయం పట్టేదో ఆలోచించాలి అన్నారు.

మాజీ సీఎం కేసీఆర్ అనాలోచిత నిర్ణయాల వల్ల అప్పుల పాలైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని పాలించిన పది సంవత్సరాలు కాలంలో 7 లక్షల కోట్లు అప్పు చేశారన్నారు ఎన్ని సమస్యలు ఎదురైనా రైతా%శీ%గానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు దేశానికి స్వాతంత్ర్యం సాధించిన కాంగ్రెస్ పార్టీ అనంతరం దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వాలను ఏర్పా టు చేసి పంచవర్ష ప్రణాళికల ద్వారా అనేక ప్రాజెక్టులు ఫ్యాక్టరీలు నెలకొల్పి వ్యవసాయం ఉద్యోగావకాశాలు కల్పించిందన్నారు దేశానికి సుస్థిర ప్రభుత్వాలను అందించి దేశా భివృద్ధి దేశ రక్షణ ప్రజా సంక్షేమానికి సాహోసపేతమైన నిర్ణయాలు తీసుకుందన్నారు. కౌలుదారుల రక్షణ చట్టం ద్వారా రైతు కూలీలు వారు పండించే భూములకు వారినే యజమానులను చేసిన ఘనత కాంగ్రెస్కే దక్కిందన్నారు. బ్యాంకుల జాతీయీకరణ ద్వారా ఒకప్పుడు సంపన్నులకే అందుబాటులో ఉన్న బ్యాంకు సేవలను పేద వారికి అందుబాటులోకి తెచ్చిందన్నారు అనేక ప్రైవేటు కంపెనీలను జాతీయీకరణ చేసి పబ్లిక్ రంగ సంస్థలను ఏర్పాటు చేయడం ద్వారా ఉత్పత్తిని పెంచి ఉద్యోగావకాశాలు కల్పించి దేశాభివృద్ధికి బాటలు వేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు దేశ సమగ్రత కోసం ఇందిరాగాంధీ రాజీవ్‌గాంధీ ప్రాణత్యాగం చేశారన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం యువకులు నిరుద్యోగులు ఆత్మార్పణ చేసుకుంటే చలించిపోయి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారన్నారు అలాంటి త్యాగధనుల తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా కల్వకుంట్ల కుటుంబం మార్చిందన్నారు గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని శాఖల్లో అవినీతి తారాస్థాయికి చేరిం దన్నారు. ధరణి వల్ల భూరికార్డుల్లో పేరు లేని బాధితులు కాళ్లరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగి లంచాలు ఇచ్చు కోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యా లయాల్లో లంచాలు ఇస్తేనే భూములు రిజిస్ట్రేషన్ అవుతు



న్నాయన్నారు. మామూళ్లు ముట్టజెబితేనే ఇండ్ల నిర్మాణాలకు పర్మిషన్‌లు లేఅవుట్ పర్మిషన్‌లు వస్తున్నాయ న్నారు.

అవినీతి అక్రమాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రా న్ని కొల్లగొట్టి గుల్ల చేసిందన్నారు. కమీషన్ ఇవ్వనిదే కాంట్రాక్టర్ పనులు చేయలేని దౌర్భాగ్యం నెలకొందన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగి వేసారి అవినీతి అక్రమాలు దౌర్జన్యాల నుంచి విముక్తి కోసం ఇన్నాళ్లు ఎదురు చూశారని కాంగ్రెస్ రూపంలో వారి కష్టాలు కడతేరుతాయని ప్రగాఢంగా విశ్వసిస్తున్నారన్నారు.



# బీబీ పాటిల్ సమక్షంలో
# బిజెపిలో భారీ చేరికలు

### ఈ పదేళ్లలో జహీరాబాద్‌ను అభివృద్ధి చేసుకున్నాం
### మరోసారి ఎంపీ అయ్యాక పెండింగ్ పనులు పూర్తి
### బిజెపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్

**జహీరాబాద్, 13 ఏప్రిల్, వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలంలో చేరికలు ఊపందుకున్నాయి. ఎంపీ బీబీ పాటిల్ సమక్షంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి 150 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ మాట్లాడుతూ.. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో గత పది సంవత్సరాలుగా అభివృద్ధి చేసుకున్నామని, జాతీయ రహదారులు, రైల్వే లైన్, కేంద్రీయ విద్యాలయం, తదితర అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని తెలిపారు. పరిశ్రమలు తీసుకువచ్చి ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. జహీరాబాద్ లో పెండింగ్ పనులు పూర్తి కావాలంటే తనకు ఎంపీ గా మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. నాయకులు జనార్ధన్ రెడ్డి, ఓంకార్ యాదవ్, జగన్నాథ్, మల్లికార్జున పాటిల్, శ్రీనివాస్ నాయుడు, శ్రీకాంత్ పాటిల్, రాహుల్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం కల్పించిన హక్కులు సద్వినియోగం చేసుకొని
# ఉత్తమ పౌరులుగా ఎదగాలి

### ఏ. ప్రదీప్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, ఎస్ చందన అదనపు జూనియర్ సివిల్ జడ్జి

**వెలుతురు న్యూస్: యాదాద్రి జిల్లా:**
రామన్నపేట డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం లోని హక్కులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ప్రదీప్ కోరారు. శనివారం మండల పరిధిలోని జనంపల్లి తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల/కళాశాల లో జరిగిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మొదట డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం రాక ముందు బాలికలకు







చదవుకునే అవకాశం లేదని, స్వాతంత్రానంతరం భారత రాజ్యాంగం లో కల్పించిన ప్రాథమిక హక్కుల ప్రకారం ప్రతి భారతీయుడు చదువుకునే అవకాశం కల్పించారని ఆయన తెలిపారు. ముఖ్యంగా బాలికలకు ఉచిత విద్య అందించాలని నిర్ణయించారని దానిని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాలికలు చదువు తప్ప మరే ఆలోచన లేకుండా భవిష్యత్తును నిర్ణయించుకోవాలని ఆయన సూచించారు. నేటి విద్యార్థులు, యువత ఆన్ లైన్ లో అవసరం లేని వాటి జోలికి వెళ్ళి, జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆయన అన్నారు.
విశిష్ట అతిథిగా విచ్చేసిన అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్. చందన మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే పుస్తకాలతో పాటు దేశ నాయకులు జీవిత చరిత్రను, కరెంట్ ఎఫైర్స్, జనరల్ నాలెడ్జ్ లాంటి పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ చెప్పినట్లు కలలు కనండి, ఆ కాలంలోనే నిజం చేసుకోండని ఆమె విద్యార్థులను కోరారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం డి మజీద్, వైస్ ప్రెసిడెంట్ లింగయ్య, ప్యానల్ & రిటైనర్ న్యాయవాదులు మామిడి వెంకట్ రెడ్డి ,దంతూరి సత్తయ్య, డేవిడ్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యులు స్వామి, సీనియర్ న్యాయవాది జగతయ్య, బార్ అసోసియేషన్ కల్చరల్ కార్యదర్శి శ్రావణ్ కుమార్, పారా లీగల్ వాలంటీర్ కొడారి వెంకటేష్, పాఠశాల/కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ స్మిత మేడం, మండల న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది సాయిదీఫ్ , కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టిఎస్ఓ ఫలితాల్లో
# శ్రీ చైతన్య ప్రభంజనం

**తూప్రాన్ వెలుతురు ఎప్రిల్,13:**
ఐ.ఎన్.టి.ఎస్.ఓ 2023–24 తుది ఫలితాల్లో తూప్రాన్ లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు మొత్తం 383 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్ లు, గోల్డ్ మెడల్ సాధించారు. వీరిలో 4వ తరగతి విద్యార్థి జీ.విక్ష మొదటి బహుమతిగా



ట్యాబ్, 2వ బహుమతిగా హెర్రి కటారియా వాచ్ ను గెలుచుకున్నారు. 3వ బహుమతిగా ఎస్.శ్రీకర్ రెడ్డి,కట్టి చరన్ లు వాచ్ గిఫ్ట్ సాధించారు. 4వ బహుమతిగా పి.యశస్విని, 5వ బహుమతిగా టి.నందిని, పి.శ్రీరాం లు గెలుచుకున్నారు.

అలాగే 3 ప్రత్యేక బహుమతులు, 32 కన్సోలేషన్ బహుమతులను గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి జోన్ ఏజిఎం రమణరావు, జోన్ కో ఆర్డినేటర్ జైపాల్ రెడ్డి, ప్రిన్స్ పాల్ రామకృష్ణ రావు, డీన్ నవీన్, సి – ఇంఛార్జి అశోక్ ఉపాధ్యాయులు బహుమతులు సాధించిన విద్యార్థుల ను అభినందించారు.

### జహీరాబాద్ టౌన్ సీఐ ఆర్. రవి నేతృత్వంలో

# పోలీసుల స్పెషల్ డ్రైవ్

**వాహనం నడుపే సమయంలో డ్రైవింగ్ లైసెన్స్, వెహికల్ కు సంబదించిన డాకుమెంట్స్ వెంట యుండాలి**

**వాహనదారులకు ఒక నెల గడువు ఇచ్చిన పోలీస్ అధికారులు**

**లేనిచో వెహికిల్ సీజ్ చేసి చట్టపరమైన తగు చర్యలు తీసుకొబడును**

**జహీరాబాద్, 13 ఏప్రిల్, వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో శనివారం పట్టణ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజబోయిన రవి నేతృత్వంలో జహీరాబాద్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రన మరియు పలు అంశాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వాహనదారులు తమ వెహికల్ పై వెళుచున్న సమయంలో డ్రైవింగ్ లైసెన్స్ మరియు వెహికల్ కు సంబదించిన డాకుమెంట్స్ వెంట పెట్టుకోవాలని సూచించారు. మైనర్లకు మోటార్ సైకిల్ ఇవ్వరాదు. ఇచ్చిన యెడల తలిదండ్రులపై 304– II IPC క్రింద కేసు నమోదు చేయబడునని వెల్లడించారు. నంబరు ప్లేట్ లేని మోటార్ సైకిల్ రోడ్లపై నడుపరాదు. నడిపినచో వెహికల్ సీజ్ చెయ్యబడుతుందని హెచ్చరించారు. ఆక్సిడెంట్ జర్గిన ప్రదేశంలో ఎట్టిపరిస్థితులల్లో గుమ్మిగూడ రాదు, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. రోడ్డులపై అడ్డగోలుగా ఆటోలు నిల్పరాదు, ఆటో డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్, వెహికల్ డాకుమెంట్స్ వెంట పెట్టుకోవాలన్నారు. ఎవరివద్దనైతే డ్రైవింగ్ లైసెన్స్, వెహికిల్ కు సంబంధిన డాకుమెంట్స్ లేనిచో వారు ఒక్క నెల రోజుల లోపు అన్ని డాక్యుమెంట్లు సమకుర్చుకోవాలని సూచించారు. తర్వాత వెహికిల్ వెంట డ్రైవింగ్ లైసెన్స్, వెహికిల్ కు సంబంధిన డాకుమెంట్స్ లేనిచో వెహికిల్ సీజ్ చేసి చట్టపరమైన తగు చర్యలు తీసుకొబడునని తెలిపారు. రోడ్లపై రాష్ డ్రైవింగ్ చేయ్యరాదు, బుల్లెట్ వాహనాలకు హై సౌండ్ కల్గిన సైలెన్సరులు పెట్టరాదు, పెట్టినచో వెహికిల్ సీజ్ చెయ్యబడుతుందని హెచ్చరించారు. జహీరాబాద్ పరిదిలోని ధాబాలు, హెూటళ్ళు రాత్రి 11:30 గంటలలోపు మూసివేయ్యాలి లేనిచో చట్టపరమైన తగు చర్యలు తీసుకొబడునని తెలిపారు. కాలనీలో అనుమానస్పదంగా ఎవరైనా అగుపడ్తే వెంటనే 100 డయల్ కు ఫోన్ చేసి తెలియజేయాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమతంగా వుండాలి, ఫోన్ కాల్ చేసి ఓ.టి.పి అడ్గినచో ఎట్టి పరిస్థితులలో చెప్పరాదని తెలిపారు.




## 100 రోజుల్లోనే అభివృద్ధి పథకంలోకి

**దేవరకొండ వెలుతురు ఏప్రిల్ 13:**
దేవరకొండలో ఎమ్మెల్యే బాలు నాయక్ గారి అధ్వర్యలో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర సర్పంచ్ ల ఫోరమ్ మహిళా అధ్యక్షురాలు, స్టేట్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, భారత్ జోడో యాత్రీ. టీపీసీసీ ప్రచార కమిటీ ఎక్సక్యూటివ్ మెంబర్ జూలూరి ధనలక్ష్మి బాల్ నారాయణా గౌడ్ ధనలక్ష్మి





మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథకంలోకి తీసుకెళ్లేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి మాజీ మంత్రి జానారెడ్డి ఎమ్మెల్యే బాలు నాయక్ నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి పిసిసి సభ్యులు శంకర్ నాయక్ జెడ్పిటిసిలు ఎంపీపీలు ఎంపీటీసీలు మాజీ సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు

### ఉద్యోగుల సస్పెండ్‌కు కారణమైన హరీష్ రావు

# వెంటనే రాజీనామా చేయాలి

**డీసీసీ ప్రదన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్**

**- సస్పెండ్ అయిన ఉద్యోగుల ఉసురు హరీష్ రావుకు తగులుద్ధి**

**- ఓట్ల కోసం జిల్లాకు చెడ్డ పేరు తెస్తున్న వైనం**

**సిద్దిపేట రూరల్, వెలుతురు ఏప్రిల్13:**
సిద్దిపేటలో మొన్న ఉద్యోగులతో ఎన్నికల కోడు ఉల్లంగించి సమావేశం పెట్టడంతో 106మంది ఉద్యోగులను ఎన్నికల కమిషన్ సస్పెండ్ చేసినందుకు కు కారణం అయినా ఏమ్మెల్యే హరీష్ రావుకు వారి కుటుంబాల ఉసురు తప్పకుండ తగులుతుందని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం



నాగరాజ్ యాదవ్ అన్నారు ఓట్లకోసం హరీష్ రావు ఉద్యోగుల జీవితాలు ఫణంగా పెట్టి ఎన్నికల కోడ్ ఉండగా ఎలా సమావేశం పెడతారని మండిపడ్డారు హరీష్ రావు కొంత మంది అధికారులతో కలిసి అమాయకులైన చిరు ఉద్యోగులను బెదిరించి ప్రలోభ పెట్టి బలవంతంగా సమావేశానికి పిలిపించి సస్పెండ్ కు కారణమయ్యారన్నారు .గతంలో కూడా మెజారిటీ ఓట్ల కోసం కొంత మంది అధికారులతో ఎన్నికల రోజు దొంగ ఓట్లు వేయించుకున్నాడని ,లక్ష ఓట్ల మెజారిటీ ఓ బోగస్ అన్నారు ఉద్యోగులరా హరీష్ రావు ట్రాప్ లో పడి మోసపోవద్దన్నారు.ఈ 106 మంది ఉద్యోగుల సస్పెండ్ తో రాష్ట్రంలోని సిద్దిపేట జిల్లాకు చెడ్డపేరు తెచ్చారని హరీష్ రావు పై మండిపడ్డారు.ఈ సస్పెండ్ కారణమైన హరీష్ రావు బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు భారీ మెజారిటీ తో గెలుస్తాడని ధీమా వ్యక్తం చేసారు.
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ నాయకులు ఏనుమట్ల శ్రీనివాస్ రెడ్డి తాళ్లపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పాలనలో దళితులకు రక్షణ లేదు...

**రాజ్యాంగం కల్పించిన దళితుల హక్కుల పరిరక్షణ కోసం దళిత వాడలో పల్లెనిద్ర.**

**డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్**

**వెలుతురు యాదగిరిగుట్ట ( మల్లిగూడెం) ఏప్రిల్ 13:**
గత పది సంవత్సరాలుగా బీజేపీ ప్రభుత్వం దళితులకు చేసింది శూన్యం. బిజెపి పాలనలో దళితులకు రక్షణ లేదు. రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కొరకు దళిత జాతి చైతన్యవంతం కావాలి అని డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) శుక్రవారం రోజున యాదగిరిగుట్ట మండలం మల్లిగూడెం గ్రామంలో దళితవాడలో పల్లెనిద్రలో భాగంగా దళిత వాడలో డప్పులతో కాలనీలో ఊరేగింపు నిర్వహించి కూడలి వద్ద సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ బిజెపి మోడీ నేతృత్వంలో అధికారంలోకి వచ్చాక దేశంలో మత సామరస్యం తీవ్రంగా దెబ్బతింది. దళితుల పైన దాడులు పెరిగినాయి. లౌకిక దేశాన్ని హిందూ రాజ్యాంగ మార్చడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం శరవేగంగా పావులు కదుపుతుంది..

దళితులపై దాడులకు అంతే లేదు. అంతేగాక మోడీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలన్నిటిని తన గుప్పట్లోకి తీసుకుంది. స్వతంత్ర న్యాయవ్యవస్థ అస్తిత్వం కూడా ప్రమాదంలో పడింది. ఆర్ఎస్ఎస్ కన్ను సన్నుల్లోని బిజెపి పదేండ్ల పరిపాలనలో దేశం సరిహద్దు ఉద్రిక్తతలు, దేశంలోపల మత విద్వేషాలు, గ్రామాల్లో కుల ఘర్షణలు మినహా బిజెపి దేశ ప్రజలకు చేసింది ఈసమంతా మేలు జరగలేదు. పైగా దేశ ప్రజలందరి గుండెకాయ లాంటి భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి పూనుకుంది.రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి ఒక పథకం ప్రకారంగా సకల ప్రయత్నాలు ప్రారంభించింది. 400 సీట్లు పార్లమెంట్లో గెలిస్తే భారత రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేస్తామని కర్ణాటక బిజెపి ఎంపీ అనంత హెగ్డే వ్యాఖ్యానించాడు. ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా మళ్ళీ






అధికారులకు రావాలని చూస్తున్నా బిజెపిని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దళితులు ఓడించాలని ఆయన అన్నారు.ఆర్టికల్ 370, సిఏఏ, ట్రిపుల్ తలాక్, యూనిఫామ్ సివిల్ కోడ్ లాంటి అనైతిక చర్యలు లౌకిక భారత అస్తిత్వానికే ప్రమాదం.
ఒక్క నీటిపారుదల ప్రాజెక్టు లేదు, విద్య , వైద్య రంగాల్ని మెరుగుపరిచిన దాఖలాలు ఎక్కడా లేవు. 2014 ఎన్నికల ముందు పదివేల కోట్లు ఖర్చు పెట్టి అబద్దాలు మాయలు మ్యాజిక్కులతో మోడీని అధికార పీఠం ఎక్కించిన అంబానీ , అదానీలకు పవర్ లోకి వచ్చిన వెంటనే ఆయిల్ కంపెనీలు, సీపోర్ట్ లు, ఎయిర్పోర్టులు విద్యుత్ ప్రాజెక్టులు, రైల్వేలు , రోడ్లు టోల్ గేట్లతో సహా అనేక ప్రభుత్వ సంస్థలు,కట్టబెట్టి మోడీ తన కృతజ్ఞత చాటుకున్నాడు. ఆఖరికి పోర్టులు కూడా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళితే ధనార్జనే ధ్యేయంగా స్మగ్లింగ్ , మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి అనైతిక చర్యలకు దేశం తలుపులు తెరిచినట్టే.
నోట్ల రద్దుతో దేశాన్ని అల్లకల్లోలం చేశారు. కరోనా సమయంలో ప్రజల్ని గాలికొదిలేశారు. కార్మిక చట్టాలు, రైతు చట్టాలతో రైతులను సామాన్యులను అష్టకష్టాలు పెట్టారు. ఆర్థిక వ్యవస్థ కుంటుబడింది. జీడీపీ ఘోరంగా పడిపోయింది.
నిత్యావసర వస్తువుల ధరలు అందనంత ఎత్తుకి ఎదుగుతూ సామాన్యుడి బతుకు భారమైందని అన్నారు.ఈ సమావేశంలో తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాశపాక దయాకర్, ఎర్రోళ్ల లింగస్వామి, సిపిఐ మండల పార్టీ కార్యదర్శి కల్లపల్లి మహేందర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, డిహెచ్పిఎస్ జిల్లా నాయకులు ఇంజ హేమలత, భాగ్యమ్మ, బోదాసు స్వామి, గద్దం లక్ష్మయ్య, అధిక సంఖ్యలో పాల్గొన్న మల్లిగూడ గ్రామస్తులు..





# అక్రమ వడ్డీ ఫైనాన్స్ వ్యాపారస్తులపై పోలీసుల దాడులు

**పోలీస్ కమిషనర్ అనురాధ ఐపిఎస్**

**- జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో దాడులులి**

**-38 కేసులు నమోదు**

**-సీజ్ చేసిన డబ్బులు,1,21,27,120/- -490 డాక్యుమెంట్లు స్వాధీనం**

**-13 కేజీల సిల్వర్**

**-70 తులాల బంగారు ఆభరణాలు**

**- సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం**

**- ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన నిబంధనలకు లోబడి ఫైనాన్స్ నిర్వహించాలి.**

**సిద్దిపేట రూరల్, వెలుతురు ఏప్రిల్13:**
జిల్లాలో అనుమతులు లేకుండా అక్రమ వడ్డీ వ్యాపారం ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై శనివారం రోజున జిల్లా వ్యాప్తంగా పోలీసులు 24 టీమ్ ల గా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్రమ వడ్డీ వ్యాపారాం ఫైనాన్స్ నిర్వహిస్తున్న 38 కేసులు నమోదు సీజ్ చేసిన డబ్బులు,1,21,27,120/-490 డాక్యుమెంట్లు స్వాధీనం 13 కేజీల సిల్వర్ 70 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని అనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహించిన అధిక వడ్డీలతో సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ అనురాధ హెచ్చరించారు
ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ
ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ప్రజలు తమకున్న ఉన్న అత్యవసర ఆర్థిక పరిస్థితి తాత్కాలిక అవసరాల కోసం అధిక మొతంలో అవసరాలకు మించి అధిక వడ్డీలకు అప్పు చేసి ఆతరువాత అప్పులు అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకుపాల్పడి తమ కుటుంబాలను విచ్చిన్నం చేసి ఇబ్బందులకు గురి చేయవద్దు సూచించారు.
ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్దతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలని ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయిన అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్ 8712667100 సమాచారం ఇవ్వొచ్చు అలాగే స్థానిక పోలీసు వారికి లేదా డయల్100 కు పిర్యాదు చేయాలని కమిషనర్ మేడం గారు సూచించారు.
సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు సమగ్ర విచారణ చేసి ప్రజలకు బాధితులకు న్యాయం చేయడం లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు. జిల్లాలో చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలను నిర్వహించే వారిపై ఉక్కు పాదంతో అణచి వేస్తామని తెలిపారు.
చట్టాన్ని గౌరవించే వారిని మేము కూడా గౌరవిస్తామని తెలిపారు అప్పు తీసుకోవడం ఇవ్వడం నేరం కాదు కానీ ఆర్బీఐ నియమ నిబందనలు తెలంగాణా మని లెండింగ్ చట్టంలోని నిబందనల ప్రకారం చట్ట బద్దంగా ఎవరైనా లైసెన్స్ తొ అప్పులు ఇవ్వవచ్చు తీసుకోవచ్చు కాని చట్ట విరుద్ధంగా అధిక వడ్డీ రేట్లతో సామాన్యుల పై దౌర్జన్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ మేడమ్ గారు హెచ్చరించారు పై కేసులలో దర్యాప్తు కొనసాగుతుంది పూర్తి వివరాలు తర్వాత తెలియపరుస్తాము.

# వెనుకబడిన వర్గాల స్ఫూర్తిదాత బీపీ మండల్

## పొచబోయిన శ్రీహరి యాదవ్

**- మండల్ కమిషన్ సిఫారసులు అమలు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం**

**- బిపి మండల్ దన్నుతో ఉద్యమించాలి**

**సిద్దిపేట టౌన్, వెలుతురు ఏప్రిల్ 13:**
బిపి మండల్ 42వ వర్ధంతి సందర్భంగా సిద్దిపేట బీజేఆర్ చౌరస్తాలో పోచబోయిన శ్రీహరి యాదవ్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల నుండి ఒక చదుకున్న వ్యక్తి తను వచ్చిన సమాజం అభివృద్ధి గురించి నిస్వార్థంగా నిబద్ధతతో పని చేస్తే ఎలాంటి మార్పు ఉంటుందో ఉదాహరణ బీ.పీ. మండల్ జీవితం బీ.పీ. మండల్ ( బిందేశ్వరి ప్రసాద్ మండల్ ) బీహార్ లోని బనారస్ లో ఒక యాదవ్ కుటుంబంలో ఆగష్ట్ 25 1918 లో జన్మించిండు. మాధేపురా జిల్లాలోని మోరో గ్రామంలో పెరిగిండు. మండేపురంలో మండల్ తన ప్రాథమిక విద్యని మరియు దర్భాంగాలో ఉన్నత పాఠశాల విద్యని పూర్తి చేసిండు 1930లలో పాట్నా కాలేజీలో ఇంటర్మీడియేట్ పూర్తి చేసిండు. ఆ తరువాత పై చదువులకై అతను ప్రెసిడెన్సీ కళాశాల కలకత్తాలో చేరిండు.
దురదృష్టవశాత్తు ఇంట్లో కొన్ని అనివార్యమ్మెన పరిస్థితుల కారణంగా అతను తన చదువుని విడిచిపెట్టవలసి వచ్చింది మండల్ కమిషన్ సిఫారసుల అమలుకోసం ఐక్యంగా ఉద్యమిద్దాం అని పిలుపు నిచ్చారు



బీపీ మండల్ కమీషన్ సిఫారసులను యధావిధిగా అమలుకోసం ఈ రోజు దేశ వ్యాప్తంగా అనేక ప్రజాసంఘాలు సామాజిక సంస్థలు విడివిడిగా ఉద్యమాలు చేస్తున్నారు కానీ రిజర్వేషన్ వ్యతిరేకులు మాత్రం ఐక్యంగా మతం పేరుతో మనల్ని పక్కదోవ పట్టిస్తున్నారు కావున మనం ఉత్పత్తి సేవా కులాల శ్రామిక కులాల అణగారిన వర్గాల ప్రజల్ని సమీకరించి ఐకమత్యంతో ఉద్యమించడమే కర్తవ్యంగా ముందుకు సాగాలని ఏప్రిల్ మాసమంతా మహనీయుల జయంతులు వర్ధంతులతో వారి త్యాగాలు ఆశయాల స్మరణతో నడుస్తుంది.
ఈ సందర్బంగా నిర్ధిష్ట కార్యాచరణ ద్వారా సామాజిక విప్లవ లక్ష్యాన్ని సాధిద్దామని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో వివిధప్రజాసంఘాల నాయకులు మామిండ్ల ఐలయ్య యాదవ్ అలకుంట మహేందర్ బెల్లె రాములు పయ్యావుల రాములుయాదవ్ బొల్లు రాముయాదవ్ రాజబోయిన పర్షరాములు శ్రీనివాస్ గౌడ్ పయ్యావుల మల్లేశం చింతల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో ఎక్కువ మంది ఇతర పార్టీల నుంచి వచ్చినవాళ్లే

**ఇతర పార్టీల్లో గెలిచిన వారిని బీఆర్ఎస్‌లో చేర్చుకోలేదా ?**

**కేటీఆర్‌పై బీజేపీ నేత మురళీధర్‌రావు విమర్శలు**

**హైదరాబాద్,ఏప్రిల్13(వెలుతురు):** టీవీ9 క్రాస్ ఫైర్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీజేపీపై చేసిన వ్యాఖ్యలకు ఆ పార్టీ నేత మురళీధర్‌రావు కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో బీజేపీకి పోటీ చేసేందుకు అసలు అభ్యర్థులే లేరని, బీఆర్ఎస్ నేతలను ఎత్తుకెళుతున్నారని విమర్శించే హక్కు కేటీఆర్‌కు లేదన్నారు. బీఆర్ఎస్‌లో ఎక్కువ మంది ఇతర పార్టీల నుంచి వచ్చినవాళ్లే ఉన్నారని వ్యాఖ్యానించారు. ఇతర పార్టీల్లో గెలిచిన వారిని బీఆర్ఎస్‌లో చేర్చుకోలేదా ? అని ప్రశ్నించారు. అవినీతిలో ఇరుక్కున్న వాళ్లకి వాషింగ్ మెషిన్ మాటలే గుర్తొస్తాయంటూ ఎద్దేవా చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఎమ్మెల్సీ కవిత విచారణ సరిగ్గానే జరుగుతోందన్నారు. దర్యాప్తు సంస్థలు తప్పు చేస్తే కోర్టుకు వెళ్లొచ్చన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇద్దరూ దొంగలే అన్నారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో సెన్సేషన్ చేస్తున్నారని, బీజేపీ గెలుపును అడ్డుకునేందుకే ఈ ప్రయత్నాలు అంటూ మురళీధర్ రావు అన్నారు.





# ఇండియా పొలిటికల్ లీగ్ (ఐపీఎల్)కప్ బీజేపీదే...

- 400 స్థానాలతో మూడోసారి మోదీ ప్రభుత్వాన్ని ఏర్పాటు తథ్యం
- రాష్ట్రంలోనూ టీపీఎల్(తెలంగాణ పొలిటికల్ లీగ్) స్టార్టయ్యింది
- కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ టీం దూసుకుపోతోంది
- కాంగ్రెస్ టీంకు ప్లేయర్స్ కూడా దొరకడం లేదు....
- బీఆర్ఎస్ టీం సభ్యులున్నా... నిరాశ, నిస్ప్రహల్లో ఉన్నరు...
- 17 సీట్లను గెలిచి టీపీఎల్ కప్ ను గెలవబోతున్నం....
- అతి తక్కువ వ్యవధిలో కాంగ్రెస్ పై తీవ్రమైన ప్రజావ్యతిరేకత మొదలైంది
- రైతులు కొనుగోలు కేంద్రాల్లో వడ్ల రాశులు పోసి ఎదురు చూస్తున్నా పట్టించుకోవడం లేదు...
- తాలు, తేమ, తరుగుతో పనిలేకుండా వడ్లు కొనే దిక్కే లేదు...
- కనీస ధరతోపాటు రూ.500 బోనస్ కోసం ఎదురు చూస్తున్నరు...
- దొంగ హామీలతో మోసం చేసిన కాంగ్రెస్ లైసెన్స్‌ను రద్దు చేసేందుకు జనం సిద్ధమైనరు
- ఇదిగో నా ప్రోగ్రెస్ రిపోర్ట్....కరీంనగర్ జనం కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిందేమిటి?
- మోదీలేని దేశాన్ని ఊహించుకోగలమా?
- కరీంనగర్‌లో బీజేపీ బంపర్ మెజారిటీతో గెలిపించి మీ దమ్ము చూపించండి
- బూత్ విజయ్ సంకల్ప అభియాన్ సమావేశంలో బండి సంజయ్ హాట్ కామెంట్స్
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగిన సంజయ్

**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 13:**
"ఐపీఎల్ క్రికెట్ మాదిరిగానే దేశ రాజకీయాల్లోనూ ఇండియన్ పొలిటికల్ లీగ్ (ఐపీఎల్) మ్యాచ్ నడుస్తోంది. ఒకవైపు నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని బీజేపీ టీం బరిలో దిగింది. మరోవైపు ఐఎన్డీ కూటమి పేరుతో గుంట నక్కల పార్టీలన్నీ టీంగా బరిలో ఉన్నయ్... ఆ కూటమి టీంను చిత్తుగా ఓడించి 400ల స్థానాలతో కేంద్రంలో మోదీ ముచ్చటగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి హ్యాట్రిక్ కొట్టబోతున్నరు..."అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. దేశంలో మాదిరిగానే రాష్ట్ర రాజకీయాల్లోనూ తెలంగాణ పొలిటికల్ లీగ్ (టీపీఎల్) ఆట మొదలైందన్నారు. "కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నాతోసహా 17 మంది సభ్యుల టీం బరిలోకి దిగినం. అటువైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ గుంట నక్కల టీంలు బరిలో దిగినయ్. వేర్వేరుగా బీజేపీని ఓడించడం సాధ్యం కాదని.. చీకటి ఒప్పందాలతో ఆ రెండు పార్టీలు ఒక్కటైనయ్... అయినప్పటికీ ఆ రెండు పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించి టీపీఎల్ కప్ ను గెలవబోతున్నాం.. మోదీకి గిఫ్ట్ ఇవ్వబోతున్నాం"అని ధీమా వ్యక్తం చేశారు... రాష్ట్రంలో అతి తక్కువ వ్యవధిలో అత్యంత ప్రజావ్యతిరేకత ఎదుర్కొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని వ్యాఖ్యానించారు. రైతులంతా కొనుగోలు కేంద్రాల వద్ద వడ్ల రాశులు పోసినా ఎవరూ కొనేనాథుడే లేరన్నారు. తాలు, తరుగు పేరుతో దోచుకునేందుకు దళారులు సిద్ధమైనా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రైతులను మోసం చేస్తే మిల్లర్ల, వ్యాపారుల లైసెన్స్ రద్దు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం.... వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీలిచ్చి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ లైసెన్స్ ను కూడా ప్రజలు రద్దు చేయబోతున్నారని అన్నారు.. కరీంనగర్ లోని రాజశ్రీ గార్డెన్ లో శనివారం రోజున కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ స్థాయి నాయకులతో 'బూత్ విజయ సంకల్ప్ అభియాన్' సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బండి సంజయ్ తోపాటు ముఖ్యఅతిథిగా పార్టీ జాతీయ సంస్థాగత సహ ప్రధాన కార్యదర్శి శివ ప్రకాశ్ జీ హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు.. పార్లమెంట్ ఎన్నికలను క్రికెట్ తో పోలుస్తూ... హాట్ కామెంట్స్ చేశారు.. సంజయ్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు....



ఇంత పెద్ద ఎత్తున హాజరైన కార్యకర్తలను చూస్తే జోష్ వస్తోంది. నన్ను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్ర చేస్తున్నాయి. అందులో భాగంగానే నన్ను అప్రదిష్టపాల్జేసేందుకు దుష్ప్రచారం చేస్తున్నారు.. వాళ్లెన్ని కుట్రలు చేసినా జనం పట్టించుకోరు..

ఇయాళ దేశమంతా క్రికెట్ లో ఐపీఎల్ జోష్ నడుస్తోంది... క్రికెట్లోనే కాదు.. రాజకీయాల్లో కూడా ఐపీఎల్ మ్యాచ్ నడుస్తోంది. ఇండియా పొలిటికల్ లీగ్ మ్యాచ్ నడుస్తోంది. నరేంద్రమోదీ ఆధ్వర్యంలో బీజేపీ టీం బరిలో నిలిచింది. అటువైపు ఐఎన్డీ కూటమి టీం బరిలో ఉంది. గుంట నక్కల పార్టీలన్నీ ఒక్కటై కూటమిగా బరిలో దిగింది. ఆ కూటమిని మోదీ టీం చిత్తు చిత్తుగా ఓడించి 400 పాయింట్లతో కప్ గెలవబోతున్నరు. దేశంలో ముచ్చటిగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నరు...

అట్లాగే తెలంగాణలో కూడా తెలంగాణ ప్రీమియర్ లీగ్ (టీపీఎల్) గేమ్ ప్రారంభమైంది. ఇందులో కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ టీం బరిలో దిగింది. అటువైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ గుంట నక్కల టీంలు పోటీ పడుతున్నయ్... ఈ గేమ్ లో కిషన్ రెడ్డి టీంలో నేను, డీకే అరుణ, ధర్మపురి అరవింద్, ఈటల రాజేందర్, రఘునందన్ రావు, మాధవీలత, గోమాస శ్రీనివాస్, కొండా వెంకటేశ్వర్ రెడ్డి, బీవీ పాటిల్, సైదిరెడ్డి, వినోద్ రావు, బూర నర్సయ్యగౌడ్, నగేశ్, భరత్ సహా 17 మంది సభ్యులం ఉన్నం. మ్యాచ్ జోరుగా నడుస్తోంది. కానీ కాంగ్రెస్ కు ఇంకా ఆటగాళ్లే దొరకడం లేదు... బీఆర్ఎస్ టీం సభ్యులున్నా... నిరాశ, నిస్ప్రహల్లో ఉన్నరు... కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ టీం అత్యధిక మెజారిటీతో ఐపీఎల్ కప్ ను గెలవబోతున్నం....

రాష్ట్రంలో అతి తక్కువ వ్యవధిలో ప్రజా వ్యతిరేకత చురగొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్. వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని మోసం చేశారు.. ప్రజలు కాంగ్రెస్ పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నరు... రైతులు అరిగోస పడుతున్నరు. మొన్నటిదాకా పంట నష్టపోయి బాధపడ్డరు.. ఇప్పుడు వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రాశులు పోసినా కొనే నాథుడు లేక అల్లాడుతున్నరు. తాలు, తరుగు, తేమ పేరుతో దోచుకునేందుకు దళారులు సిద్ధమైనా సర్కార్ పట్టించుకోవడం లేదు.. వడ్లకు కనీస మద్దతు ధరతోపాటు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ మొండి చేయి చూపుతోంది. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లు కొంటామని మోసం చేశారు... రూ.3 లక్షల వడ్డీలేని రుణం ఇస్తామని దగా చేసింది. రూ.2 లక్షల రుణమాఫీ చేయకపోవడంతో రైతులను బ్యాంకర్లు డిఫాల్టర్లుగా ప్రకటించాయి... రైతులకు అప్పులు కూడా పుట్టడం లేదు... రైతులు బతికేదెలా?...అందుకే రైతులంతా కాంగ్రెస్ పై కసితో ఉన్నరు...

అట్లాగే మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు నెల నెలా రూ.2,500లు ఇస్తామని హామీ ఇచ్చారు.. వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామన్నరు. ఇల్లులేని వాళ్లందరికీ జాగాతోపాటు రూ.5 లక్షల నగదు సాయం చేస్తామన్నారు. విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు ఇస్తామన్నారు. రైతులకు ఎకరాకు రూ.15 వేల భరోసా సాయం చేస్తామన్నారు... ఎక్కడైనా ఇచ్చారా?... మరి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని ఏం చేయాలే....?

నేను కాంగ్రెస్ హామీలేమైనయని ప్రశ్నిస్తుంటే... కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఒక్కటై నాపై దుష్ప్రచారం చేస్తున్నరు... కరీంనగర్ నుండి వరంగల్, ఎల్కతుర్తి నుండి సిద్దిపేట రోడ్ల విస్తరణ సహా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం రూ.12 వేల కోట్లకుపైగా తీసుకొస్తే... మేమే చేశామని బీఆర్ఎస్ ప్రచారం చేసుకుంటున్నాయంటే.. వాళ్లు ఎంతటి అబద్దాల కోరులో అర్థం చేసుకోండి... నేను ఎంపీగా ఉన్నప్పుడే నిధులు తీసుకొచ్చి ప్రధానితో జాతీయ రహదారుల విస్తరణ పనులు నేను ప్రారంభిస్తే.... నావల్లే అయ్యిందని బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం చేసుకుంటున్నడంటే... ఏమనాలే...? కరీంనగర్ ఆర్వోబీ నిర్మాణానికి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులియ్యకుంటే... కొత్తగా వచ్చి సేత బంధన్ స్కీం నుండి కేంద్రం నుండి మొత్తం నిధులు తీసుకొచ్చి ఆర్వోబీ పనులు చేపడుతుంటే... సిగ్గు లేకుండా బీఆర్ఎస్ నేతలు కొబ్బరికాయ కొట్టుకున్నరు... తెలంగాణ మొత్తానికి సీఆర్ఐఎఫ్ నిధులు ఎన్ని వచ్చాయో... అందులో సగానికిపైగా నిధులు కరీంనగర్ కే తీసుకొచ్చిన ఘనత మాదే... స్మార్ట్ సిటీ నిధులను కేసీఆర్ ప్రభుత్వం దారి మళ్లిస్తే... నేను నిలదీసిన. లేఖలు రాసి మళ్లీ ఆ నిధులను జమ చేయించిన. మరి అపర మేధావి ఎందుకు కేసీఆర్ ను ప్రశ్నించలే.....

నేను ఇవన్నీ మాట్లాడుతుంటే... ఇక్కడున్న మంత్రి (పొన్నం ప్రభాకర్) అడ్డగోలుగా మాట్లాడుతున్నడు.. బండి సంజయ్ ఏం చేసిండు. శ్వేత పత్రం ప్రకటించాలని అంటున్నడు... నేను చేసిన అభివృద్ధిపై బుకలెట్ ముద్రించి ఇంటింటికీ పంపించిన... అయినా మాట్లాడుతున్నడంటే ఏమనాలే... కరీంనగర్ ప్రజలు ఆశీర్వదించి నన్ను ఎంపీగా గెలిపిస్తే... కేసీఆర్ రాక్షస ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు రాష్ట్రమంతా తిరిగి ప్రజల పక్షాన పోరాడిన. ఇయాళ కేసీఆర్ ప్రభుత్వం ఓడిపోయిందంటే... అది బీజేపీ చేసిన పోరాటాల ఘనతే... నా గుండెలో స్టంట్ ఉన్నా రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, మహిళల పక్షాన ఉద్యమాలు చేసిన. 1600 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలిచిన. నేను నిరుద్యోలు, ఉద్యోగుల పక్షాన కొట్లాడితే నాపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపినా ఏనాడూ భయపడలే...

నేనడుగుతున్న కాంగ్రెస్ నేతలు గత ఐదేళ్లలో ఎన్నడైనా పోరాటాలు చేశారా? నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగుల పక్షాన ఏనాడైనా ఉద్యమాలు చేశారా?... దళిత బంధు, దళిత సీఎం హామీ కోసం కొట్లాడింది బీజేపీ. పోడు భూములకు పట్టాల కోసం యుద్ధం చేసింది బీజేపీ. అగ్రవర్ణాల్లో పేదలకు రిజర్వేషన్లు అమలు చేయకపోతే ప్రగతి భవన్ పై దాడి చేస్తామని కేసీఆర్ వార్నింగ్ ఇచ్చి అమలయ్యేలా చేసింది బీజేపీ... మరి కరీంనగర్ లోని ఇద్దరు మాజీ ఎంపీలు ప్రజల కోసం ఏం చేశారో చెప్పాలే....

ఇక బీజేపీ విషయానికొస్తే... 370 ఆర్టికల్ ను రద్దు చేసి కాశ్మీర్ కు స్వతంత్ర్యం కల్పించింది మోదీ. ట్రిపుల్ తలాఖ్ ను రద్దు చేసింది బీజేపీ. రామ మందిరాన్ని నిర్మించిన పార్టీ బీజేపీ... రాముడు కాంగ్రెసోళ్లకు, బీఆర్ఎసోళ్లకు దేవుడేనట... మరి అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం వాళ్లు ఎన్నడైనా కరసేవ చేశారా? బలిదానాలకు సిద్ధమయ్యారా? కరసేవ చేసి బలిదానం చేసిన ఏకైక పార్టీ బీజేపీ... హిందూ సమాజంపట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిక్లరేషన్ ను ప్రకటించినప్పుడే.. వాళ్ల కుట్రలు ఏందో ప్రజలు అర్థం చేసుకోవాలి. హిందూ సమాజమంతా ఏకమై బుద్ధి చెప్పాలి... హిందూ ధర్మ రక్షణ కోసం నిరంతరం పోరాడుతున్నది బీజేపీయే. బీజేపీని గెలిపించకపోతే.. హిందూ ధర్మ రక్షణ కోసం పోరాడే వాళ్లే ఉండరనే విషయాన్ని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలి.... కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమే... అట్లాంటప్పుడు కరీంనగర్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లేస్తే మురిగిపోయినట్లే.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది...చేసింది బీజేపీయే... కరీంనగర్ పార్లమెంట్ ను అభివృద్ధి చేసే బాధ్యత నాది... కరీంనగర్ పార్లమెంట్ ప్రజలకు రక్షణగా నేనుంటా... మిమ్ముల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటా....మోదీ మళ్లీ ప్రధాని కాకపోతే ఈ దేశం పరిస్థితి ఎట్లా ఉందో ఒక్కసారి ఆలోచించండి ఓటేయాలని కోరుతున్నా....మీరు కరీంనగర్ ఎంపీగా గెలిపిస్తే... మోదీకి నా ఓటేసి ప్రధానిని మళ్లీ చేసుకుందాం... కార్యకర్తలంతా ఈ విషయాన్ని ఇంటింటికీ తీసుకెళ్లి బీజేపీని అత్యధికంగా గెలిపించి కరీంనగర్ దమ్ము చూపాలని కోరుతున్నా...

## ఓటు హక్కు వినియోగంపై వినూత్న కార్యక్రమం

### సంకల్ప పత్రాలతో విద్యార్థులకు అవగాహన

**హైదరాబాద్,ఏప్రిల్13(వెలుతురు):**
ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అనేది ఒక ఆయుధం. పారదర్శక పాలన కావాలన్నా.. మంచి నాయకులు పరిపాలించాలన్నా ఓటుతోనే సాధ్యం. అలాంటి బృహత్తర బాధ్యతను గుర్తుచేస్తూ.. ఓటు హక్కు వినియోగంపై సంకల్ప పత్రాల పేరుతో పాఠశాల విద్యార్థులు వినూత్న రీతిలో అవగాహన చేపట్టారు. ప్రజాస్వామ్య దేశంలో ఎలాంటి ఎన్నికలైనా ఓటు అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉంది. పార్లమెంట్ ఎన్నికల గడువు సమీపిస్తుండడంతో ఎన్నికల సంఘం ఓటు హక్కు వినియోగంపై చైతన్య పరిచే దిశగా ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ర్యాలీలు, అవగాహన సదస్సులు వంటి అవగాహన కార్యక్రమాలను ఎన్నికల కమిషన్ చేపడుతోంది. అయితే యాదాద్రి జిల్లాలో ఓటు హక్కు వినియోగంపై ఎన్నికల కమిషన్ పాఠశాల విద్యార్థులను కూడా భాగస్వాములను చేసింది. రాజపేట పాఠశాల విద్యార్థులు ఓటు హక్కు వినియోగంపై తల్లిదండ్రుల్లో చైతన్యం రావాలని ఆకాంక్షిస్తూ వినూత్న రీతిలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్నికల పర్వం దేశానికి గర్వం. చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం కోసం ఓటు.. అని కరపత్రాలను ముద్రించింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి.. తమ తల్లిదండ్రులతో చదివించి బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రతిజ్ఞ చేయిస్తున్నారు. తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో ముద్రించిన సంకల్ప కరపత్రాలను ఎన్నికల అధికారులు ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ సంకల్ప పత్రాలను ఇంటికి తీసుకువెళ్లి తల్లిదండ్రులతో చదివించాలని టీచర్లు విద్యార్థులకు సూచిస్తున్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేస్తూ.. సంకల్ప కరపత్రాల్లో ముద్రించారు. పోలింగ్ రోజున మరోసారి గుర్తు చేస్తామని విద్యార్థుల బాధ్యతను కూడా ఈ సంకల్ప పత్రాల్లో ముద్రించారు. ప్రజాస్వామ్య మనుగడకు, దేశాభివృద్ధికి ఓటు మూలస్తంభం లాంటిదని ఎన్నికల అధికారులు చెబుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ కార్యక్రమం ద్వారా ఓటు వినియోగంపైనా, ప్రాధాన్యతపైనా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఓటు హక్కు వినియోగంపై తల్లిదండ్రులను చైతన్య పరిచే దిశగా చేపట్టిన కార్యక్రమాల్లో విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేయడం పట్ల అధికారులను అభినందిస్తున్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీపాదరావు

### ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**గోదావరిఖని,ఏప్రిల్13(వెలుతురు):**
పెద్దపల్లి జిల్లా గోదావరిఖని గాంధీ చౌరస్తాలో దివంగత కాంగ్రెస్ నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 25వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మేయర్ అనిల్ కుమార్, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి, పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వంశీకృష్ణ, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు నాయకులు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యేలు ప్రారంభించారు. ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీపాదరావు అని ఆ యన కొనియాడారు. శ్రీపాద రావు ఆశయ సాధనతో పాలన సాగిస్తామన్నారు. రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. పది సంవత్సరాలు అధికారంలో ఉండి కార్మికుల సమస్యలను పరిష్కరించలేదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను ఎక్కడికక్కడ కార్మికులు నిలదీస్తున్నారన్నారు. నష్టాల్లో ఉన్న సింగరేణి సంస్థలు కాపాడిన నాయకులు కాకా వెంకటస్వామి అని, వెంకటస్వామి మనవడిగా పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించండన్నారు. పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీ మాట్లాడుతూ.. సర్పంచ్ స్థాయి నుండి అసెంబ్లీ స్పీకర్ వరకు ఎదిగిన గొప్ప నాయకుడు శ్రీపాదరావు అని ఆయన అన్నారు. శ్రీపాదరావు ఆశయ సాధనతో పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్ చేసి..
# సవాళ్లు విసురుతారా

### తెలంగాణ రాజకీయాలను భ్రష్టు పట్టించిన కెసిఆర్
### తప్పులను కప్పిపుచ్చుకుందామంటే కుదరదు
### కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హెచ్చరిక



**మహబూబ్‌నగర్,ఏప్రిల్13(వెలుతురు):**
తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోన్న వ్యవహారంలో తవ్వేకొద్దీ కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. అయితే ఈ ఫోన్ ట్యాపింగ్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కెటిఆర్ చేస్తున్న సవాళ్లపై తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో భ్రష్టు రాజకీయాలను ప్రవేశ పెట్టి సవాళ్లు విసరడం ద్వారా తప్పులను కప్పిపుచ్చలేరని అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నాడు ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... కేటీఆర్ మేనేజ్‌మెంట్ కోటాలో ఎమ్మెల్యే అయ్యారని ఎద్దేవా చేశారు. కల్వకుంట్ల కుటుంబం చేయరాని తప్పుడు పనులన్నీ చేసిందని మండిపడ్డారు. కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ చేశాడని సీఎం రేవంత్‌రెడ్డి అనలేదని.. సిరిసిల్లాలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందనే అనుమానాలున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారని అన్నారు. లై డిటెక్టర్ టెస్ట్‌కి రేవంత్ సిద్ధమా అని కేటీఆర్ అనడం తప్పని చెప్పారు. విచిత్రమైన, నీచమైన సంస్కృతిని తెలంగాణ రాజకీయాల్లో ప్రవేశపెట్టి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ధ్వజమెత్తారు. ఒక ముఖ్యమంత్రి మీద అవాకులు, చెవాకులు పేలడం కేటీఆర్, బీఆర్ఎస్ నేతలకు సరికాదన్నారు. కేటీఆర్ చెల్లి కవిత తీహార్ జైల్లో ఉందని.. ఇంకో వైపు ఫోన్ ట్యాపింగ్‌లు రోజుకోక మలుపు తిరుగుతున్నాయని అన్నారు. కేసీఆర్‌కి తెల్వకుండా ఇవ్వన్నీ జరిగే అవకాశం ఉండదన్నారు. తెలంగాణ రాకముందు కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎన్ని.. ఇప్పుడెన్ని ఉన్నాయని ప్రశ్నించారు. ఆస్తులు ఎలా సంపాదించారో దానిపై లై డిటేక్టర్ టెస్ట్‌కి కేటీఆర్ సిద్ధమా అని సవాల్ విసిరారు. నిజాయతీ గల పోలీసులను రేవంత్ ప్రభుత్వం నియమించిందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ ఎవరి ఆదేశాల మేరకు జరిగాయో త్వరలో బయటపెడతామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లామని ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీ చందర్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. ప్రతి పోలింగ్ బూత్ స్థాయి ఇన్‌చార్జ్‌లు ఎంపీ ఎన్నికల కోసం కష్టపడాలని సూచించారు. పాంచ్ న్యాయ్, పచ్చీస్ గ్యారంటీలను ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కచ్చితంగా నెరవేరుస్తారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి.. ఈ విజయాన్ని రేవంత్ రెడ్డికి బహుమానంగా ఇస్తామని సంపత్ కుమార్ తెలిపారు.



# అజీర్ణం

### అజీర్ణం అంటే ఏమిటి?

డిస్పెప్సియా (అజీర్తి) అని కూడా పిలువబడే అజీర్ణం అనేది, భోజనం సమయంలో ఉబ్బర భావన, భోజనం తర్వాత అసౌకర్యవంతమైన ఉబ్బరం మరియు ఎగువ ఉదర భాగంలో మంట లేదా నొప్పితో సహా ఒకటి లేదా ఎక్కువ లక్షణాలను వివరించడానికి ఉపయోగించే ఒక పదం.

అజీర్ణం పెద్దలలో సాధారణం మరియు మరియు ఎప్పుడైనా ఒకసారి లేదా ప్రతి రోజు అంత తరచుగా సంభవించవచ్చు.

### ఏది అజీర్ణాన్ని కలిగిస్తుంది?

అజీర్ణం అనేది జీర్ణ వాహిక లోగ్యాస్ట్రోఎసోఫాగియల్ రిఫ్లక్స్ డిసీజ్ (GERD), పెప్టిక్ అల్సర్ డిసీజ్ , క్యాన్సర్, క్లోమం లేదా పిత్త వాహికల యొక్క అసాధారణత వంటి ఒక పరిస్థితి వలన కలుగ వచ్చు. ఆ పరిస్థితి మెరుగుపడితే లేదా పరిష్కరించబడితే, అజీర్ణ లక్షణాలు సాధారణంగా మెరుగుపడతాయి.

కొన్నిసార్లు ఒక వ్యక్తి ఒక కారణం కనుగొనబడలేని అజీర్ణం ను కలిగి ఉంటాడు. ఫంక్షనల్ డిస్పెప్సియా అని పిలువబడే ఈ రకమైన అజీర్ణం, కడుపు చిన్న ప్రేగుతో కలిసే ప్రాంతంలో ఏర్పడుతుందని భావించబడుతోంది. అజీర్ణం అసాధారణ చలనమునకు సంబంధించినదై ఉండవచ్చు అది ఆహారాన్ని స్వీకరించేటప్పుడు, జీర్ణం చేసేటప్పుడు, మరియు చిన్న ప్రేగుకు తరలించేటప్పుడు కడుపు కండరం యొక్క పిండే లేదా సడలించే చర్య.

### అజీర్ణం యొక్క లక్షణాలు ఏమిటి?

అజీర్ణం ఉన్న చాలా మంది వ్యక్తులు ఈ క్రింది లక్షణాలలో ఒకటి కంటే ఎక్కువ వాటిని అనుభవించవచ్చు.

భోజన సమయంలో ఉబ్బరం. ఆ వ్యక్తికి భోజనం ప్రారంభించిన వెంటనే కడుపు అతిగా నిండినట్టు అనిపిస్తుంది మరియు భోజనాన్ని పూర్తి చేయలేరు.

భోజనం తర్వాత ఇబ్బందికరమైన ఉబ్బరం. ఆ వ్యక్తికి భోజనం తర్వాత అతిగా నిండినట్టు అనిపిస్తుంది ఆహారం చాలా ఎక్కువ సేపు కడుపు లో ఉన్నట్టుగా అనిపించవచ్చు.

ఛాతీ నొప్పి. ఛాతీ ప్రాంతం అనేది ఛాతీ ఎముక యొక్క దిగువ చివరి మరియు నాభి మధ్య ఉంటుంది. ఆ వ్యక్తి తేలికపాటి నుండి తీవ్రమైన ఛాతీ నొప్పిని ఎదుర్కొనవచ్చు.

ఛాతీలో మంట. ఆ వ్యక్తి ఛాతీ ప్రాంతంలో ఒక అసౌకర్యకరమైన వేడి అనుభూతిని అనుభవిస్తాడు.

అజీర్ణంతో సంభవించగల ఇతర, తక్కువ తరచుగా కనిపించే లక్షణాలు వికారం మరియు ఉబ్బరంకడుపులో ఒక అసౌకర్యమైన బిగువుగా ఉండు స్థితి. వికారం మరియు ఉబ్బరం అజీర్ణం కాక ఇతర కారణాల వలన ఉండవచ్చు.

కొన్నిసార్లు అజీర్ణం అనే పదం గుండెల్లో మంట అనే లక్షణం వర్ణించడము కొరకు వాడబడుతుంది, కాని ఇవి రెండు వేర్వేరు పరిస్థితులు. గుండెల్లో మంట అనేది మెడ లేదా వీపు దిశగా ప్రసరించే ఛాతిలో ఒక బాధాకరమైన మంట అనే అనుభూతి. గుండెల్లో మంట అనేది అన్నవాహిక లోకి ఎగతోయబడుతున్న ఉదర ఆమ్లం ద్వారా కలుగుతుంది మరియు అది GERD యొక్క ఒక లక్షణం కావచ్చు. ఒక వ్యక్తి అజీర్ణం మరియు గుండెల్లో మంట రెండింటి యొక్క లక్షణాలు కలిగి ఉండవచ్చు.


### అజీర్ణం ఎలా నిర్ధారించబడుతుంది?

అజీర్ణంను నిర్ధారించడానికి, డాక్టర్ వ్యక్తి యొక్క ప్రస్తుత లక్షణాలు మరియు వైద్య చరిత్ర గురించి అడుగుతాడు మరియు ఒక శారీరక పరీక్ష నిర్వహిస్తాడు. డాక్టర్ ఉదరం మరియు చిన్న ప్రేగు యొక్క ఎక్స్ రేలను ఆదేశించవచ్చు.

ఆంత్ర శూల వ్యాధి (పెప్టిక్ అల్సర్ డిసీజ్)ని కలుగచేసే బాక్టీరియా రకం అజీర్ణానికి కారణమని అనుమానిస్తే డాక్టర్ రక్తం, శ్వాస, లేదా మల పరీక్షలు నిర్వహించవచ్చు.

డాక్టర్ ఒక ఎగువ ఎండోస్కోపీ చేస్తారు. ఆ వ్యక్తి మగతగా అయ్యేందుకు సహాయం చేయడానికి మత్తు మందు ఇచ్చిన తర్వాత, డాక్టర్ ఒక ఎండోస్కోప్చివరలో ఒక లైట్ మరియు చిన్న కెమెరా ఉండే ఒక పొడవైన, సన్నని ట్యూబ్‌ను నోటి ద్వారా పంపిస్తాడు మరియు నెమ్మదిగా ఈసోఫేగస్ నుండి కడుపులోకి దానికి దిశను నిర్దేశిస్తాడు. డాక్టర్ ఏవైనా అసాధారణతల కోసం తనిఖీ చేయడానికి ఎండోస్కోప్ తో అన్నవాహిక మరియు కడుపును చూడవచ్చు. GERD లేదా ఇన్ఫెక్షన్ కారణంగా సంభావ్య నష్టం కోసం చూడటానికిడాక్టర్ జీవాణుపరీక్షలు (బయాప్సీలు) చెయ్యవచ్చుఒక సూక్ష్మదర్శినితో పరిశీలించడానికి కణజాల భాగాలను తీయడం.

అజీర్ణం మరింత తీవ్రమైన పరిస్థితి యొక్క ఒక సంకేతం కావచ్చు కాబట్టి, ప్రజలు ఈ క్రింది వాటిని ఎదుర్కొన్నట్లయితే వారు వెంటనే ఒక డాక్టర్ను కలవాలి



### తరచుగా వాంతులు

వాంతిలో రక్తం

బరువు కోల్పోవటం లేదా ఆకలి మందగించటం

నల్లని తారు వంటి విరేచనము

కష్టతరమైన లేదా బాధాకరమైన మింగడం

వక్షస్థలము కాని ఒక ప్రాంతంలో కడుపునొప్పి

శ్వాస ఆడకపోవుట, చెమట పట్టుట, లేదా దవడ, మెడ, లేదా భుజం కు ప్రసరించే నొప్పితో కూడిన అజీర్ణం

2 వారాల కంటే ఎక్కువ రోజులు కొనసాగే లక్షణాలు

### అజీర్ణానికి ఎలా చికిత్స చేస్తారు?

కొంతమంది ఈ క్రింది వాటి ద్వారా అజీర్ణం యొక్క లక్షణాల నుండి ఉపశమనాన్ని పొందవచ్చు

రోజంతా అనేక చిన్న, తక్కువకొవ్వు భోజనాలను నెమ్మదిగా తినడం

ధూమపానం చేయకుండా ఉండటం

కాఫీ, కార్బోనేటేడ్ పానీయాలు మరియు మద్యం తీసుకోవడం నుండి దూరంగా ఉండడం

కడుపు పొరను చికాకుపరచగలమందుల వాడకాన్ని ఆపటంఆస్పిరిన్ లేదా బాధనివారక మందులు వంటివి

తగినంత విశ్రాంతి పొందడం

ఉపశమన చికిత్సా లేదా యోగా వంటి మానసిక మరియు శారీరక ఒత్తిడి తగ్గించే మార్గాలను కనుగొనటం

డాక్టర్ ఆమ్ల ఉత్పత్తిని తగ్గించే లేదా చిన్న ప్రేగు లోకి త్వరగా ఆహారాన్ని తరలించడానికి కడుపుకు సహాయం చేసే ఓవర్‌దికౌంటర్ యాంటాసిడ్లను లేదా మందులను సిఫారసు చేయవచ్చు. ఈ మందులలో చాలా వాటిని ఒక ప్రిస్క్రిప్షన్ లేకుండా కొనుగోలు చేయవచ్చు. నాన్ ప్రిస్క్రిప్షన్ మందులను, లేబుల్ మీద సిఫార్సు చేయబడిన మోతాదులో మరియు సమయ వ్యవధి పాటు మాత్రమే వాడాలి, ఒక డాక్టర్ వేరుగా సలహా ఇస్తే తప్ప.

యాంటాసిడ్లు సాధారణంగా అజీర్ణ లక్షణాల నుండి ఉపశమనానికి సిఫార్సు చేయబడే మొదటి మందులు. కడుపులోని ఆమ్లంను తటస్తం చేయడానికి హైడ్రాక్సైడ్ మరియు బైకార్బోనేట్ అయాన్లతో మార్కెట్ లో అనేక బ్రాండ్లు మూడు ప్రాథమిక లవణాలుమెగ్నీషియం, కాల్షియం, మరియు అల్యూమినియంయొక్క వివిధ మిశ్రమాల్ని ఉపయోగిస్తాయి. అయితే, యాంటాసిడ్లు దుష్ప్రభావాలను కలిగి ఉండవచ్చు. మెగ్నీషియం లవణం అతిసారానికి దారి తీయవచ్చు, మరియు అల్యూమినియం లవణం మలబద్ధకానికి కారణం కావచ్చు. ఈ ప్రభావాలను సమతుల్యం చెయ్యటానికి అల్యూమినియం మరియు మెగ్నీషియం లవణాలు తరచుగా ఒకే ఉత్పత్తిలో మిళితం చేయబడతాయి.

అవి మలబద్ధకానికి కారణం కాగలవు అయినప్పటికీ కాల్షియం కార్బోనేట్ యాంటాసిడ్లు కూడా కాల్షియం యొక్క అనుబంధ మూలం కావచ్చు.

H2 రిసెప్టర్ యంటాగోనిస్ట్ (H2RAs) లలో రనిటడీన్, సిమాటడీన్, ఫేమటడీన్, మరియు నిజైటడీన్ ఉంటాయి మరియు అవి ప్రిస్క్రిప్షన్ ద్వారా మరియు ప్రిస్క్రిప్షన్ లేకుండా (ఓవర్ ది కౌంటర్) అందుబాటులో ఉన్నాయి. H2RA లు ఉదర ఆమ్లం తగ్గించడం ద్వారా అజీర్ణం యొక్క లక్షణాలను చికిత్స చేస్తాయి. అవి యాంటాసిడ్ల కంటే ఎక్కువ కాలం పనిచేస్తాయి కానీ అంత వేగంగా కాదు. H2RA ల యొక్క దుష్ప్రభావాలలో తలనొప్పి, వికారం, వాంతులు, మలబద్ధకం, అతిసారం, మరియు అసాధారణ రక్తస్రావం లేదా కమిలిన గాయాలు ఉండవచ్చు.

ప్రోటాన్ పంప్ ఇన్హిబిటర్ (PPIs) లలో ఓమెప్రేజోల్, లాన్సో ప్రేజోల్, ప్యాంటోప్రేజోల్, రాబేప్రేజోల్, మరియు ఎసోమేప్రేజోల్ ఉంటాయి మరియు ప్రిస్క్రిప్షన్ ద్వారా అందుబాటులో ఉన్నాయి. ప్యాంటోప్రేజోల్ ఓవర్ ది కౌంటర్ స్ట్రెంత్ లో కూడా అందుబాటులో ఉంది. H2RA లు కంటే బలమైనవి అయిన PPI లు, కడుపు ఆమ్లంను తగ్గించడం ద్వారా అజీర్ణం లక్షణాలను కూడా చికిత్స చేస్తాయి. GERD కూడా కలిగిన ప్రజలలో అజీర్ణ లక్షణాలకు చికిత్స చేయడంలో PPI లు అత్యంత ప్రభావవంతమైనవి. PPIs దుష్ప్రభావాలలో వెన్ను నొప్పి, నొప్పి, దగ్గు, తలనొప్పి, మైకము, పొత్తికడుపు నొప్పి, గ్యాస్, వికారం, వాంతులు, మలబద్ధకం, మరియు విరేచనాలు వంటివి వుంటాయి.

**డాక్టర్ అజీర్ణంను నిర్ధారించడానికి ఎక్స్ రే లు; రక్త, శ్వాస, మరియు మల పరీక్షలు; మరియు జీవాణుపరీక్షలతో ఒక ఎగువ ఎండోస్కోపీ ని ఆదేశించవచ్చు. కొంతమంది కొన్ని జీవనశైలి మార్పులు చేయడం మరియు ఒత్తిడిని తగ్గించడం ద్వారా అజీర్ణం నుండి ఉపశమనాన్ని పొందవచ్చు.**

మెటక్లోప్రమైడ్ వంటి ప్రోకైనాటిక్స్ కడుపు చాలా నెమ్మదిగా ఖాళీ యగుటతో సమస్య గల వ్యక్తుల కోసం సహాయకరంగా ఉండవచ్చు. మెటక్లోప్రమైడ్ జీర్ణ వాహిక లో కండరాల చర్యను కూడా మెరుగుపరుస్తుంది. ప్రోకైనాటిక్స్ అలసట, నిద్రపోవడం, నిరాశ, ఆతురత, మరియు బలవంతపు కండరాల కుదింపులు లేదా కదలిక వంటి వాటి ఉపయోగార్థాన్ని పరిమితం చేసే తరచుగా ఏర్పడే దుష్ప్రభావాలను కలిగి వుంటాయి.

ఒకవేళ పరీక్ష, పెప్టిక్ అల్సర్ డిసీజ్ (జీర్ణకారి పుండు వ్యాధి) ని కలుగచేసే బాక్టీరియా యొక్క రకాన్ని చూపిస్తే, డాక్టర్ ఆ పరిస్థితికి చికిత్స చేయడానికి యాంటిబయోటిక్స్ ను సూచించవచ్చు.

### గుర్తుంచుకోవలసిన పాయింట్లు

డిస్పెప్సియా (అజీర్తి) అని కూడా పిలువబడే అజీర్ణం అనేది, భోజనం సమయంలో ఉబ్బర భావన, భోజనం తర్వాత అసౌకర్యవంతమైన ఉబ్బరం మరియు ఎగువ ఉదర భాగంలో మంట లేదా నొప్పితో సహా ఒకటి లేదా ఎక్కువ లక్షణాలను వివరించడానికి ఉపయోగించే ఒక పదం.

అజీర్ణం అనేది జీర్ణ వాహిక లోగ్యాస్ట్రోఎసోఫాగియల్ రిఫ్లక్స్ డిసీజ్ (GERD), పెప్టిక్ అల్సర్ డిసీజ్ , క్యాన్సర్, క్లోమం లేదా పిత్త వాహికల యొక్క అసాధారణత వంటి ఒక పరిస్థితి వలన కలుగవచ్చు.

## ప్రకృతి వైద్యం 1

**నిద్రలేమి:** రాత్రి సమయమునందు గోరువెచ్చగా గానీ, భరించగల వేడినీటితో శిరస్నానము చేయవలెను. రాత్రి సమయమునందు తేలికగా జీర్ణమగు ఆహార పదార్థములను భుజింపవలెను. పాదములకు శిరసునకు ఆముదము బాగా రాసి, నీరు పోసి నవనీతము చేసి రుద్దాలి.

**చెవిలో దురద, చెవిలో పుండు:** నువ్వుల నూనెలో చిన్నఉల్లి (వెల్లుల్లి) రెబ్బలు వేసి బాగా కాచి ఆ నూనె వడగట్టి దినమునకు రెండు పర్యాయములు వేయవలెను. 2 లేక 3 దినములకు ఒకసారి గ్లిజరిన్ వేసిన పుల్లకి దూదిని చుట్టి మెల్లగా తుడవవలెను. చెవిలో గుడ్డపీలిక అడ్డుపెట్టి చెవి అంతా స్టీమ్ ఆవిరి పట్టాలి. తేలికగా జీర్ణమయ్యే ఆహారపదార్థములలో ద్రవ పదార్థములనే సేవించాలి. శనగపిండి మాంసములేగాక నమలవలసి వచ్చే పదార్థములు సేవించుట మానటం అవసరము.

**కడుపునొప్పి:** శొంఠి పొడి, వాము పొడి, ధనియాల పొడి సమముగా తీసుకుని ఒక గ్లాసు నీటిలో వేసి మరగకాచి ఆ కషాయము సేవించినా కడుపు నొప్పి తగ్గును. చిటికెడు పరిమాణముగల పసుపు తగినంత, కొంచెము ఉప్పు ఒక గ్లాసు నీటిలో వేసి మరగకాచి చల్లారిన తర్వాత ఆ నీటిని సేవించినా కడుపు నొప్పి తగ్గును.

## ఆయుర్వేద చిట్కాలు 2

**వాతం:** వాతం అనగానే మనకి నొప్పి గుర్తొస్తుంది. కరెక్ట్‌గా మనకి నొప్పి తెలియాలంటే మన శరీరంలోని 'నెర్వస్ సిస్టం' పని చెయ్యాలి. కాబట్టి 'వాతం' అనే మాటని మనం అర్థం చేసుకోవడానికి శరీరంలోని మొత్తం 'నెర్వస్ సిస్టం' అధీనంలో ఉండి అన్ని క్రియలు వాతం వలన జరుగుతున్నాయి. అంతేకాకుండా మన శరీరంలో హార్మోన్ గ్రంథులు, మెటబాలిజమ్‌లో కొంతభాగం మన ఇంద్రియ వ్యవస్థలు కూడా 'వాతం' యొక్క ఆధీనంలోనే ఉంటాయి. మనం బయటి ప్రపంచంలో 'కమ్యూనికేట్' చెయ్యాలంటే వాతమే ముఖ్యమైనది. మనతో మనం కమ్యూనికేట్ చేసుకోవాలన్న ఈ వాతమే ప్రధానమే.

**కఫం:** శరీరంలోని జలధాతువు యొక్క అధికృతను కఫం అంటారు. దీనినే శ్లేష్మం అని కూడా అంటారు. మన శరీరంలోని సూక్ష్మ, స్థూలభాగాలన్ని ఒకదానితో మరొకటి సంబంధం ఏర్పరచుకోవడానికి శ్లేష్మమే కారణం. శరీరంలోని కఫం పెరగటం, తగ్గడం, జలతత్వంపైనే ఆధారపడి ఉంటాయి. అలాగే పంచభూతాలలోని పృధ్వి (భూమి) గుణం వలన కఫానికి 'స్థిరం' అనే గుణం ఏర్పడుతుంది. కఫం మనలోని 'ఓజస్సు' కి కారణం.

## ఆకుకూరలతో కలిగే మేలు 3

- సాధారణంగా వినియోగించే ఆకుకూరల్లో ఉండే పోషక విలువలు
- ఆకుకూరల్లో పోషక పదార్థాలు సమృద్ధిగా ఉంటాయి. అందుకే శరీర
- పెరుగుదల, దృఢత్వానికి, చక్కని ఆరోగ్యానికి ఇవి చాలా ముఖ్యమైనవి.
- భారతదేశంలో అనేక రకాల ఆకుకూరలు వినియోగంలో ఉన్నాయి. వీటిలో పాలకూర, తోటకూర, గోంగూర, మెంతికూర, మునగాకులు, పుదీన తదితరాలు ప్రముఖమైనవి.
- ఆకుకూరలు ఎక్కువగా ఖనిజ పోషకాలు, ఇనుముధాతువు కలిగి ఉంటాయి. శరీరంలో ఇనుములోపం కారణంగా అనీమియా వ్యాధికి గురవుతారు. గర్భవతులు, బాలింతలు(పాలిచ్చే తల్లులు), పిల్లలు ఈ వ్యాధికి ఎక్కువగా గురవుతారు.
- ప్రతిరోజూ తీసుకొనే ఆహారంలో ఆకుకూరలను తప్పకుండా చేర్చాలి. తద్వారా అనీమియాను నివారించి, చక్కని ఆరోగ్యాన్ని పొందవచ్చు.
- ఆకుకూరల్లో కాల్షియం, బీటాకెరోటిన్, విటమిన్ సి కూడా పుష్కలంగా ఉంటాయి.
- విటమిన్ఎ లోపం కారణంగా భారతదేశంలో ప్రతీ యేటా ఐదేళ్ళ లోపు వయస్సు పిల్లలు సుమారు 30 వేల మంది కంటిచూపును కోల్పోతున్నారు. ఆకుకూరలద్వారా లభించే కెరోటిన్ మనశరీరంలో విటమిన్ఎ గా మారి అంధత్వం రాకుండా చేస్తుంది.

## సంతోషకరమైన ఆరోగ్య జీవితానికి

# 40 చిట్కాలు

### ఆరోగ్యం

- పుష్కలంగా నీరు త్రాగండి.
- రాజు లాగా బ్రేక్ ఫాస్ట్ తీసుకోండి, ప్రిన్సు లాగా లంచ్ తీసుకోండి, బెగ్గర్ లాగా డిన్నర్ తీసుకోండి.
- చెట్లు మరియు మొక్కల మీద పెరిగే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోండి, మరియు మొక్కలలో తయారు కాబడే ఆహారాన్ని తక్కువగా తీసుకోండి.
- 3 E లతో జీవించండి - శక్తి (Energy), ఉత్సాహం (Enthusiasm) మరియు సానుభూతి (Empathy).
- ప్రార్థన మరియు పర్యాలోచనకోసం సమయాన్ని కేటాయించండి.
- ఎక్కువగా ఆటలు ఆడండి.
- మీరు గత సంవత్సరం కన్నా ఎక్కువ పుస్తకాలను చదవండి.
- ప్రతీ రోజు కనీసం 10 నిమిషాల పాటు మౌనంగా కూర్చోండి.
- 7 గంటల పాటు నిద్రపోండి.

### వ్యక్తిత్వం:

- ప్రతి రోజు 10-30 నిమిషాల పాటు నడవండి మరియు చిరునవ్వుతో నడవండి.
- మీ జీవితాన్ని ఇతరుల జీవితాలతో సరిపోల్చకండి. వారి ప్రయాణం దేని గురించి అని ఏ అవగాహన మీకు లేదు.
- ప్రతికూల ఆలోచనలు లేదా మీరు నియంత్రించలేని విషయాలను కలిగి ఉండొద్దు. బదులుగా అనుకూల ప్రస్తుత క్షణంలో మీ శక్తిని పెట్టుబడిగా పెట్టండి.
- అతిగా చేయొద్దు; మీ హద్దుల్లో వుండండి.
- మిమ్మల్ని మీరు ఎక్కువ సీరియస్ గా తీసుకోకండి; ఇంకెవ్వరూ చేయరు.
- పుకార్ల మీద మీ విలువైన శక్తిని వృథా చేయకండి.
- మీరు మేల్కొన్నప్పుడు ఎక్కువ కలలు కనండి.
- అసూయ వలన సమయం వృధా అవుతుంది. మీకు కావలసినవన్నీ మీకు ఇప్పటికే వున్నాయి.
- గతం యొక్క సమస్యలను మరిచిపోండి. అతని/ఆమె యొక్క గత తప్పులను మీ భాగస్వామికి గుర్తు చేయవద్దు. అది మీ ప్రస్తుత ఆనందాన్ని నాశనం చేస్తుంది.
- ఇతరులను అసహ్యించుకుంటూ సమయం వృధా చేయడానికి జీవితం చాలా చిన్నది. ఇతరులను అసహ్యించుకోకండి.
- అది మీ ప్రస్తుతాన్ని పాడుచేయకుండా ఉండడానికి, మీ గతాన్ని ప్రశాంతంగా ఉంచుకోండి.
- మీ సంతోషానికి మీరు తప్ప ఇతరులు ఎవ్వరూ బాధ్యులు కారు.
- జీవితం ఒక పాఠశాల మరియు మీరు నేర్చుకోవడానికి ఇక్కడ ఉన్నారు అని గ్రహించండి. సమస్యలు కనబడి దూరంగా వాడిపోవు ఆల్జీబ్రా తరగతి వంటి పాఠ్యాంశంలోని భాగంగా ఉంటాయి, కానీ మీరు నేర్చుకున్న పాఠాలు ఒక జీవితకాలం పాటు నిలిచిపోతాయి.
- ఎక్కువగా చిరునవ్వు చిందించండి మరియు నవ్వండి.
- ప్రతీ వాదనలో మీరే గెలవాలని లేదు. అనంగీకారాన్ని అంగీకరించండి.

### కమ్యూనిటీ

- తరచుగా మీ కుటుంబానికి కాల్ చేయండి.
- ప్రతీ రోజు ఇతరులకు ఏదో ఒక మంచి చేయండి.
- అందరినీ ప్రతీ దాని కొరకు క్షమించండి.
- 70 పైన & 6 లోపు వయస్సు కలిగిన వారితో సమయము గడపండి.
- కనీసం ముగ్గురు వ్యక్తులను ప్రతి రోజు నవ్వించడానికి ప్రయత్నించండి.
- ఇతర వ్యక్తులు మీ గురించి ఏమనుకుంటున్నారనేది నీకు అనవసరం.
- మీరు అనారోగ్యంగా వున్నప్పుడు మీ ఉద్యోగం మిమ్మల్నికాపాడదు. మీ కుటుంబము మరియు స్నేహితులు కాపాడుతారు. మీకు అందుబాటులో ఉంటారు.


### జీవితం

- సరైన పనులు చేయండి.
- ఉపయోగం లేనిదాన్ని, బాగా లేనిదాన్ని లేక ఆనందంగా లేనిదాన్ని వదిలి వేయండి.
- క్షమాగుణం అన్నింటినీ బాగుచేస్తుంది.
- ఒక పరిస్థితి ఎంత మంచిదైనా లేక చెడుదైనా, అది మారుతుంది.
- మీకు ఏవిధముగా అనిపించినా సరే, లేవండి, దుస్తులు వేసుకోండి మరియు బయటికి రండి.
- అత్యుత్తమమైనది ఇంకా రావలసి ఉంది.
- మీరు ఉదయం చురుకుగా మేల్కొన్నప్పుడు, దాన్ని అలాగే అంగీకరించవద్దు జీవితాన్ని అక్కున చేర్చుకోండి.
- మీ లోపల వుండేది ఎప్పుడూ సంతోషంగా వుంటుంది. కాబట్టి మీరు సంతోషంగా వుండండి.

### చివరిదైన ముఖ్యమైనది:

- జీవితాన్ని ఆస్వాదించండి!





# ధర్మ సందేహాలు

వ్యాసుడు చెపుతుంటే వినాయకుడు ఘంటం ఎత్తకుండా వ్రాసింది మన భారత దేశ చివర గ్రామమైన "మాన"లో. హిమాలయాల్లో ఉంది ఈ గ్రామం. భదిరినాత్ వెళ్ళినవారు తప్పని సరిగా ఈ గ్రామాన్ని దర్శిస్తారు. "జయ" కావ్య మనే మహాభారతాన్ని వినాయకుడు వ్యాసును

పలుకు ప్రకారం రాస్తుంటే పక్కన ప్రవహిస్తున్న సరస్వతి నది తన పరుగుల, ఉరుకుల శబ్దాలకి అంతరాయం కలగకూడదని మౌనం వహించి ప్రవహిస్తుంది. ఈ అద్భుతాన్ని మీరు ఇప్పుడు కూడా చూడవచ్చు. ఆ ప్రదేశాన్ని దాటగానే మళ్లి గలగలలు.

### పిల్లలకు పుట్టు వెంట్రుకలు ఎప్పుడు తీయాలి?

పిల్లలకు '9 ' వ నెలలో కాని, '11 'వ నెలలో కాని, '3 'వ సంవస్తరం లో కాని తీయవలెను.

### పిల్లలకు అన్నప్రాసన ఎన్నో నెలలో చేయాలి ?

ఆడ పిల్లలకు '5 ' వ నెలలో, మగ పిల్లలకు '6 ' వ నెలలో అన్న ప్రాసన చేయాలి.

### పంచామృతం, పంచగవ్యములు అని దేనిని అంటారు?

ఆవు పాలు,ఆవు పెరుగు, ఆవు నెయ్యి, తేనె, పంచదార, వీటిని పంచామృతం అని,

ఆవు పాలు, ఆవు పెరుగు, ఆవు నెయ్యి, ఆవు పేడ, ఆవు మూత్రము, వీటిని పంచగవ్యములు అంటారు.

### ద్వారానికి అంత ప్రాముఖ్యం ఎందుకు ఇస్తారు?

ద్వారానికి పైనున్న కమ్మి లక్ష్మి స్వరూపము, అందుకే దానికి మామిడి తోరణం కడతారు. క్రింద కమ్మి పవిత్రమైనది, కనుక దానికి పసుపు రాస్తారు. శాస్త్ర పరంగా చెప్పాలంటే గడప కు పసుపు రాయడం వల్ల క్రిమి కీటకాలు, విష పురుగులు ఇంట్లోకి రాకుండా ఉండటానికి అనుకోవచ్చు.

### తీర్థాన్ని మూడుసార్లు తీసుకుంటారు. ఎందుకు?

తొలితీర్థము శరీర శుద్ధికి,శుచికిరెండవ తీర్థం ధర్మ,న్యాయ ప్రవర్తనకు మూడవ తీర్థం పవిత్రమైన పరమేశ్వరుని పరమ పదము కొరకు.

తీర్థ మంత్రం:

అకాల మ్రుత్యుహరణం సర్వవ్యాది నివారణం
సమస్త పాప శమనం విశ్నుపాదోధకం శుభం.

### స్నానము ఎలా చేయవలెను?

నదిలో ప్రవహామునకు ఎదురుగ పురుషులు, వాలుగ స్త్రీలు చేయవలెను.

చన్నీటి స్నానము శిరస్సు తడుపుకొని, వేడి నీటి స్నానము పాదములు తడుపుకొని ప్రారంబించ వలెను.

స్నానము చేయునపుడు దేహమును పై నుండి క్రిందకు రుద్దు కొనిన కామేచ్చ పెరుగును. అడ్డముగా రుదుకోనిన కామేచ్చ నశించును.

సముద్ర స్నానము చేయునపుడు బయట మట్టిని లోపలి వేయవలెను. నదులలో, కాలువలు, చెరువులలో చేయునపుడు లోపల మట్టిని ముమ్మారు బయట వేయవలెను.(అవి పూడి పోకుండా ఉండటానఇకి)

### ఏ ప్రదేశాల్లో జపం చేస్తే ఎంత ఫలితము ఉంటుంది?

గృహంలో ఎంత చేస్తే అంత ఫలితం ఉంటుంది. నది ప్రాంతంలో చేస్తే రెట్టింపు ఫలితం వస్తుంది.

గోశాలలో చేస్తే వంద రెట్లు, యాగశాలలో అంతకు మించి ఫలితం వస్తుంది. పుణ్య ప్రదేశాల్లో,

దేవాతా సన్నిదిలోను చేస్తే పదివేల రెట్లు వస్తుంది. శివసన్నిదిలో చేస్తే మహోన్నతమైన ఫలం వస్తుంది. పులి తోలు మీద కుర్చుని జపిస్తే మోక్షం కలుగుతుంది. అలాగే వెదురు తడక మీద కుర్చుని జపం చేస్తే దరిద్రం ఆవహిస్తుంది.

రాతి మీద కుర్చుని జపిస్తే రోగాలు వస్తాయి. నేల మీద కూర్చొని చేస్తే దుఖము, గడ్డి మీద చేస్తే కీర్తి నాశనం అవుతుంది.

### పూజగది తూర్పు ముఖంలో ఉండాలని ఎందుకు అంటారు?

తూర్పునకు అధిపతి ఇంద్రుడు, ఉత్తరానికి అధిపతి కుబేరుడు. అందుకే పూజగది తూర్పుముఖంగా కాని, ఉత్తర ముఖం గా కాని ఉండాలని అంటారు. దక్షిణానికి అధిపతి యముడు. అందుకే దక్షిణ ముఖంగా ఉండకూడదని అంటారు.

### ఏ ఏ సమయాల్లో ఏ దేవుణ్ణి పూజించాలి?

సూర్య భగవానుని 4.30 నుంచి ఆరులోగా పూజించాలి. ఈ సమయంలో పూజ శ్రీ రాము నికి, శ్రీ వెంకటేశ్వరునికి కూడా ప్రీతీ. ఆరు నుంచి ఏడున్నర వరకు మహాశివుడ్ని, దుర్గను పూజించిన మంచి ఫలము కలుగును. మధ్యాహ్నము పన్నెండు గంటలప్పుడు శ్రీ ఆంజనేయ స్వామిని పూజించిన హనుమ కృపకు మరింత పాత్రులగుదురు. రాహువునకు సాయంత్రము మూడు గంటలకు పూజించిన మంచి ఫలితము కలుగుతుంది. సాయంత్రం ఆరు గంటల సమయాన అనగా సూర్యాస్తమయమున శివపూజకు దివ్యమైన వేల.రాత్రి ఆరు నుంచి తొమ్మిది వరకు లక్ష్మీదేవిని పూజించిన ఆమె కరుణ కటాక్షములు ఎక్కువగా ఉంటాయి. తెల్లవారు జామున మూడు గంటలకు శ్రీమహా విష్ణువును పూజిస్తే వైకుంటవాసుడి దయ అపారంగా ప్రసరిస్తుంది.

### హనుమంతునకు, సువర్చాలకు వివాహం జరిగిందా?

కొన్ని ఆలయాల్లో ఏకంగా వివాహం కూడా జరిపిస్తున్నారు. హనుమంతుడు బ్రహ్మచారి. సూర్యుని కుమార్తె పేరు సువర్చల. హనుమ సూర్యుని వద్ద విద్యాబ్యాసం చేశాడు. ఆ సమయంలో సువర్చల హనుమని ఇష్టపడింది. విషయం తెలిసిన సూర్యుడు

విద్యాభ్యాసం అనంతరం హనుమని గురుదక్షిణగా సువర్చలాను వివాహమాడమన్నాడు. హనుమ కలియుగాంతం వరకు ఆగమన్నాడు.

ఆ తర్వాత వివాహం చేసుకుంటానని చెప్పాడు. కాబట్టి సువర్చలను హనుమ కలియుగం అంతమైన తర్వాతే వివాహం చేసుకుంటాడు. ఇచ్చిన మాట ప్రకారం, సూర్యునికిచ్చిన గురుదక్షిణ ప్రకారం.

### ఈశాన్యాన దేవుణ్ణి పెట్టె వీలులేకపోతే?

మారిన జీవన పరిణామాల దృష్ట్యా, ఉద్యోగ నిర్వహనలవల్ల ఎక్కడికైనా వెళ్ళవలసి వస్తుంది. అలాంటప్పుడు దేవుణ్ణి ఈశాన్యాన పెట్టుకునే అవకాశం ఉండకపోవచ్చు. అలాంటప్పుడు దేవుడు పశ్చిమాన్ని చూసేలా ఏర్పాటు చేసుకోవాలి.

### పిల్లలు లేని వారు సుబ్రమణ్యస్వామిని ఎందుకు పూజిస్తారు?

పార్వతి,పరమేశ్వరులను దర్శించడానికిఅనేక మంది తాపసులు కైలసానికి వస్తారు.అందులో దిగంబర ఋషులు ఉండటంతో

సుబ్రమణ్యస్వామి హేళనగా నవ్వాడు. దానికి పార్వతిదేవి పుత్రుని మందలించి, మర్మాంగాలు సృష్టి వృద్ధి కోసం సృష్టించినవి,

జాతికి జన్మస్థానాలు అని తెలియచెప్పింది. తల్లి జ్ఞాన భోధతో సుబ్రమణ్యస్వామి సర్పరూపం దాల్చాడు కొంతకాలం. జీవకణాలు పాముల్లా ఉంటాయని మనకు తెల్సిందే. ఆ తర్వాత వాటికి అధిపతి అయాడు. అందు వల్లే జీవకణాల అధిపతి అయిన సుబ్రమణ్యస్వామి ని పూజిస్తే పిల్లలు పుట్టని దంపతులకు సంతానం కలుగుతుంది.

### మహాభారాతాన్ని వినాయకుడు ఎక్కడ వ్రాశాడు?

వ్యాసుడు చెపుతుంటే వినాయకుడు ఘంటం ఎత్తకుండా వ్రాసింది మన భారత దేశ చివర గ్రామమైన "మాన"లో. హిమాలయాల్లో ఉంది ఈ గ్రామం. భదిరినాత్ వెళ్ళినవారు తప్పనిసరిగా ఈ గ్రామాన్ని దర్శిస్తారు. "జయ" కావ్యమనే మహాభారతాన్ని వినాయకుడు వ్యాసును

పలుకు ప్రకారం రాస్తుంటే పక్కన ప్రవహిస్తున్న సరస్వతి నది తన పరుగుల,ఉరుకుల శబ్దాలకి అంతరాయం కలగకూడదని మౌనం వహించి ప్రవహిస్తుంది. ఈ అద్భుతాన్ని మీరు ఇప్పుడు కూడా చూడవచ్చు. ఆ ప్రదేశాన్ని దాటగానే మల్లి గలగలలు.

### శ్రీకృష్ణుడు నెమలి పించాన్ని ఎందుకు ధరిస్తాడు?

సృష్టిలో సంభోగం చెయ్యని ప్రాణి నెమలి మాత్రమే. శ్రీ కృష్ణుని పదహారువేలమంది గోపికలు. అన్నివేల మంది భామలతో శ్రీ కృష్ణుడు సరససల్లాపాలు మాత్రమే చేశాడు. అల్లరి చేసి ఆడాడు. అంతవరకే మెలిగాడు. ఆవిషయాన్ని తెలియచేయడమే శ్రీకృష్ణుడి

పైనున్న నెమలిపించం భావం. శ్రీకృష్ణుడు కొంటెవాడు మాత్రమే. అయితే శ్రీకృష్ణుడు భోగిగా కనిపించే యోగీశ్వరుడు. వారందరితో పవిత్ర స్నేహసన్నితంగా ఉన్నానని పదపదే చెప్పడమే నెమలిని ధరించడం. నెమలి అంత పవిత్ర మయినది కనుకే మన జాతీయపక్షి అయింది.

### అయిదో తనమంటే?

ముత్తయిదువ అని అర్థం. పసుపు, కుంకుమ, గాజులు, మెట్టెలు, మాంగల్యం. స్త్రీ ఈ అయిదు అలంకరణలతో కల కల లాడుతుండాలి. స్త్రీకి వివాహం అయిన తర్వాతే మెట్టెలు, మాంగల్యం వస్తాయి.

### స్త్రీలు జుట్టు విరబోసుకొని ఎందుకున్డరాదు?

ఈ చర్య పిశాచాలకు ఆహ్వానం వంటిది. అనేక దుష్ట గ్రహాలూ ఆ సమయంలో ఆవహించి కల్లోలపరిచే శక్తి జుట్టు విరబోసుకున్నప్పుడే వాటికి వస్తుంది. దానికి తోడు విరబోసుకున్న స్త్రీని చూసిన పురుశిడికి ఆ స్త్రీమీద కామం కలుగుతుంది. తద్వారా కుటుంబ సమస్యలు వస్తాయి. అలాగే జుట్టు విరబోసుకు తిరుగుతుంటే లక్ష్మిదేవి అక్కకు కూడా ఆహ్వానమే.

### దేవతల వాహనములు

| దేవతామూర్తులు | వాహనములు |
|---|---|
| గంగానది | మొసలి |
| యమునానది | తాబేలు |
| ఇంద్రుడు | ఐరావతం |
| చంద్రుడు, వాయుదేవుడు | లేడి |
| శివుడు | వృషభము |
| శని | కాకి, గ్రద్ద |
| సూర్యుడు | ఏడుఅశ్వాలు పూన్చిన రథం |
| రతిమన్మదులు | చిలుక |
| సరస్వతి,బ్రహ్మదేవుడు | హంస |
| లక్ష్మి దేవి | గుడ్లగూబ |
| పార్వతిదేవి | సింహము |
| అమ్మవారు | పెద్ద పులి |
| హనుమంతుడు | ఒంటె |

### ధర్మ, న్యాయ శాస్త్రాల్లో గర్భ స్రావం

ఇష్టంగా కాని, పరిస్థితులను బట్టి కాని ఎ స్త్రీ అయిన గర్భ స్రావం చేయిన్చుకోన్నచో ఆ పాపానికి ప్రాయశ్చితము లేదు. బ్రహ్మ హత్యా పాతకం కంటే రెండు రెట్లు అధికం. కాబట్టి దానికి కారణమైన మగ వానికి నాలుగు రెట్లు పాపాము.

### యజ్ఞోపవీతము నందు 9 పోగులేమిటి?

యజ్ఞోపవీతము తొమ్మిది పోగుల్లో తొమ్మిది దేవతలు ఉంటారు. బ్రహ్మ , అగ్ని, అనంతుడు, చంద్రుడు, పిత్రు దేవతలు, ప్రజా పతి వాయువు, సూర్యుడు , సర్వ దేవతలు నివశిస్తారు.

### సంధ్యా వందనము ఏ సమయంలో చేయాలి?

సూర్యోదయానికి అరగంట ముందు అంటే ఒకట్టిన్నర గడియల ముందు నక్షత్రములు సమాప్తమవుతాయి. కాబట్టి సూర్యోదయానికి అరగంట ముందు కాలం లోనే సంధ్యోపాసనం చేయాలి.

### పంచామృతము ఎలా తయారు చేయాలి?

పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచాదారాలని అరటి పండుతో జత చేర్చి కొబ్బరి నీరు కావలసినంత కలిపి చేసేది పంచామృతము. పాలు, పెరుగు, నెయ్యి,ఈ మూడు ఒక్కటి గానే లెక్కిన్చుకోవాలి.

### ఈ ఏడుగురు చిరంజీవులు


అశ్వద్ధామ, బలి చక్రవర్తి, వ్యాసుడు, హనుమంతుడు, విభీషణుడు, క్రుపాచార్యులు, పరుషు రాముడు, ఈ ఏడుగురు చిరంజీవులు.

నిత్యం వీరిని స్మరించడం వల్ల ఆనందంగా వందేళ్ళు జీవిస్తారు. ఎనిమిదో వానిగా మార్కండేయున్ని స్మరించడం ద్వారా మృత్యు భయం వీడిపోతుంది.

# ధర్మజిజ్ఞాస

## తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలంటారు కదా! మరి దేవుళ్లకి ఈ పూజలూ వ్రతాలూ ఎందుకు? తలిదండ్రులకి రోజూ నమస్కరిస్తే చాలుగా?!

భగవంతుడి పేరిట పూజలూ వ్రతాలూ చేస్తూ వాటిలో మునిగిపోయి వయసులో పెద్ద అయిన తల్లిదండ్రులకి సకాలంలో భోజనం పెట్టని పక్షంలో, అలాగే తలిదండ్రుల్ని సక్రమంగా గౌరవించని



పక్షంలో ఈ వ్రతాలూ, పూజలూ వ్యర్థమే అని చెప్పడం వాళ్లని ప్రత్యక్ష దైవాలనడంలోని అంతరార్థం. తిండి తినని పక్షంలో వ్యాధి వికటించే పరిస్థితిలో తల్లిగాని తండ్రిగాని ఉంటే వాళ్లకి ప్రత్యేకమైన వంటని చేయించి ఆబ్దికం నాడైనా సరే మరో ప్రదేశంలో భుజింప చెయ్యాలని ధర్మశాస్త్రం నిశ్చయించి చెప్పింది.

### ఏకలవ్యుని విషయంలో ద్రోణుడు ఎందుకలా చేశాడు?

ఏకలవ్యుడు ఒక ఆటవిక జాతి యువకుడు. ద్రోణాచార్యుని వద్ద విలువిద్యను అభ్యసించాలన్న తన కోరికను ద్రోణుడికి తెలియచేసాడు. కొన్ని కారణాల వల్ల ద్రోణుడు అతని కోరికను తిరస్కరించాడు. దాంతో ఏకలవ్యుడు బంకమట్టితో ద్రోణుని విగ్రహాన్ని ప్రతిష్ఠించుకుని స్వాధ్యయనం ప్రారంభించాడు. ఎంతో దీక్షతో విలువిద్యను అభ్యసించిన ఏకలవ్యుడు అర్జునునితో సమానంగా నైపుణ్యాన్ని సంపాదించాడు. ఒకసారి విలువిద్య సాధనకు అర్జునుడు, ద్రోణుడు తదితరులు అడవికి వేట కుక్కలను తీసుకువెళ్లారు. అందులోని ఒక కుక్క ఏకలవ్యుడు ఉన్న ప్రదేశానికి వెళ్లింది. కొత్తవేషధారణతో ఏకలవ్యుడు కనిపించేసరికి గట్టిగా అరిచింది. కుక్క అరుపుకు చిరాకు కలిగిన ఏకలవ్యుడు ఆ కుక్క నోరు తెరచి. తిరిగి మూసుకునే వ్యవధిలో దాని నోటిలోనికి 7 బాణాలు వేసాడు. తరువాత ఆ కుక్క అత్యంత దయనీయంగా అర్జునునికి కనిపించింది.

విచారించగా ఆ ప్రాంతంలో ఏకలవ్యుడు అనే అతను విలువిద్య నేర్చుకుంటున్నాడని తెలిసింది. ద్రోణాచార్యులు ఏకలవ్యుడిని చూడటానికి వెళ్లారు. ఏకలవ్యుడు తన గురువు గారికి ఘనంగా స్వాగతం పలికాడు. ఏకలవ్యుడి విలువిద్య చూసి ఎంతో సంతోషించారు. అయితే, విలువిద్యలో ఎంతో నైపుణ్యం ఉండి కూడా ధర్మాదర్మ విచక్షణ లేకుండా తనను చూసి అరచింది అనే చిన్న కారణానికి దాని నోట్లోకి బాణాలు వేసి మూగజీవం మీద తన నైపుణ్యాన్ని ప్రదర్శించిన ఏకలవ్యుడి వల్ల లోకానికి, ప్రజలకు ప్రమాదం ఏర్పడుతుందని భావించిన ద్రోణుడు, రాబోయే ప్రమాదాలను ముందే నివారించటానికి ఏకలవ్యుని కుడిచేతి బొటన వేలుని దక్షిణగా ఇమ్మని అడిగాడు. గురువు పట్ల ఎనలేని భక్తి ప్రపత్తులు గల ఏకలవ్యుడు తన భవిష్యత్తు గురించి ఏమాత్రం ఆలోచించక, తన కుడిచేతి బొటనవేలుని కోసి గురు దక్షిణగా సమర్పించాడు.

ద్రోణుడు ఆశించినట్లుగానే ఏకలవ్యుడు ఇక తన విలువిద్యను ప్రదర్శించ లేక పోయాడు.

# అన్నీ ఆయన కోసమే..


ఇస్లాం వెలుగు

మానవుడు ఈ ప్రపంచంలో అనేక వాటిని ప్రేమిస్తాడు. కొన్నింటిని చాలా ప్రియమైనవిగా భావిస్తాడు. తల్లిదండ్రుల్ని, భార్యాబిడ్డల్ని, బంధుమిత్రుల్ని ప్రేమిస్తాడు. తనఇంటిని, తన ఊరును, తన దేశాన్ని, తన జీవనసామగ్రిని, పెంపుడు జంతువుల్ని, కొన్ని వస్తువుల్ని, కొన్ని జ్ఞాపకాలను ప్రేమిస్తాడు. ఇది మానవ సహజం. ఆయా పరిధుల్లో ధర్మసమ్మతం. అయితే ఇవన్నీ దేవుని ప్రేమకు, ఆయన ప్రవక్తపై ప్రేమకు లోబడి ఉండాలి. దీన్నే ఈమాన్ (విశ్వాసం) అంటారు. దీని ప్రత్యేకత ఏమిటంటే, ఎప్పుడైనా ఈ రెండింటి మధ్య ఎదురుబొదురు వ్యవహారం సంభవిస్తే..

దేవుడు, దేవుని ప్రవక్త ప్రేమ మాత్రమే ఆధిక్యం పొందాలి. మిగతా ప్రేమలన్నీ తరువాతనే.ఒక వ్యక్తి దేవుని ప్రేమలో నిమగ్నమైనప్పుడు, దైవస్మరణ, చింతనలో లీనమైనప్పుడు, ఆరాధనలో, సేవలో రేయింబవళ్ళు గడినప్పుడు, కృతజ్ఞతా భావంతో అతని ఆత్మ తన్మయత్వం చెందుతున్నప్పుడు, దైవ మార్గంలో కష్టాలు, కడగండ్లు భరిస్తున్నప్పుడు దేవుని కరుణా కటాక్ష వీక్షణాలు అతనిపై ప్రసరిస్తాయి.

దైవం అతణ్ణి తన ప్రత్యేక అనుగ్రహానికి పాత్రుణ్ణి చేస్తాడు. ఈవిధంగా ఒక బలహీనుడైన మనిషి తన చిరు ప్రయత్నంతో దేవుని ప్రేమను పొందగలుగుతాడు. ఆయన కారుణ్యం అతనిపై కుండపోతగా వర్షిస్తుంది. అంటే సర్వకాల సర్వావస్థల్లో దైవ ప్రేమ, దైవప్రవక్త ప్రేమ ఉచ్ఛ్వాస నిశ్వాసలుగా ఉండాలి. ఏపని చేసినా, చేయక పోయినా దైవ ప్రేమ కోసం మాత్రమే కావాలి. ప్రవక్తమహనీయుల వారు ఇలా చెప్పారు. 'ఎవరైతే అల్లాహ్ కొరకే ప్రేమిస్తారో, అల్లాహ్ కొరకే ద్వేషిస్తారో, ఇచ్చినా ఆయన కోసమే, ఇవ్వకున్నా, నిరాకరించినా ఆయన కోసమే చేస్తారో అలాంటి వారు తమ విశ్వాసాన్ని పరిపూర్ణం చేసుకున్న వారవుతారు'.అంటే, మానవ సంబంధాలు కూడా దేవుని ప్రేమ బద్ధమై ఉండాలి. ఎటువంటి ప్రాపంచిక ప్రయోజనాలు కాని, భౌతిక అవసరాలు కాని వీటికి ప్రేరణ కాకూడదు.

ఎవరిపట్లనైనా ప్రేమానురాగాలు కలిగి ఉన్నామంటే, లేక ఎవరితోనైనా విభేధిస్తున్నామంటే దైవ సంతోషమే దానికి పునాది కావాలి. ఎవరికైనా ఏదైనా ఇచ్చినా అది కూడా దైవం కోసమే కావాలి. ఒక నిరుపేదకు ఫలానా సాయం చేయడం వల్ల దేవుడు నన్ను ప్రేమిస్తాడు అన్నభావనే పునాదిగా




ఉండాలి. ఎంతగొప్ప పని చేసినా, ఎంతమంచి పని చేసినా దైవ ప్రసన్నత కోసం మాత్రమే చేయాలి. దాని వెనుక మరే ప్రయోజనమూ ఉండకూడదు. ఏదో ఆశించి చేయకూడదు. నలుగురూ చూడాలని, తనను పొగడాలని ప్రదర్శనా బుద్ధితో చేస్తే అది ఎంత గొప్ప సత్కార్యమైనా బూడిదలో పోసిన పన్నీరే.

# విధేయత లేని ప్రార్థనలు అర్థరహితం

ప్రవాహం లాంటి ప్రార్థనా ధాటి కొందరిది. అంతటి ఆత్మీయావేశం వారి నిజ జీవితంలో ఉంటుందా అంటే అనుమానమే. అద్భుతమైన పదాలు ఏరి కూర్చిన పూదండ మరికొందరి ప్రార్థన. ఆ ఆత్మీయ సౌందర్యం వారి విశ్వాస జీవితంలో మాత్రమే కనిపించదు.. నవరసాలూ గొంతులోనే పలికిస్తూ సాగే ఏక పాత్రాభినయం మరికొందరి ప్రార్థన. కాని వారి విశ్వాస జీవితం నిండా నీరసమే, నటనే. దేవునితోనే నేరుగా సంభాషించే మహిమానందకరమైన సాధనంగా దేవుడే మనకిచ్చిన 'ప్రార్థన' అనే ఆరాధనా మాధ్యమం తాలూకు సరికొత్త రూపాలివి. ప్రార్థనాశక్తిని తక్కువచేసే ప్రయత్నం కానే కాదిది.

'విశ్వాసికి ప్రార్థన ప్రాణవాయువు'. ప్రార్థన సర్వస్వమే, కాని మన క్రియలకు ప్రత్యామ్నాయం కాదు. ఐగుప్తు దాస్య విముక్తి నాటి రాత్రి మోషే వెంబడి నడిచిన లక్షలాది మంది ఇశ్రాయేలీయులు తమ త్రోవలో ముందుకు సాగకుండా అడ్డుపడ్డ ఎర్ర సముద్రాన్ని, వెనక తరుముకొస్తున్న ఫరో సైన్యాన్ని చూసి భయపడి 'ఐగుప్తులో మాకు సమాధులు లేవని మమ్మల్నిక్కడికి తెచ్చావా?' అంటూ మోషే మీద విరుచుకుపడగా, వారికి భయపడి మోషే దేవుణ్ణి ప్రార్థిస్తుండగా, ఇది ప్రార్థించే సమయమా? అని గద్దిస్తూ,'నీ చేతి లోని కర్రతో సముద్రాన్ని కొట్టి, అదిచ్చే దారిలో ముందుకు సాగిపో!!' అన్నాడు దేవుడు (నిర్గమ 14:13–16). దేవుని ఆజ్ఞలకు



విధేయులవడానికన్నా ప్రార్థించడానికే ప్రాధాన్యతనిచ్చే వారికి దేవుడు వేసే మొట్టికాయ ఇది.

ప్రార్థన గొప్పది కాని దేవుని పట్ల, దేవుని ఆజ్ఞలపట్ల మన 'విధేయత' మరెంతో గొప్పది. క్రియలు లేని, దేవుని పట్ల విధేయత లేని ప్రార్థన అర్థరహితమైనది. యెరికో తర్వాత 'హాయి' పట్టణంలో ఇశ్రాయేలీయులు ఓడినపుడు మొహం చెల్లక ప్రార్థిస్తున్న యెహోషువను, ఓటమికి కారణమైన పాపం ఎక్కడుందో తెలుసుకోకుండా ప్రార్థన ఎందుకు చేస్తున్నావని దేవుడు నిలదీశాడు (యెహోషువ 7:10). అపుడు ఆకాను అనే వ్యక్తి చేసిన అవిధేయతా పాపం బట్టబయలై, ప్రాయశ్చిత్తం కూడా జరిగింది. 'నీవు బలిపీఠం మీద అర్పణ చెల్లిస్తున్నపుడు, ఎవరితోనైనా నీకు విరోధమున్నదని గుర్తొస్తే, అర్పణనొదిలేసి వెళ్లి ముందు సమాధానపడాలి' అన్న యేసుక్రీస్తు ఆదేశం కొత్తనిబంధనకాలపు మన ప్రార్థనలను సరికొత్తగా నిర్వచిస్తోంది (మత్తయి 5:23,24). ప్రార్థనకన్నా, అర్పణకన్నా నిర్దోషమైన హదయానికే దేవుడు విలువనిస్తాడు.

## ఎన్నికల ముంగిట
# జనసేనకు భారీ షాక్..
### పార్టీ అధికారిక యూట్యూబ్ ఛానల్ హ్యాక్!!

**అమరావతి,ఏప్రిల్13(వెలుతురు):** సరిగ్గా ఇంకా నెల రోజుల్లో 2024 ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికలు జరగబోతున్నాయి. కేవలం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు మాత్రమే కాదు దేశవ్యాప్తంగా ఉన్న లోక్ సభ ఎన్నికలు కూడా అదే రోజు జరగబోతున్నాయి. విడతల వారీగా జరగబోతున్న ఈ ఎన్నికలకు సంబంధించి ఇప్పుడే దాదాపు అన్ని రాష్ట్రాల లో అధికార ప్రతిపక్షాలు హెూరాహెూరీ పోరాడుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే అధికార వైసిపి మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తుంటే ప్రతిపక్ష టిడిపి పవన్ కళ్యాణ్ జనసేన, బిజెపితో కలిసి కూటమిగా ఏర్పడింది. అయితే సరిగ్గా ఎన్నికల ముందు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీకి ఊహించని షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన అధికార యూట్యూబ్ ఛానల్ ని హ్యాకర్లు హ్యాక్ చేశారు. జనసేన అధికార యూట్యూబ్ ఛానల్ కి 1.4 మిలియన్ సబ్స్క్రైబర్లు ఉండేవారు. అలాంటి ఛానల్ ని హ్యాక్ చేసిన హ్యాకర్లు దాని పేరును మైక్రోస్ట్రాటజీగా మార్చేశారు. అంతేకాదు యూట్యూబ్ బ్యాన్ చేసిన బిట్ కాయిన్ గురించి కొన్ని లైవ్ వీడియోలు కూడా ప్రారంభించారు. ఈ విషయం యూట్యూబ్ దృష్టికి వస్తే చానల్ ని పూర్తిగా బ్యాన్ చేసే అవకాశం ఉంది. అయితే ఈలోపు జనసేన టెక్నికల్ టీం కనుక యూట్యూబ్ సంస్థ దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్తే ఛానల్ ని మళ్ళీ పునరుద్ధరించే అవకాశం కనిపిస్తోంది.

## నమ్ముకున్న వారిని మోసం
# చేయడమే చంద్రబాబు నైజం
### - రాజేంద్ర కుమార్ రెడ్డి ఆరోపణ

**అమరావతి,ఏప్రిల్13(వెలుతురు):** నెల్లూరు జిల్లాను నల్లపరెడ్డి కుటుంబం ఎంత అభివృద్ధి చేసిందో ప్రజలందరికీ తెలుసు అని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సోదరుడు రాజేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. కోవూరులో మా నాన్న శ్రీనివాసులు రెడ్డిని మూడుసార్లు, మా అన్న ప్రసన్న కుమార్ రెడ్డిని ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారు.. నెల్లూరు జిల్లాకు తెలుగంగ ప్రాజెక్టును తీసుకువచ్చిన ఘనత మా తండ్రిదే.. మహిళలంటే మాకు చాలా గౌరవం.. నమ్ముకున్న వారిని మోసం చేయడం చంద్రబాబు నైజం అని ఆయన ఆరోపించారు. కోవూరులో మూడు సంవత్సరాల పాటు దినేష్ రెడ్డిని తిప్పారు.. టికెట్ కూడా ఇస్తానని హామీ ఇచ్చారు.. చివరకు మొండి చేయి చూపి ప్రశాంతి రెడ్డికి టికెట్ ఇచ్చారు.. వెంకటగిరిలో కూడా నన్ను ఇదేవిధంగా చంద్రబాబు మోసం చేశారు.. అప్పట్లో నాకు టికెట్ ఇస్తానని చెప్పి చివరి నిమిషంలో సినీ నటి శారదను రంగంలోకి దించారు అని రాజేంద్ర కుమార్ రెడ్డి పేర్కొన్నారు. నల్లపరెడ్డి కుటుంబం చేసిన అభివృద్ధి ఏమిటో ప్రశాంతి రెడ్డి తెలుసుకోవాలి అని రాజేంద్ర కుమార్ రెడ్డి చెప్పారు. ప్రజలు అన్నీ ఆలోచించి ఈసారి ఓటు వేయాలి అని పిలుపునిచ్చారు. మరోసారి కోవూరులో మా అన్న నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి విజయం సాధిస్తాడు అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు మంచి చేయడమే మాకు తెలుసు.. అలాంటిది మాపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆయన చెప్పుకొచ్చారు. చంద్రబాబు లాగా తప్పుడు పనులు చేసే వ్యక్తులం తాము కాదన్నారు. రాష్ట్రంలో మరోసారి సీఎం జగన్ పరిపాలనలో పరుగులు పెట్టిస్తారని చెప్పారు. ఈసారి 175 కి 175 అసెంబ్లీ స్థానాల్లో గెలిచి ప్రభంజనం సృష్టిస్తుందని నల్లపరెడ్డి రాజేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు.

## చంద్రబాబు కులాల మధ్య
# గొడవలు సృష్టించే ప్రయత్నం
### అధికారంలోకి వచ్చేందుకు ఈరకంగా ప్లాన్..!
### మంత్రి వేణుగోపాలకృష్ణ విమర్శలు

**అమరావతి,ఏప్రిల్13(వెలుతురు):** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కుల సమాజాన్ని.. బీసీలను న్యూనతా భావంతో చంద్రబాబు మాట్లాడారు అని మంత్రి వేణుగోపాలకృష్ణ అన్నారు. నాయి బ్రాహ్మణులను తోకలు కత్తిరిస్తానన్నాడు.. సమస్యలు వినమని మత్స్యకారులు చెబితే తోలు తీస్తానన్నాడు.. తాను అన్న మాటలను మరిచిపోయి ప్రజలు దగ్గరికి వచ్చి.. ఇప్పుడు సూక్తులు చెబుతున్నాడు.. తన కొడుకుని ఎలా ముఖ్యమంత్రి చేయాలి.. ఇతర పార్టీలతో ఎలా బేరసారాలు చేయాలనే ఆలోచన తప్ప వేరొకటి లేదు అని ఆయన ఆరోపించారు. మాటలు చంద్రబాబు మాట్లాడేవన్నీ అబద్ధాలే.. స్థానిక సంస్థల రిజర్వేషన్లు తగ్గడానికి చంద్రబాబు కారణం కాదా అంటూ ప్రశ్నించారు. తగ్గిన రిజర్వేషన్ల నెపాన్ని అధికార పార్టీపై నెట్టి లాభం పొందాలని అనుకోలేదా అంటూ అడిగారు. 50 శాతం రిజర్వేషన్లు మించకూడదని కోర్టుకు వెళ్లి అడ్డుకున్నది ఎవరు..? అని వేణుగోపాల కృష్ణ క్వశ్చన్ చేశారు. చంద్రబాబు బీసీలకు పెన్షన్ పెంపు అని చెబుతున్నావు... ఇదో పెద్ద అబద్ధం అని మంత్రి వేణుగోపాలకృష్ణ తెలిపారు. జన్మభూమి కమిటీలతో నువ్వు చేసిన వికృత క్రీడలు జనం మర్చిపోలేదు.. ఐదేళ్ల నీ పరిపాలన కాలంలో పెన్షన్ పెంపు గురించి ఆలోచించావా అని ప్రశ్నించారు. సీఎం జగన్ పింఛన్లు పెంచితే దానిపై అక్కసు చూపిస్తావా అంటూ మండిపడ్డారు. మీ పార్టీ ఏనాడైన బీసీలకు రాజ్యసభ స్థానాలు కేటాయించావా అన్నారు. ఇవాళ సీఎం జగన్ నలుగురు బీసీలకు రాజ్యసభ స్థానాలు ఇచ్చారు.. సోషల్ ఇంజనీరింగ్ చేస్తానన్న పవన్ కళ్యాణ్ కూడా ఒక సీటు శెట్టి బలిజలకు కేటాయించలేకపోయాడు.. రెండు సామాజిక వర్గాలను విడదీసి నీ పబ్బం గడుపుకుంటున్నావ్.. కులాల మధ్య గొడవలు సృష్టించడం ద్వారా అధికారంలోకి రావాలనుకోవడం నీ ఆలోచన అని మండిపడ్డారు. ఫీజు రియంబర్స్మెంట్ సగానికి సగం తగ్గించి బీసీలను ఉన్నత విద్యకు దూరం చేయాలనుకున్నావు.. చంద్రబాబు బీసీల ద్రోహి అంటూ మంత్రి మంత్రి వేణుగోపాలకృష్ణ ఆరోపించారు.

## కనకదుర్గ వారధిపై
# సీఎం జగన్ బస్సుయాత్ర

**అమరావతి,ఏప్రిల్13(వెలుతురు):** రెండోవసారి అధికారమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర జైత్రయాత్రలా కొనసాగుతోంది. ఎన్టీఆర్ జిల్లాలోకి సీఎం జగన్ బస్సు యాత్ర ప్రవేశించింది. ప్రకాశం బ్యారేజ్‌పై అరుదైన ఘట్టం ఆవిష్కృతమైంది. బస్సుయాత్ర జన జాతరను తలపించింది. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కొనసాగుతున్న యాత్రకు



అశేష జనవాహిని బ్రహ్మరథం పడుతోంది. అయితే సందర్భంగా తాడేపల్లి జంక్షన్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బస్సుయాత్రకు ఆయన సతీమణి వైఎస్ భారతి సంఘీభావం తెలిపారు. బస్సుయాత్రలో వస్తున్న మార్గంలో జనంతో పాటు కలిసి పోయారు భారతి. ఈ సందర్భంగా జనంతో పాటు కలిసిపోయిన భారతి, ముఖ్య మంత్రికి అభివాదం చేశారు. దీంతో ప్రతిగా బస్సులో నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అభివాదం చేశారు. ప్రజలు, అభిమానుల మధ్య నుంచే ముఖ్యమంత్రికి భారతి అభివాదం చేశారు.

# రాజకీయాలకు గుడ్ బై చెప్పిన కిషోర్ చంద్రదేవ్
### అదేబాటలో శత్రుచర్ల విజయరామరాజు

**అమరావతి,ఏప్రిల్13(వెలుతురు):** విజయనగరం జిల్లా నుండి మరో ఇద్దరు రాజకీయ ఉద్దండులు ప్రత్యక్ష రాజకీయాలకు గుడ్ బై చెప్పారు. ఇప్పటికే ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా కీలక పదవులు నిర్వహించిన అశోక్ గజపతి రాజు.. రాజకీయాలకు గుడ్ బై చెప్పగా అదే విజయనగరం జిల్లా నుంచి మరో ఇద్దరు కీలక సీనియర్ నేతలు కూడా రాజకీయాలకు దూరం కావడం హాట్ టాపిగ్గా మారింది. నాలుగు దశబ్దాలకుపైగా దేశ, రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించిన ఆ ఇద్దరు నేతలు ఇప్పుడు రాజకీయాలకు దూరమయ్యారు. రాజకీయాల్లో తమకంటూ ఓ ప్రత్యేక ముద్ర వేసుకున్న ఆ ఇద్దరు ప్రత్యక్ష రాజకీయాలకు గుడ్ బై చెప్పటం ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్?గా మారింది. వారిలో ప్రధానంగా జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన మాజీ కేంద్రమంత్రి వైరిచర్ల కిషోర్ చంద్రదేవ్ ఒకరు. 1977 ఎన్నికల్లో తొలిసారి ఎన్నికల్లో ఎంపిగా పోటీచేసి పార్లమెంట్?లో అడుగుపెట్టిన కిషోర్ చంద్రదేవ్ నాటి నుండి నేటి వరకు రాజకీయాల్లో తిరుగులేని నాయకుడిగా వ్యవహరించారు. ఇప్పటివరకు ఐదు సార్లు లోక్ సభకు, ఒకసారి రాజ్యసభకు ఎన్నికైన కిషోర్ చంద్రదేవ్ కేంద్ర పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ శాఖతో పాటు అనేక కీలక కేంద్ర మంత్రిత్వ శాఖలకు మంత్రిగా పనిచేశారు. అంతేకాకుండా జాతీయ పార్టీ అయిన అఖిల భారత కాంగ్రెస్ పార్టీ జాతీయ సభ్యులుగా, వార్ రూమ్ సభ్యులుగా కీలకంగా వ్యవహరించారు. ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన కిషోర్ చంద్రదేవ్ అరకు పార్లమెంట్ నియోజకవర్గం నుండి 2009 వరకు వరుసగా గెలుస్తూ వచ్చారు. ఆ తరువాత జరిగిన పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ నుండి



టిడిపిలో జాయిన్ అయ్యి 2019లో అరకు పార్లమెంట్ నుండి టిడిపి తరపున పోటీ చేసి ఓటమిపాలయ్యారు. అయితే నిన్న మొన్నటి వరకు టిడిపిలో కొనసాగిన కిషోర్ చంద్ర దేవ్ ఇటీవల టిడిపి ఎన్డీఏలో చేరడంతో టిడిపి నిర్ణయాన్ని విభేదిస్తూ ఆ పార్టీకి రాజీనామా చేశారు. సుమారు డెబ్బై ఏళ్ల పైబడిన కిషోర్ చంద్రదేవ్ ప్రస్తుతం జరుగునున్న ఎన్నికల్లో కూడా అరకు పార్లమెంట్ నుండి ఎంపీ అభ్యర్థిగా ఏదో ఒక పార్టీ నుండి బరిలో దిగుతారని అంతా అనుకున్నారు. కానీ కిషోర్ చంద్రదేవ్ ఎన్నికల బరిలో లేకపోవడంతో జిల్లాలో పెద్ద చర్చే నడిచింది. అయితే కిషోర్ చంద్రదేవ్ అనారోగ్య పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యక్ష రాజకీయాలకు గుడ్ బై చెప్పారని అంటున్నారు ఆయన అనుచరులు. ఇక జిల్లాకు చెందిన మరో కీలక నేత శత్రుచర్ల విజయరామరాజు. 1978 నుండి రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా ఉన్న శత్రుచర్ల ఇప్పటివరకు ఆరు సార్లు ఎమ్మెల్యేగా మూడు సార్లు ఎంపీగా, ఒక సారి ఎమ్మెల్సీగా పనిచేశారు. రాష్ట్ర అటవీ శాఖ, రవాణా శాఖతో పాటు పలు కీలక శాఖలకు మంత్రిగా పనిచేశారు. తరువాత 2014 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నుండి టిడిపిలోకి జాయిన్ అయిన శత్రుచర్ల 2014 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు.. ఆ తరువాత 2017లో జరిగిన స్థానిక సంస్థల నుండి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఈయన రాష్ట్ర రాజకీయాల్లో పలు క్లిష్ట పరిస్థితుల్లో కీలకంగా వ్యవహరించారు. అయితే ప్రస్తుతం ఈయన అనారోగ్య కారణాలతో ఎన్నికలకు దూరం అవ్వడంతో పాటు ప్రత్యక్ష రాజకీయాలకు సైతం గుడ్ బై చెప్పారు. దశాబ్దాల పాటు రాజకీయాల్లో ఉన్న ఈ ఇద్దరు నేతలు ఇప్పుడు రాజకీయాల నుండి నిష్క్రమించడంతో వీరి అభిమానులు, అనుచరులు ఆవేదన చెందుతున్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో కీలకంగా ఉన్న వీరిద్దరిపై ఇప్పటి వరకు ఒక్క అవినీతి మరక కూడా లేకపోవడం విశేషం.

# అంతరిక్షయానంతో చరిత్ర లిఖించబోతున్న తొలి తెలుగు వ్యక్తి
### న్యూ షెపర్డ్ మిషన్‌లో టూరిస్ట్‌గా వెళ్లనున్న తోటకూర గోపిచంద్

**అమరావతి,ఏప్రిల్13(వెలుతురు):** తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎంతోమంది ప్రపంచ వ్యాప్తంగా పేరు తెచ్చుకుంటున్నారు. మన దేశంలోనే కాకుండా వివిధ దేశాల్లో కూడా ఫేమస్ అవుతున్నారు. ఇప్పుడు మరో తెలుగు వ్యక్తి సరికొత్త రికార్డ్ సృష్టించబోతున్నాడు. అంతరిక్షయానంతో చరిత్ర లిఖించబోతున్నాడు. అంతరిక్షయానం అనగానే దేశవిదేశీయుల పేర్లు గుర్తుకు వస్తాయి. ఇప్పటివరకు ఎంతోమంది విదేశీయులు వివిధ మిషన్ల ద్వారా అంతరిక్షంలోకి వెళ్లారు. కానీ.. తెలుగువారు ఎవరూ అంతరిక్షంలో అడుగుపెట్టలేదు. ఆ లోటును తీర్చబోతున్నారు మన తెలుగు వ్యక్తి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గోపిచంద్ తోటకూర అనే వ్యక్తి తొలిసారి అంతరిక్షంలోకి వెళ్లి రికార్డు సృష్టించబోతున్నాడు. అమెరికాకు చెందిన బ్లూ ఆరిజిన్ సంస్థ చేపట్టిన న్యూ షెపర్డ్ మిషన్‌లో భాగంగా గోపిచంద్ తోటకూర టూరిస్ట్‌గా వెళ్లనున్నారు. దాంతో.. అంతరిక్షంలోకి వెళ్లే తొలి తెలుగు వ్యక్తిగా గోపిచంద్ తోటకూర చరిత్రకెక్కబోతున్నారు. స్పేస్ టూర్లకు ప్రఖ్యాతిగాంచిన బ్లూ ఆరిజిన్ ఈ విషయాన్ని



వెల్లడించింది. విజయవాడకు చెందిన గోపిచంద్ తోటకూర అమెరికాలో స్థిరపడ్డారు. అట్లాంటా రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ప్రిజర్వ్ లైఫ్ అనే వెల్‌నెస్ సెంటర్‌కు గోపిచంద్ కో ఫౌండర్‌గా ఉన్నారు. ఎంబ్రీ-రిడిల్ ఏరోనాటికల్ యూనివర్సిటీ నుంచి ఏరోనాటికల్ సైన్స్‌లో గోపిచంద్ బీఎస్సీ పూర్తి చేశారు. గతంలో పైలట్‌గానూ ట్రైనింగ్ తీసుకున్నారు. ఈ క్రమంలోనే.. బ్లూ ఆరిజిన్ మిషన్ ద్వారా అంతరిక్షయానం చేయబోతున్నారు. అయితే.. బ్లూ ఆరిజిన్ అధికారికంగా ప్రకటించే వరకు అంతరిక్షంలోకి వెళ్తున్నట్లు తన కుటుంబానికి తెలియదన్నారు గోపిచంద్. ఇక.. బ్లూ ఆరిజిన్ సంస్థ ఇప్పటివరకు 6 మిషన్లలో 31 మందిని స్పేస్‌లోకి తీసుకెళ్లింది. వీరంతా సముద్రమట్టానికి 80-100 కిలోమీటర్ల ఎగువన ఉండే కర్మన్ లైన్ వరకు వెళ్లి తిరిగివచ్చారు. మొత్తం 11 నిమిషాల పాటు సాగనున్న ఈ యాత్ర.. ధ్వని కంటే 3 రెట్లు ఎక్కువ వేగంతో ప్రయాణించనున్నారు. కర్మన్ లైన్‌ను దాటి కొన్ని నిమిషాల పాటు భారరహిత స్థితిని అనుభవిస్తారు. ఆ తర్వాత అక్కడి నుంచి భూమిని చూస్తూ మెల్లగా పారాచూట్ల సాయంతో క్యాప్స్యూల్‌లో కిందికి దిగనున్నారు.

# మన బతుకులు మార్చే నాయకుడిని ఎన్నుకోవాలి
### ఓటు వేసేటప్పుడు అప్రమత్తంగా లేకుంటే మళ్లీ మోసపోతాం
### 98శాతం హామీలు విస్మరించడం చంద్రబాబు ట్రాక్ రికార్డ్
### నేతన్నలకు పంగనామం పెట్టిన ఘనుడు బాబు
### చేనేత చెల్లెమ్మ లావణ్యకు మంగళగిరి టిక్కెట్ ఇచ్చా
### చేనేత కార్మికులతో ముఖాముఖిలో జగన్

**మంగళగిరి,ఏప్రిల్13(వెలుతురు):** ఎన్నికల్లో మన బతుకులు మార్చే నాయకుడిని ఎన్నుకోవాలని వైకాపా అధినేత, సిఎం జగన్ పిలుపునిచ్చారు. 98శాతం హామీలు విస్మరించడం చంద్రబాబు ట్రాక్ రికార్డ్ అని జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఓటు వేసేటప్పుడు అప్రమత్తంగా లేకుంటే మళ్లీ మోసపోతామని సూచించారు. జగన్ మేమంతా సిద్ధం బస్సుయాత్ర మంగళగిరికి చేరుకుంది. ఈ సందర్భంగా సీఎం జగన్ చేనేత కార్మికులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..ఇంటి స్థలాలను ఇవ్వకుండా అడ్డుకున్న చంద్రబాబుని నిలదీయాలన్నారు. ఒక్కరికైనా సెంట్ స్థలం ఇచ్చారా?. మనం స్థలం ఇస్తే కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారు. ఒక్క ఇల్లయినా ఇచ్చారా?. చేనేత కార్మికులకు ఇల్లు, మగ్గం అని చంద్రబాబు మోసం చేశారు. అందుకు భిన్నంగా తాను నేతన్న నేస్తం పథకం కింద రూ.970కోట్లు చేనేత కార్మికులకు అందించాం. మగ్గం ఉన్న ప్రతీ కుటుంబానికి చేయూతనిచ్చిన ప్రభుత్వం మనదన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా లబ్ధి జరిగింది. గతంలో ఎప్పుడైనా ఇలాంటి పథకం అమలు చేసిన సందర్భం ఉందా అని ప్రశ్నించారు. . నేతన్నల సంక్షేమం, అభివృద్ధి కోసం రూ.3706 కోట్లు ఖర్చు చేశాం. 1.06లక్షల మందికి లబ్ధి జరిగిందన్నారు. గతంలో లంచాలు ఇస్తే కూడా సంక్షేమ పథకం అందని పరిస్థితి ఉండేదన్నారు. దళారులు లేకుండా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాం. నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో నగదు జమ చేసిన ప్రభుత్వం మనది. ఎన్నికల్లో మన బతుకులు మార్చే నాయకుడిని ఎన్నుకోవాలి. 2014 ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను చంద్రబాబు నెరవేర్చలేదు. వాలంటీర్ వ్యవస్థతో అవ్వాతాతలకు పెన్షన్ అందించిన ప్రభుత్వం మనది. పెన్షన్‌ను రూ.3వేలకు పెంచి అందించే అవకాశం నాకు వచ్చింది. 50 శాతం వెనుకబడిన వర్గాలకు టికెట్ ఇచ్చిన ఘనత మనదే. దేశ రాజకీయ చరిత్రలోనే ఇది ఒక రికార్డు. బీసీలు ఎక్కువగా ఉన్నా.. చంద్రబాబు బీసీలకు సీటు ఇవ్వలేదు. కుప్పంలో కూడా బీసీలే ఎక్కువ.. అక్కడా బీసీలకు టికెట్ ఇవ్వరు. మనం మాత్రం చేనేత వర్గానికి చెందిన చెలెమ్మెకు టికెట్ ఇచ్చాము. మంగళగిరిలో లక్షా 20వేల ఇళ్లున్నాయి. లక్షా 8వేల ఇళ్లకు నేరుగా సంక్షేమ పథకాలు అందించాం. 90 శాతం ఇళ్లకు లంచాలకు తావులేకుండా లబ్ధి జరిగింది. నేరుగా వారి




ఖాతాల్లోనే నగదు జమ చేసిన ప్రభుత్వం మనదని తెలిపారు. రంగురంగుల మేనిఫెస్టోతో వస్తున్న చంద్రబాబు విషయం జాగ్రత్తగా ఉండాలన్నారు. సూపర్ సిక్స్, సెవెన్ అంటూ వస్తున్న చంద్రబాబు గతంలో చేసిన అన్యాయాన్ని గుర్తుచేసుకోవాలని సూచించారు.

గత చంద్రబాబు పాలనను మీరు చూశారు. 58 నెలల కాలంలో మీ బిడ్డ పాలనను చూశారు. ప్రతీ పేదవాడి గుండెల్లో నిలిచేలా మీ బిడ్డ అడుగులు వేశాడు. 58 నెలల పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజల నుంచి వింటున్నాను. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలకు సూచనలు తీసుకుంటున్నాను. చంద్రబాబుకు ఉన్నంత నెగిటివిటీ అనుభవం నాకు లేదన్నారు. చేనేత కార్మికులను కూడా చంద్రబాబు మోసం చేశాడు. 2014లో కూటమిగా వచ్చి చంద్రబాబు ఏం చేప్పారో గుర్తు చేసుకోండి. ఓటు వేసేటప్పుడు అప్రమత్తంగా లేకుంటే మళ్లీ మోసపోతాం. గతంలో 98 శాతం హామీలను ఎగ్గొట్టారు. 2 శాతం హామీలను మాత్రమే నెరవేర్చారు. గత పాలనకు, మన పాలనకు తేడాను మీరే గమనించారు. చంద్రబాబు రంగురంగుల మేనిఫెస్టోతో వస్తున్నారు. సూపర్ సిక్స్, సెవెన్ అంటూ వస్తున్నారు. గతంలో కూడా ముగ్గురు కలిసే వచ్చారని విమర్శించారు. మంగళగిరిలో చేనేతలు ఎక్కువ.. అందుకే ఆర్కేతో మాట్లాడి చేనేత కుటుంబానికి చెందిన నా చెల్లెమ్మ మురుగుడు లావణ్యకి టికెట్ ఇచ్చామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. మరో వైపు చంద్రబాబు ఆయన కొడుకు ఏం చేస్తున్నారు. బీసీలు ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో వాళ్లే నిలబడి కోట్లకి కోట్లు డబ్బు ఖర్చు చేస్తున్నారని అంటూ దుయ్యబట్టారు. కుప్పంలోనూ బీసీలు ఎక్కువగా ఉన్నా అక్కడ కూడా ఇదే పరిస్థితి. తేడా గమనించమని కోరుతున్నానని సీఎం జగన్ తెలిపారు. గత పాలనకు, మన పాలనకు తేడాను మీరే గమనించారు. చంద్రబాబు రంగురంగుల మేనిఫెస్టోతో వస్తున్నారు. సూపర్ సిక్స్, సెవెన్ అంటూ వస్తున్నారు. గతంలో కూడా ముగ్గురు కలిసే వస్తున్నారని సీఎం జగన్ వివరించారు.

# దళారుల ప్రచారాలను రైతులు నమ్మొద్దు
### పౌరసరఫరాల శాఖ కమిషనర్ వెల్లడి

**హైదరాబాద్,ఏప్రిల్13(వెలుతురు):** రైతుల బాగుకోసం ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేస్తూనే ఉందని సివిల్ సప్లై కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో దళారుల మాట నమ్మవద్దన్నారు. 2350 నుంచి 2900 వరకు ధాన్యం కొనుగోలు క్వింటాలుకు ధర పెట్టి కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. ఎమ్ఎస్‌పీ కంటే ఎక్కువ ధరకు ధాన్యం కొనుగోలు రాష్ట్రంలో జరుగుతుందని తెలిపారు. త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఫీల్డ్ విజిట్ చేయబోతున్నామన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... రైతులు తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని కోరారు. గతనెల 25వ తేది నుంచి ధాన్యం కొనుగోలు ప్రారంభించామని.. 7149 కేంద్రాల్లో కలిపి 1.87 ఎల్ఎంటీ ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ఇప్పటి వరకు అత్యధికంగా నిజామాబాద్‌లో 1లక్ష ఎల్ఎంటీ, కామారెడ్డిలో 11వేల మెట్రిక్ టన్నుల ధాన్యం



కొనుగోలు చేశామని చెప్పారు. ధాన్యం కొనుగోలు పక్రియలో కావాల్సిన యంత్రాలు సిద్ధం చేశామన్నారు. ధాన్యం ఎండపెట్టకుండా పొలం నుంచి బ్యాగ్‌లోకి ఆర్వెస్టర్ ద్వారా కోపిస్తే కొంత రైతులు నష్టపోతున్నారన్నారు. జూన్ 30 వరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యం పూర్తిగా ఎండిన తర్వాత అమ్మితే ఎంఎస్‌పీ రేటు వస్తుందని.. రైతులు అర్థం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 56 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి.. బయట నుంచి రాష్ట్రానికి రాకుండా నిబంధనలు ఉన్నాయన్నారు. ఐరేసేస్ స్కాన్ వల్ల రైతులకు ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు తరువాత రెండు రోజుల్లోనే రైతులకు డబ్బులు అందిస్తున్నామన్నారు. రైస్ మిల్లర్ల బకాయిలు మొదలు పెట్టామని... కొందరు మిల్లర్లు వసూళ్లకు భయపడి ఇతర దేశాలకు పారిపోయారన్నారు. మూడు నెలల్లో 6 వేల కోట్ల లోన్స్ తగ్గించామన్నారు. నిబంధనలు పాటించని మిల్లర్లపై కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మిల్లర్లు బియ్యాన్ని బయట రాష్ట్రానికి వెళ్లకుండా చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. మిల్లర్ల విషయంలోనే కాదు అధికారుల నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని అన్నారు. నాలుగు ఏళ్లుగా పెండింగ్‌లో రవాణా బకాయిలు రూ.900 కోట్లు క్లియర్ చేశామన్నారు. రెవెన్యూ రికవరీ యాక్ట్ ద్వారా తప్పించుకుని తిరిగే వారిని వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటి వరకు రైతులకు రూ.400 కోట్ల వరకు డబ్బులు ఇవ్వడం జరిగిందన్నారు. గత ఐదేళ్లుగా కేంద్రం, రాష్ట్రం, ఎఫ్‌సీఐ నుంచి రావాల్సిన బకాయిలు ఫస్ట్ సిట్టింగ్‌లోనే వందల కోట్ల రూపాయలు వచ్చాయన్నారు.

మార్కెట్ యార్డులలో సమస్యలు లేకుండా చర్యలు చేపట్టామన్నారు. జనగాంలో జరిగిన సమస్యపై చర్యలు చేపట్టామని... భవిషత్‌లో సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని టాగంట్ పెట్టుకుని ముందుకు వెళ్తున్నామని చెప్పారు. గతసారి కంటే 5 లక్షల ఎకరాలు పంట తగ్గిందని తెలిపారు. 60 పాడి, 40 రైస్ వస్తుందని డీఎస్ చౌహాన్ పేర్కొన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com